/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
30-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 241
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, శనివారం, తిథి : పాడ్యమి మ.12.21 వరకు, నక్షత్రం: రేవతి, సా:09.08 వరకు, వర్జ్యం: ఉ.03.44-05.13 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.32 వరకు, రాహుకాలం: ఉ.09.07-10.37 వరకు



**2024లో జమిలి ఎన్నికలు లేనట్టే..**

లా కమిషన్ కీలక ప్రకటన

కొత్త ఫార్ములా రూపొందిస్తున్న లా కమిషన్!

11

# మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే..

## కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు



సీఎం కేసీఆర్ పాలనలో మంచిరోజులు

కృష్ణా జలాలను ఒడిసిపట్టి పాలమూరు బీడు భూములకు మళ్లించాం: మంత్రి కేటీఆర్

శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలతో పంటల సాగులో మెళకువలు తెలుసుకోవాలి

ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన మంత్రి కేటీఆర్



**వనపర్తి, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):**

ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు మంచి రోజులు వచ్చాయని మంత్రి కేటీఆర్ అన్నారు. రైతులకు పెట్టుబడి ఇచ్చే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. రైతుబీమా, రైతుబంధుతో వ్యవసాయ దారులకు భరోసా కల్పించారని తెలిపారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి వద్ద నిర్మించనున్న ఆయిల్పామ్ ఫ్యాక్టరీకి మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వరిధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. రాష్ట్రంలో పండిన ధాన్యం కొనమంటే కేంద్రం కొర్రీలు పెడుతున్నదని విమర్శించారు. వ్యవసాయం లాభసాటిగా ఉండాలంటే ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచించారు. వేల టన్నుల నూనెను దేశంలోకి దిగుమతి చేసుకునే పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నదని చెప్పారు. 20లక్షల ఎకరాలకు ఆయిల్‌పామ్ సాగు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని ..మిగతా 2లో

### కాంగ్రెస్ అంటే కన్నీళ్లు.. బీఆర్ఎస్ అంటే సాగునీళ్లు

తెలంగాణ అంటే మోదీకి ఎందుకు కక్ష..?

కేంద్రంలో మన ప్రమేయం తప్పకుండా ఉండాలి

వనపర్తికి నీళ్లు.. నిరంజన్ రెడ్డి ఘనతే

వనపర్తి పదేళ్ల ప్రగతి మహాసభలో కేటీఆర్

2



## కూటమితోనే ఉంటాం..

కాంగ్రెస్ ఎమ్మెల్యే అరెస్టు వివాదం వేళ కేజ్రీవాల్ స్పష్టత

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 :** తాము ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి విషయంలో పూర్తి నిబద్ధతతో ఉన్నామని ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల పంజాబ్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అరెస్టు కావడంతో ఆ రెండు పార్టీల మధ్య విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. ఈ క్రమంలోనే కేజ్రీవాల్ స్పందించారు. 'ప్రతిపక్షాల కూటమి విషయంలో పూర్తి నిబద్ధతతో ..మిగతా 11లో



## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

55 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు

**బలూచిస్థాన్, సెప్టెంబర్ 29 :** పాకిస్థాన్‌లో పండుగ వేళ జరిగిన ఆత్మాహుతి దాడికి 55 మంది బలయ్యారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. బలూచిస్థాన్ రాష్ట్రం మస్తుంగ్ జిల్లాలోని మదీనా మసీదు వద్ద శుక్రవారం ఈ పేలుడు జరిగింది. ఈ దాడిలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న డీఎస్పీ నవాజ్ గాష్కోరి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ ప్రవక్త జయంతి (ఈద్ మిలాదున్ నబీ) సందర్భంగా ..మిగతా 2లో



## మేనకా గాంధీకి బిగ్ షాక్

ఇస్కాన్‌పై సంచలన ఆరోపణలు..

రూ.వంద కోట్ల పరువు నష్టం దావా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 :** బీజేపీ సీనియర్ నేత, మేనకాగాంధీకి బిగ్ షాక్ తగిలింది. ఎంపీ మేనకా గాంధీపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేసేందుకు ఇస్కాన్ సిద్ధమైంది. ఈ మేరకు నోటీసులు జారీ అయ్యాయి. అయితే, ఇటీవల మేనకా గాంధీ.. గోశాలల్లో ఉన్న గోవుల్ని ఇస్కాన్ అమ్ముకుంటున్నదని సంచలన ఆరోపణలు ..మిగతా 11లో

### మంచిమాట

మనసును ఎప్పుడూ
సంతోషంగా ఉంచుకోండి
ఎందుకంటే గెలుపు
సంతోషాన్ని ఇస్తుందో ఇవ్వదో
తెలియదు కానీ మనసు
సంతోషంగా ఉంటే
చాలు గెలిచినట్లే.

శుభోదయం

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



చట్టంగా మారిన మహిళా రిజర్వేషన్ బిల్లు

వెలువడిన రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్

లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో మహిళలకు 33శాతం వర్తింపు

వివరాలు.. 11లో



## సమ్మతి వయస్సు 18 ఏళ్లే..


16కి వయస్సు మార్చడం సరికాదు

లైంగిక కార్యకలాపాలకు సమ్మతి వయస్సును తగ్గించొద్దు

కేంద్రానికి లా కమిషన్ కీలక సూచనలు

స్వలింగ వివాహం యూసీసీ పరిధిలోకి రాదు..!

కేంద్రానికి లా కమిషన్ నివేదిక అందజేత



### అసెంబ్లీ ఎన్నికలు..

అక్టోబరు 3న రాష్ట్రానికి సీఈసీ

ఎన్నికల సంఘం అధికారుల పర్యటన

వివరాలతో సిద్ధంగా ఉండాల్సిందే

అధికారులతో కీలక సమావేశంలో సిఎస్ ఆదేశాలు

2



## బండి సంజయ్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత..

వివరాలు.. 7లో



## ఓట్ల కోసం కేసీఆర్ కపట నాటకం

పదేళ్లలో చేయని పనులు పది రోజుల్లో చేస్తామనడం హాస్యాస్పదం

ఎన్నికలకు నెలరోజుల సమయం లేదు

సీఎం ప్రకటించిన హామీలు ఎలా అమలు చేస్తారు?

నక్క వినయం పోతున్న కేసీఆర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

వివరాలు.. 2లో



## నాడు బీటలు.. నేడు పచ్చని పొలాలు

గోదావరి జలాలతో అత్యధికంగా పెరిగిన సాగు విస్తీర్ణం

వరి పంట దిగుబడిలో రాష్ట్రంలోనే జిల్లా నెం.1

50ఏండ్ల ప్రతి పక్షాల పాలనలో అన్ని వర్గాల ప్రజల గోస

హత్యరాజకీయాలతో అట్టుడికిన నేల 9 ఏళ్లలో అభివృద్ధితో పరుగులు

హస్తం పార్టీ టికెట్ దక్కాలంటే రూ.15 కోట్లు ఇవ్వాల్సిందే

కేసిఆర్ ప్రకటించే మానిఫెస్టోలో పార్టీలకు కళ్లు బైర్లుకమ్ముతాయి

తుంగతుర్తి ఆశీర్వదా సభలో వైద్యారోగ్య మంత్రి తన్నీరు హరీష్‌రావు

**తిరుమలగిరి/తుంగతుర్తి, సెప్టెంబర్ 29 (మనం న్యూస్):** నాడు బీటలువాలిన నేలలతో దర్శనమిచ్చే తుంగతుర్తి నియోజకవర్గం నేడు పచ్చని పంటపొలాలతో కనపడటం సంతోషంగా ఉందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని రూ.55 కోట్ల వ్యయంతో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆశీర్వదా సభలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ..మిగతా 2లో






## అసెంబ్లీ ఎన్నికలు..

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (మనం న్యూస్): సీఎస్ శాంతికుమారి అత్యవసరంగా కీలక అధికారులతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కేంద్ర ఎన్నికల అధికారులు హైదరాబాద్ పర్యటనకు వస్తున్న సందర్భంగా సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి సీఈసీ టీం నగరంలోనే ఉంటుందని తెలిపింది. కేంద్ర ఎన్నికల అధికారులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో పాటు సీనియర్ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించింది. రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్నందున వాటిపై అవగాహనా కలిగి ఉండాలని నిర్దేశించారు. పోలింగ్ కేంద్రలల్లో కనీస సౌకర్యాలు అందించేలా చూడాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. అక్టోబర్ 3వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు. ఈసీ అధికారుల రాష్ట్ర పర్యటనకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ తో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి చెందిన ఇతర సభ్యులు వచ్చే నెల 3 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈసీ సభ్యులు తమ మూడు రోజుల పర్యటనలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు/సీపీలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తారని సీఎస్ అధికారులకు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్నందున ఎన్నికలకు సంబంధించిన అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, అధికారులు అన్ని వివరాలను ఒకే పద్ధతిలో అందించాలని ఆమె అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల వివరాలను అందించాలని, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లతో చర్చించి వీల్ చైర్‌లు కొనుగోలు చేసి పోలింగ్ కేంద్రాల వద్ద ఉంచాలన్నారు. ఏఈఆర్ఓ/ఈఆర్ఓల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, సమీకృత సరిహద్దు చెక్‌పోస్టుల వివరాలను కూడా ఈసీ అధికారులకు అందుబాటులో ఉంచాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సీఈవో వికాస్ రాజ్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హోం శాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, విద్యాశాఖ కార్యదర్శి వీ కరుణ, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళికేరి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ అశోక్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీని ఇరకాటంలో నెట్టడానికి బీఆర్ఎస్ కుట్రలు

**కేసీఆర్‌కి రాజకీయాలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదు**

**ట్రిపుల్ ఆర్‌కు భూ సేకరణ చేయని రాష్ట్ర ప్రభుత్వం**

**రాష్ట్రానికిచ్చిన కేంద్రం నిధులపై బహిరంగ చర్చకు కేసీఆర్ సిద్ధమా**

**కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సవాల్**

**నాకు కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ అవసరం లేదు**



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (మనం న్యూస్): నాకు కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ అవసరం లేదు అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ట్రిపుల్ ఆర్ తీసుకువచ్చాను.. కనీసం భూ సేకరణ కూడా రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదు.. ప్రధాన మంత్రితో కలిసి అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి కనీసం సీఎం కేసీఆర్ రావడం లేదు.. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు అవసరమా.. అని ఆయన ప్రశ్నించారు. బీజేపీని ఇరకాటంలో నెట్టడానికి బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారు.. పసుపు బోర్డ్ పై వెయిట్ అండ్ సీ.. దున్నపోతుకు గడ్డి వేసి.. ఆవుకు పాలు ఇవ్వమంటే ఎలా ఇస్తుంది.. రాజకీయాలపై ఉన్న శ్రద్ధ కేసీఆర్ కి తెలంగాణ ప్రజలపై లేదు.. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏమిచ్చిందో గన్ పార్క్ దగ్గర కేసీఆర్‌తో బహిరంగ చర్చకు సిద్దం అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఇక, అక్టోబర్ 1న ప్రధాని మోడీ 13,545 వేల కోట్ల రూపాయల విలువైన అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జక్లేర్ టు కష్ణా కొత్త రైల్వే లైన్ ప్రజలకు అంకితం చేయనున్నారు. దీని ద్వారా గోవా నుంచి హైదరాబాద్ 120 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.. కాచిగూడ-రాయచూర్ డెమో సర్వీస్ ప్రారంభం కానుంది.. 6,404 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. రూ. 2,661 కోట్ల వ్యయంతో నిర్మించిన హసన్-చర్లపల్లి హెచ్పీసీఎల్ పైప్ లైన్ ను ప్రజలకు మోడీ అంకితం చేస్తారు అని కిషన్ రెడ్డి అన్నారు. 13 లక్షలమంది ఎల్పీజీ కనెక్షన్లు పొందే కెపాసిటీ.. తెలంగాణలో 230 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఉంటే 130కి.మీ మేర పాలమూరు జిల్లాలోనే ఉంది.. ,932 కోట్లతో తెలంగాణ-నెల్లూరు కష్ణపట్నం మధ్య మల్టీ ప్రొడక్ట్ పైప్ లైన్ నిర్మాణం చేయబోతోంది కేంద్ర ప్రభుత్వం.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని ల్ ఆఫ్ ఎకనమిక్స్, ల్ ఆఫ్ మాథమెటిక్స్, స్కూల్ ఆఫ్ స్టాటిస్టిక్స్, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్, స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ భవనాలను మహబూబ్ నగర్ నుంచి వర్చువల్ గా ప్రధాని మోడీ ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఇక, మరో వైపు వచ్చే నెల 3న నిజామాబాద్ జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా 8,021కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టుల ప్రారంభం, శంఖుస్థాపనలు చేయనున్నారు అని కిషన్ రెడ్డి తెలిపారు. ఎన్టీపీసీ ప్రాజెక్ట్ మొదటి దశలో 800మెగావాట్ల ప్రాజెక్టును అంకితం చేస్తారు.. 680 మెగావాట్లు తెలంగాణ అవసరాలకే ఉపయోగించడం జరుగుతుంది.. రెండోదశ 800మెగావాట్ల ప్లాంటే వచ్చే డిసెంబర్ కల్లా అందుబాటులోకి రానుంది అని ఆయన చెప్పారు. అల్ట్రా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో ప్రాజెక్ట్ తక్కువ ఖర్చుతో ప్రొడక్షన్.. దేశంలోని అన్ని ఎన్టీపీసీల్లోకెల్లా అత్యంత ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్న తొలి ప్రాజెక్ట్ ఇది.. బొగ్గు వినియోగం తక్కువ 2 తక్కువ విడుదల దీని యొక్క ప్రత్యేకత అని పేర్కొన్నారు. 100 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ వాటర్ ఫ్లోటింగ్ ప్రాజెక్ట్ కూడా ప్రత్యేకంగా తెలంగాణలో నిర్మించామని కిషన్ రెడ్డి వెల్లడించారు.

# నాడు బీటలు.. నేడు పచ్చని పొలాలు

(మొదటిపేజీ తరువాయి)

అధికారం కర్ణాటకలో చేపట్టి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని తెలిపారు. తుంగతుర్తి ప్రాంతానికి గోదావరి జలాలు అందించి నిరంతర విద్యుత్ సరఫరాతో వరిసాగు ఇతర పంటలను పండించి ఈ ప్రాంత అన్నదాతలు ఎంతో సంతోషంగా ఉన్నారని, దీనికి కారణమైన సీఎం కేసిఆర్ మూడవ సారి సీఎం అవడం నల్లేరు మీద నడకేనని ఆశభావం వ్యక్తం చేశారు. ఎందుకంటే రైతులు, బడుగు బలహీన వర్గాలు యువత బీఆర్ఎస్ వైపు చూస్తుందని, దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రమని, అదే తరహాలో అభివృద్ధితో దూసుకుపోతున్న తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. చత్తీస్‌ఘడ్ నుండి వ్యవసాయకూలీలుగా ఇక్కడ నాట్లు వేసి పోతున్నారని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పోలీసుల బుట్ల చప్పుళ్లతో ఉండేవని, ఇప్పుడు పచ్చని పొలాలతో ప్రతి రైతు ఇంట్లో ధాన్య రాసులతో కళకళలాడుతుందని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దేశంలోనే అత్యధిక పంట పండించే రాష్ట్రంగా తెలంగాణ కీర్తిగడించిందని, అందులో అగ్రగామి ఉమ్మడి నల్లగొండ జిల్లానేనని గుర్తు చేశారు. చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన కేసిఆర్ అన్నిరంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. రూ.55 కోట్లతో ఆసుపత్రిని రానున్న 9నెలలలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడకు 30 నుండి 40మంది డాక్టర్లు అందుబాటులోకి వస్తారని, దీంతో పాటు ఇదే నియోజకవర్గంలోని మోత్కూర్‌కు కూడా 30 పడకల ఆసుపత్రిని మంజురు చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు తీసుకున్న ప్రజలంతా కేసిఆర్‌నే గెలించడానికి నిర్ణయం తీసుకున్నారని జోస్యం చెప్పారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ నుండి టికెట్ పొందాలంటే రూ.15 కోట్లకు బేరాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసిఆర్ ఈ ఎన్నికల్లో ప్రకటించబోయే మానిఫెస్టోని చూసి ప్రతి పక్ష పార్టీలకు కళ్లు బైర్లు కమ్ముతాయని తెలిపారు. 3వేల గిరిజన తండాలను పంచాయితీలుగా చేసిన ఘనత చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని, దీంతోపాటుగా దళితులకు కొండంత అండ చేతి వృత్తి దారులకు ఆర్థిక సాయం అందిస్తు నాయి బ్రాహ్మణ సోదరులకు ఉచిత కరెంట్ అందిస్తున్నమని చెప్పారు. సిద్ది పేట నియోజకవర్గంతో సమానంగా తుంగతుర్తిని అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ పోటి పడుతున్నారని ప్రజలకు తెలిపారు. గత ఎన్నికల్లో ఇంటింటికి నల్లా నీరు ఇవ్వకపోతే ఓట్లు అడగనని చెప్పిన కేసిఆర్ నీళ్లను అందించి చూపించారని తెలంగాణకు గ్యారెంటీ అయిన వారెంటీ అయిన సీఎం కేసిఆరే అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 60 ఏండ్లలో చేయని అభివృద్ధిని 9 ఏండ్లలో చేయించి చూపించిన ఘనత శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కూమార్‌దేనని, ప్రజల కోసం 18 గంటలపాటు కష్టపడి పని చేస్తున్న నాయకుడు కిషోర్‌కూమారేనని, దీని ఫలితమే నియోజకవర్గంలో నలువైపులా అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఈ సారి ఎన్నికల్లో కిషోర్‌కూ హ్యాట్రిక్ విజయం అందించాలని ప్రజలను కోరారు. ప్రతి గ్రామాలలో ఘర్షణలు, కోట్లాలు పెట్టడమే హస్తం పార్టీ నేతల సిద్దాంతమని, హత్యలతో అట్టుడికిన తుంగతుర్తి గత 9 సంవత్సరాలుగా ప్రశాంతమైన వాతవరణంలో ప్రజలు జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ గుజ్జ దీపికా యుగేంధర్‌రావు, ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణరెడ్డి, కాసోజు శంకరమ్మ, నంద్యాల దయాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొమ్మినేని స్రవంతి సతీష్, సీతయ్య, ఎంపిపి కవిత, నియోజకవర్గంలోని జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్, ఎంపిటిసిలు, గులాబి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అంటే కన్నీళ్లు.. బీఆర్ఎస్ అంటే సాగునీళ్లు



వనపర్తి, సెప్టెంబర్ 29 (మనం న్యూస్): కాంగ్రెస్ అంటే కన్నీళ్లు.. బీఆర్ఎస్ అంటే సాగునీళ్లు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీవి వారంటీ లేని గ్యారంటీలు అని, ఆ పార్టీ ఐసీయూలో ఉన్నదని విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వనపర్తి పదేళ్ల ప్రగతి మహాసభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీ స్కీమ్‌లు అమలు చేస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ స్కామ్లకు పాల్పడుతుందని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అంటే మైగ్రేషన్, బీఆర్ఎస్ అంటే ఇరిగేషన్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ను నమ్ముకుంటే 24 గంటల కరెంటు పోయి.. 3 గంటల కరెంట్ రావడం ఖాయమన్నారు. నల్లా నీళ్లు కూడా బంద్ అవుతాయి.. ఆ నీళ్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పాలమూరుకు వస్తున్న మోదీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయహోదా ఇవ్వాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన 575 టీఎంసీలను కేటాయించాలన్నారు. మోదీకి తెలంగాణ అంటే ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా కోసం రెండుసార్లు తీర్మానం పంపినా కేంద్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇవ్వాలని ప్రజలను కేటీఆర్ కోరారు. కేంద్రంలో మన ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏర్పడొద్దన్నారు. కేంద్రంలో మనం ఉంటేనే మనకు రావాల్సిన హక్కులు వస్తాయన్నారు. గులాబీ జెండా ఎగిరే వరకు పాలమూరును పట్టించుకోలేదు. జిల్లాను దత్తత తీసుకున్నోళ్లు కూడా దగా చేశారు. జిల్లా నుండి 14 లక్షల మంది వలసపోతుంటే ఏ ముఖ్యమంత్రి పట్టించుకోలేదు. నది పక్కన నేలలున్నా ఏ ప్రభుత్వం కూడా నీళ్లివ్వలేదు. ఆర్డీఎస్ తూములు పగులగొట్టి నీళ్లు తీసుకుపోతున్నా పట్టించుకోలేదు. అక్రమంగా నీళ్లు తీసుకుపోతుంటే హారతులిచ్చి పంపించింది దగుల్బాజీ కాంగ్రెస్ నేతలే అని కేటీఆర్ మండిపడ్డారు.

**వనపర్తికి నీళ్లు.. నిరంజన్ రెడ్డి ఘనతే**

వనపర్తి నియోజకవర్గంలో లక్షా 25 వేల ఎకరాలకు నీళ్లొచ్చాయంటే అది నిరంజన్ రెడ్డి ఘనత, కేసీఆర్ ఆశీస్సుల వల్లే సాధ్యం అయిందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. డిగ్రీ కళాశాల కోసం ధర్నాలు చేసిన స్థితి నుండి వనపర్తికి మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలు వచ్చాయని గర్వంగా గల్లా ఎగరేసి చెప్పొచ్చు. రూ.180 కోట్లతో నూతన ఆసుపత్రిని నిర్మించారు. వనపర్తిని జిల్లా చేసి కలెక్టరేట్ నిర్మించారు. పీర్ల గుట్టలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు బంజారాహిల్స్ ఇండ్ల మాదిరిగా ఉన్నాయి. ఐటీఐ, కేజీబీవీ, వ్యవసాయ డిగ్రీ కళాశాలల నిర్మాణం జరుగుతుంది. ఇంటి పెద్దలా నిరంజన్ రెడ్డి వనపర్తిని అభివృద్ధి చేస్తున్నారు. 65 ఏళ్లలో చేయని పనిని ఐదేళ్లలో చేసి చూపించారు. కేసీఆర్ కుడిభుజంగా తెలంగాణ జెండా ఎత్తి గ్రామగ్రామాన తెలంగాణ ఉద్యమాన్ని రగిలించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో పాలమూరు అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారు. సిరిసిల్ల, సిద్ధిపేట మాదిరిగా అత్యధిక మెజారిటీతో నిరంజన్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని కేటీఆర్ కోరారు.

### మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే..

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించారు. తద్వారా రాష్ట్రం నుంచి దేశవ్యాప్తంగా నూనెలను ఎగుమతి చేయనున్నామని తెలిపారు. ఆయిల్పామ్ సాగుకు పెద్దఎత్తున సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ఆయిల్పామ్ ద్వారా నెలకు ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలతో పంటల సాగులో వెళకువలు తెలుసుకోవాలని సూచించారు. ఊరూరికి ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పాలమూరు రైతన్నలు అద్భుతాలు సృష్టిస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. పాలమూరు జిల్లాలో నాడు మైగ్రేషన్.. ఇవాళ ఇరిగేషన్ అని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో జిల్లా ముఖచిత్రం మారనుందని చెప్పారు. కృష్ణా జలాలు ఒడిసిపట్టి పాలమూరు బీడు భూములకు మళ్లించామన్నారు. మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సేనని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.

### పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

(మొదటిపేజీ తరువాయి)

ర్యాలీ నిర్వహిం చేందుకు స్థానికులంతా జిల్లాలోని మదీనా మసీదు దగ్గర గుమిగూడారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి డీఎస్ పీ కారు దగ్గరగా వెళ్లి తనను తాను పేల్చుకున్నాడు. శక్తిమంతమైన బాంబు పేలుడు ధాటికి 55 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్నామని సిటీ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ మహ్మద్ జావెద్ లెహ్రీ తెలిపారు. గాయపడిన వారిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉందని జిల్లా వైద్యాధికారి రషీద్ మహ్మద్ సయీద్ చెప్పారు. ఈ ఘటనలో మతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై బలూచిస్థాన్ తాత్కాలిక సమాచార మంత్రి జాన్ అచక్ జాయ్ స్పందించారు. సహాయక బందాలను ఘటనా స్థలానికి పంపించినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిని కెట్టాకు తరలించామని చెప్పారు. అన్ని ఆస్పత్రుల్లో ఎమర్జెన్సీని విధించామని వెల్లడించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని అరెస్టు చేయాలని బలూచిస్థాన్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అలీ మర్దాన్ డోమ్ కీ అధికారులను ఆదేశించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇస్లాం శాంతిని కోరుకునే మతమని.. ఇలాంటి విధ్వంసకర ఘటనలకు పాల్పడే వారు ముస్లింలు కాదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులు సంతాప దినాలను ప్రకటించారు. ఈ ఘటనను పాకిస్థాన్ హోం మంత్రి తీవ్రంగా ఖండించారు. క్షతగాత్రులకు సహాయం చేసేందుకు అన్ని వనరులను ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో కరాచీ పోలీసులు అప్రమత్తమయ్యారు. పండగ వేళ అన్ని ఈద్ మిలాదున్ నబీ ఊరేగింపుల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని.. పోలీసులందరూ అప్రమత్తంగా ఉండాలని కరాచీ ఇన్ స్పెక్టర్ జనరల్ ఖదీమ్ హుస్సేన్ ఆదేశించారు. మస్తుంగ్ జిల్లాలో పదిహేను రోజుల్లో ఇది రెండో ఘటన అని అధికారులు తెలిపారు.

## ఓట్ల కోసం కేసీఆర్ కపట నాటకం

మధిర, సెప్టెంబర్ 29 (మనం న్యూస్): రాష్ట్ర ప్రజలకు చిత్తశుద్ధితో పని చేసే సీఎం కావాలా? ఫామ్ హౌస్‌లో పడుకునే సీఎం కావాలో? ప్రజలే ఆలోచించుకోవాలని, ఓట్ల కోసం కేసీఆర్ కపటనాటకం ఆడుతున్నాడని సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పదేళ్లలో చేయని పనులు పదిరోజుల్లో చేస్తామనడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. మధిరలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఎన్నికలకు నెల రోజుల సమయం లేదని, ఆయన ప్రకటించిన హామీలన్నీ ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. నక్క వినయాలు పోతున్న కేసీఆర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పదేళ్లుగా ఫామ్ హౌస్‌లో పడుకొని రాష్ట్ర సంపదను దోచుకు తిన్న సీఎం కేసీఆర్‌కు సమయపాలన పాటించడం తెలుసా అని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు సీఎం క్యాంప్ ఆఫీసులో నేరుగా ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకునేవారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి 4 గంటల వరకు అన్ని రాజకీయ పక్షాల ఎమ్మెల్యేలను కలిసి వారి సమస్యలు వినేవారన్నారు. ఇందులో ఒకటైన కెసిఆర్ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ఆరు నెలలకు ఒకసారి అసెంబ్లీ పెట్టాలన్న నిబంధన ఉన్నా అసెంబ్లీ తూ.తూ మంత్రంగా మూడు రోజులు నడుపుతున్నారని విమర్శించారు. సమస్యల కన్నా వాళ్ల గొప్పలు చెప్పుకోవడానికే అసెంబ్లీ నడుపుతారని తెలిపారు. కాంగ్రెస్ సీఎంల గురించి కెసిఆర్ విమర్శలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎవరు సీఎం అయితే ఏంటి? ప్రజలకు కావలసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, పేదలకు ఇండ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు అవుతాయా? లేదా అన్నదే ముఖ్యమన్నారు. కెసిఆర్ అనవసరంగా సీఎం గోల ఎత్తుకున్నారన్నారు. ఒక రాష్ట్రంలో తార్ ఎడారి ఉంది. దానితో తెలంగాణను పోల్చితే ఎట్లా? ఒక్కో రాష్ట్రానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. కృష్ణా గోదావరి నదులు ఉండి దక్కన్ పీఠభూమి కలిగిన తెలంగాణకు వనరులు ఉన్నాయి. మిగతా రాష్ట్రాలతో పోల్చితే అద్భుతమైన క్యాపిటల్ సిటీ నిర్మాణం జరిగి హైదరాబాద్‌కు ఆదాయం ఉంది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నెలకొల్పడం ద్వారా వచ్చే ఆదాయం, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, హైదరాబాద్ చుట్టూ రింగ్రోడ్, సాఫ్ట్వేర్ అభివృద్ధి తదితర వనరులు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఉంది. ఇక్కడి వనరులు, సంపద ఇక్కడి ప్రజల అవసరాలకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ లోతైన ఆలోచన చేసి గ్యారెంటీ హామీలు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి అభివృద్ధి పేరిట అప్పులు తెచ్చిన కెసిఆర్ దోచుకున్నారని, దాచుకున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట 50వేల కోట్ల అప్పు తెచ్చి కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను ఎలా అమలు చేస్తారని సీఎం కేసీఆర్ అవివేకంగా మాట్లాడుతున్నారని, దోపిడి, కమిషన్లు లేకుండా ప్రతిపైసా ప్రజల కోసం ఖర్చు పెడితే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలుకు నిధుల సమస్య కారణమే కాదని పేర్కొన్నారు. రాష్ట్ర రాబడి, ప్రజల అవసరాల కోసం బడ్జెట్‌పై లోతుగా ఆలోచన చేసిన తర్వాతే ఆరు గ్యారెంటీ స్కీములు కాంగ్రెస్ ప్రకటించిందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్ హరీష్ రావులకు కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ హామీల ద్వారా రాష్ట్ర ప్రజలు బాగుపడటం సమానంగా బతకడం ఇష్టం లేదని, అందుకే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిని ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన అపారమైన అనుభవం, బడ్జెట్‌పై అవగాహన, ఆలోచన, మేధో సంపత్తి కలిగిన కాంగ్రెస్ నాయకత్వానికి తెలంగాణలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తెలుసునన్నారు. ఒకటికి రెండుసార్లు ఆలోచన చేసి, లోతుగా అధ్యయనం చేసిన తర్వాతనే గ్యారెంటీ కార్డులు ప్రకటన చేసామన్నారు. బిఆర్ఎస్ పాలకులు ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, కేజీ టు పీజీ, లక్ష ఎకరాలకు సాగునీరు, మూడెకరాల భూమి ఇస్తానని ఇవ్వకుండా మోసం చేశారని, మీలాగా మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి తెలియదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు హామీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తామని, 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తామని, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఏడాదికి ఎకరానికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. మద్దతు ధరపై అదనంగా క్వింటాలకు 500రూపాయల బోనస్ ఇస్తామని, ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు సాయం చేస్తామని అన్నారు. మీలాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మాత్రం ప్రజలను మోసం చేయబోమన్నారు. అద్భుతమైన సమాజ నిర్మాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ లోతైన ఆలోచన చేసిందని, విద్యార్థులకు 5లక్షల రూపాయల వరకు గ్యారెంటీ ఇస్తున్నామని, ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వరని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. యువ వికాసంతో పాటు ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామన్నారు. ప్రపంచీకరణ యుగంలో ప్రపంచంతో పోటీపడే విధంగా 15 ఎకరాలకు తగ్గకుండా ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులు బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. చేయూత పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి నెలకు 4000 రూపాయల పింఛన్ ఇస్తామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు సౌకర్యం కల్పిసామన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వచ్చి ఇచ్చేటువంటి గ్యారెంటీ కార్డులను ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా మూడు నెలలు దాచుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మీకు ఇచ్చిన గ్యారెంటీ కార్డు తీసుకొచ్చి చూపిస్తే వాటిని కచ్చితంగా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ప్రకటన నోటిఫికేషన్ తర్వాత జరిగే ప్రక్రియ అని, ఈసారి కాంగ్రెస్ పార్టీ ముందుగానే అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నదన్నారు. అభ్యర్థుల ఎంపిక అనేది పార్టీపరంగా నిర్ణయం ఉంటుందని, వ్యక్తిగత నిర్ణయాలు కాంగ్రెస్లో ఉండవని తెలిపారు. గెలుపు గుర్రాలు, పార్టీ పట్ల నిబద్ధత, సిన్సియారిటీ, సీనియారిటీ, తదితర అంశాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ, స్క్రీనింగ్ కమిటీ, సెంట్రల్ ఎలక్షన్ కమిటీలో నిర్ణయం తీసుకున్న తర్వాతే అధిష్టానం అభ్యర్థుల ప్రకటన చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఎవరిని అధిష్టానం అభ్యర్థులుగా ప్రకటించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి సీట్ల కంటే ప్రజలే ముఖ్యమని, భావ సారూప్యత కలిగిన రాజకీయ పార్టీలతో కలిసి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. బిఎస్పి పార్టీతో పొత్తుల గురించి మాట్లాడగా ఆ పార్టీ అధినేత మాయావతి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత మాట్లాడతామని రాష్ట్ర నాయకత్వం చెప్పిందన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకు పదింటిని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, రాష్ట్రంలో 78 స్థానాల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసి అధికారంలోకి రాబోతోందని జోస్యం చెప్పారు.

# మాకు న్యాయం చేయండి సారూ...!

- 19 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు
- 20కిపైగా డిమాండ్ల సాధనకై కొనసాగుతున్న సమ్మె
- ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరిక





తొగుట, సెప్టెంబర్, 29, మనం న్యూస్: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 11 నుండి అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంఒ చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరుకోగా ప్రభుత్వం నుండి సమ్మె విరమింపజేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అంగన్‌వాడి ఉద్యోగులు సమ్మెను రోజు రోజుకు ఉధృతం చేస్తున్నారు. ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంబంధించి తమకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మె ప్రభావంతో గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాలు మూతపడడంతో చిన్న పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారం, బాలింతలు,నవజాత శిశువుల సంరక్షణ, 3 – 6 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు ప్రీ స్కూల్ విద్య ఆగిపోవడం జరిగింది. గత నెల 18 సంబంధిత మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్‌వాడి సంఘాలతో జరిపిన సమావేశంలో కొన్ని డిమాండ్‌లపై హామీ ఇచ్చి అదే నెల 25న రిటైర్మెంట్ బెనిఫిట్‌లలో వ్యత్యాసం చూపారని, దీంతో తమ సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న వాదన వినిపిస్తోంది. సమ్మె మొదటి రోజు గ్రామ పంచాయతీ సెక్రటరీల ద్వారా అంగన్‌వాడి సెంటర్ల తాళాలు పగులగొట్టి తెరిచినా తిరిగి మళ్లీ తెరవలేదని ఆరోపించారు. ఇంతకుముందు విఆర్‌ఏ గ్రామ పంచాయతీ సెక్రటరీలు, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయడమే కాకుండా ఆర్టీసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి అందులో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించారని, తమ ఉద్యోగాలను సైతం పర్మినెంట్ చేయడం పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నారు.

### అంగన్‌వాడి ఉద్యోగుల బాధ్యతలు

అంగన్‌వాడి ఉద్యోగులు ప్రతి రోజు ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలకు ఇచ్చే రేషన్‌లో భాగంగా ఉడకబెట్టిన గుడ్లు, బియ్యం,పప్పు, నూనె, కూరగాయలు, మసాలాలు జారీచ ఏయడం, ప్రీ స్కూల్ కిట్‌ను ఉపయోగించి టైమ్ టేబుల్ ప్రకారం 3 – 6 సంవత్సరాల మధ్య పిల్లలకు ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ నిర్వహించడం, పిల్లలకు సంతోషకరమైన అభ్యాసవాతావరణాన్ని అందించడం, ఈసిసిఈ కార్డ్‌ను ఉపయోగించి అభివృద్ధి, అభ్యాస సామర్థ్యాలను అంచనా వేయడం, సూచించిన మెనూ ప్రకారం 3 – 6 ఏళ్ల పిల్లలకు సప్లిమెంటరీ న్యూట్రీషన్ ఫీడింగ్, గర్భిణీ, పాలిచ్చే తల్లులకు వేడిగా వండిన భోజనం నిర్వహించడం, తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థంగా తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ప్రతి రెండు గంటలకుఒకసారి సూచించిన ఆహారం అందించడం. గ్రోత్ మానిటరింగ్‌లో భాగంగా 0 – 3 పిల్లల్లో ఎదుగుదల మందగమనాన్ని గుర్తించడం ఉంటుంది. అంగన్‌వాడి హెల్పర్‌లు సైతం అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రాంగణాన్ని శుభ్రపరచడం, స్వచ్ఛమైన తాగునీటిని ఏర్పాటు చేయడం, పిల్లలకు, గర్భిణీ, పాలిచ్చే స్త్రీలకు ఆహారాన్ని వండి వడ్డించడం, కేంద్రంలో పరిశుభ్రత నిర్వహణ వంటివి చేస్తుంటారు.

### అంగన్‌వాడీలు కోరుతున్న డిమాండ్‌లు

గత 19 రోజులుగా అంగన్‌వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో భాగంగా సుమారు 20 డిమాండ్‌లు ప్రభుత్వం ముందు ఉంచారు. అందులో ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, నెలకు 26 వేల వేతనంతోపాటు గ్రాట్యుటీ అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని పెన్షన్ పెంపు, ఈఎస్ఐ, ఉద్యోగుల ఖాళీలు భర్తీ, హెల్త్ కార్డులు జారీ చేసి వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మంజూరు, ఐసిడిస్ సెంటర్లకు బడ్జెట్ పెంచి వాటిని బలోపేతం చేయడంతోపాటు వాటికి పక్కా భవనాలు నిర్మించి మౌలి వసతుల కల్పన చేకూర్చాలన్న పలు డిమాండ్‌లతో సమ్మెను కొనసాగిస్తున్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సిఐటియు నాయకులు భాస్కర్ తదితరులు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా తీసుకొనే నిర్ణయాలపై ఆధారపడి ఉన్న దృష్ట్యా రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమ్మెను విరమింపజేయడానికి ఏ విధమైన నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

### ప్రభుత్వం స్పందించి డిమాండ్‌లు పరిష్కరించాలి

**వసంత (సిఐటియు అనుబంధ అంగన్‌వాడి యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు)**



తమ న్యాయమైన డిమాండ్ సాధనకై ఈనెల 11 నుండి సమ్మె చేస్తు న్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం. ప్రభుత్వం ఇచ్చిన హా మీలు నెరవేర్చాలని కోరుతున్నాము. గ్రామాల్లో అంగన్‌వాడి ఉద్యోగుల సేవలను గుర్తించి మాకు న్యాయం చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని మా డిమాండ్ల సాదనకై కృషి చేయాలి. ప్రభు త్వం స్పందించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తాము.

### అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది

**జి. భాస్కర్ (సిఐటియు జిల్లా కోశాధికారి)**



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించ కుండా మొండిగా వ్యవహరించడం సరికాదు. సమ్మెను విచ్చిన్నం చేసే కుట్రలో భాగంగానే సమ్మె ప్రారంభం రోజునే సెంటర్ల తాళాలు పగలగొట్టి టీచర్లను, ఆయాలను బెదిరించే కార్యక్రమాలు చేపట్టడం పూర్తిగా నియంతృత్వం, చట్ట వ్యతిరేక కార్యక్రమాలే. మంత్రి సత్యవతి రాథోడ్ తప్పుడు ప్రకటన చేయడం ఉద్యమాన్ని పక్కదారి పట్టించే కుట్రలో భాగమేతప్ప మరోటి కాదు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం కఠిన వైఖరి వీడి సమస్యలు పరిష్కరించాలి.

### మా సేవలను గుర్తించి సమస్యలు పరిష్కరించాలి

**శోభ (అంగన్‌వాడి టీచర్, బంజేరుపల్లి)**



గ్రామాల్లో చిన్న పిల్లల సంరక్షణ విధులతో పాటు ప్రభుత్వం సూచించిన ప్రతి కార్యక్రమంలో భాగం పంచుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నాము. జీతాలు పెంచడం, ఉద్యోగ భద్రత కల్పించడం, పెన్షన్ పథకం అందించడం వంటి అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వెంటనే అమలు చేయాలి. ఉద్యోగుల పట్ల ప్రభుత్వ సానుభూతి ఉండాలి తప్ప కక్షసాధింపు తగదు.

### చాలీచాలని జీతాలతో భారమవుతున్న కుటుంబ పోషణ

**బాల్‌లక్ష్మి (ఆయా, తొగుట – 1)**



అంగన్‌వాడీలకు చెల్లిస్తున్న జీతాలు తక్కువగా ఉండడంతో కుటుంబ పోషణ భారమవుతోంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల కుటుంబ పోషణ ఖర్చులు తడిసిమోపెడు అవుతున్నాయి. అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి, ప్రభుత్వ పథకాలు అందించడంతోపాటు ఉద్యోగ విరమణ అనంతరం ఆసరా పించన్ అందించి ఆదుకోవాలి.

### ఇంటింటికి రేషన్ అందిస్తున్నాం

**చంద్రకళ (ఐసిడిఎస్ సిడిపిఓ)**

అంగన్‌వాడి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి పలు సమస్యలపై ఉద్యోగులు సమ్మె చేస్తున్నందున కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రి స్కూల్ తరగతులు ఆగిపోయాయని, పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారం 15 రోజులకు సరిపడా రేషన్ సరుకులను సెంటర్ సూపర్‌వైజర్‌లు, సిఏలు, డిఏల సహకారంతో అందిస్తున్నామని, సమ్మెపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

## నేటి మాదిగ రాజకీయ ఐక్య వేదిక సదస్సును జయప్రదం చేయాలి

- సంఘం కో కన్వీనర్‌లు చార్వాక కుమార్, ధర్మారం బాబు



మిరుదొడ్డి, సెప్టెంబర్, 29, మనం న్యూస్: నేడు అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని ఎస్‌బిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే మాదిగ రాజకీయ ఐక్యవేదిక సదస్సును విజయవంతం చేయాలని సంఘం కో కన్వీనర్ చార్వాక కుమార్, ధర్మారం బాబు కోరారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగ సంఘ నాయకుల ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఈనెల 30 శనివారం రోజున అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని ఎస్‌బిఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిపే సమావేశానికి నియోజకవర్గంలోని మాదిగ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మాదిగ కులస్తులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించి మాదిగలను రాజకీయ బానిసలుగా చూడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘ నాయకులు కనకయ్య, బాబు, కనకయ్య, మల్లేశం, మల్లయ్య, మిరుదొడ్డి మండల కేంద్ర మాదిగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణకే క్యాంప్‌లు



నంగునూరు, సెప్టెంబర్, 29, మనం న్యూస్: ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంగునూరు సామాజిక ఆసుపత్రిలో హెల్త్‌మేళా క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌ను జెడ్పిటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సహకారంతో ఆరోగ్య సంక్షేమం కోసం క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిద్ధిపేట మెడికల్ కళాశాల నుండి ప్రత్యేక వైద్యులు పాల్గొని 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. అవసరమున్న వారికి మెరుగైన చికిత్స కోసం సిద్ధిపేట ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి కోల సునీత, పిఏసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, నాయకులు కోల మహేందర్ గౌడ్, తుమ్మకోలు మహేందర్‌రెడ్డి, ఉల్లి మల్లయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరులో ఆజాద్ కీ అమృత్ మహోత్సవం




నంగునూరు, సెప్టెంబర్, 29, మనం న్యూస్ : ఆజాద్‌కీ అమృత్ మహోత్సవంలో భాగంగా మేరిమిట్టీ మేరా దేశ్ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో అమృత కలశంకు ప్రత్యేక పూజలు చేసి మట్టిని సేకరించి అమృత కలశంతోపాటు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను చేతపట్టి దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులచే దేశ సమైక్యత కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగ రాజకీయ చైతన్య వేదిక సభకు తరలిరావాలి

- మాదిగ రాజకీయ చైతన్య వేదిక కన్వీనర్ గుర్రాల శ్రీనివాస్



తొగుట, సెప్టెంబర్, 29, మనం న్యూస్: నేడు అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో జరగబోయే మాదిగ రాజకీయ చైతన్య వేదిక సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని మాదిగ రాజకీయ చైతన్య వేదిక కన్వీనర్ గుర్రాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఛలో అక్బర్‌పేట సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ తొగుట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దుబ్బాక మాదిగ రాజకీయ చైతన్య వేదిక అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో జరగబోయే ఛలో అక్బర్‌పేట సమావేశాన్ని విజయవంతం చేయాలని మాదిగ యువకులకు, విద్యావంతులకు పిలుపునిస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ, రాజకీయ చైతన్య వేదిక కో కన్వీనర్‌లు డప్పు శివరాజ్ మాదిగ, దావులగల్ల ఎల్లం మాదిగ, తొగుట మండల కన్వీనర్ బొంబాయి వెంకట్, కో కన్వీనర్ కాసర్ల నర్సింలు, మండల నాయకులు లింగాల కృష్ణ, బాలరాజు, కాసర్ల యాదగిరి, లింగాల మహేష్, కె. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఆకాంక్షను విస్మరిస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

- అరెస్టులు చేసినా సడక్‌బంద్ విజయవంతం
- రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమం ఉధృతం
- ముఖ్య నాయకుల అరెస్ట్, కొమురవెల్లి పిఎస్‌కు తరలింపు



కొమురవెల్లి, సెప్టెంబర్, 29, మనం న్యూస్ : రెవెన్యూ డివిజన్ ఆకాంక్షను ప్రభుత్వం విస్మరిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని జేఏసి నాయకులు అన్నారు. సడక్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జేఏసి ముఖ్య నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినప్పటికీ ప్రజల సహకారంతో సడక్‌బంద్ విజయవంతమైందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సిపియం, బీజేపి, కాంగ్రెస్, టిడిపి, సిపిఐ నాయకులు స్థానిక ప్రజలతో కలిసి దుద్దెడ జనగామ ప్రధాన రహదారి మర్రిముచ్చాల వద్ద సడక్‌బంద్ కార్యక్రమంలో భాగంగా బైఠాయించారు. దీంతో వేలాదిగా వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలంటూ నాయకులు నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జేఏసి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేర్యాల ప్రజల ఆకాంక్షను పట్టించుకోవడంలేదని, రోజుల తరబడి దీక్షలు కొనసాగినా కేసీఆర్ ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులు పట్టించుకోకపోతే వచ్చే ఎన్నికల్లో కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. అనంతరం చేర్యాల సిఐ సత్యనారాయణరెడ్డి, కొమురవెల్లి ఎస: నాగరాజు ధర్నా నిర్వహిస్తున్న నాయకులను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డి, మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి, బాల కిషన్, మల్లేశం, సురేందర్‌రెడ్డి, బీజేపి నాయకులు నియోజకవర్గ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా మహేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వంగ కిష్టారెడ్డి, పుల్లం బిక్షపతి, జంగిని రవి, మండలంలోని పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### జేఏసి నాయకుల అరెస్ట్

సడక్‌బంద్ కార్యక్రమంలో పాల్గొనకుండా జేఏసి నాయకులు ఆముదాల మల్లారెడ్డి, పుర్మ ఆగంరెడ్డి, తడక లింగం, మిట్టపల్లి నారాయణలను చేర్యాల పోలీసులు అరెస్ట్ చేసి కొమురవెలి స్టేషన్‌కు తరలించారు. అంతే కాకుండా మండలానికి చెందిన కొయ్యడ శ్రీనివాస్, పబ్బోజు రాములు చారి, లింగంపల్లి కనకరాజు, కుడిక్యాల బాలమోహన్, మేకల కృపాకర్‌లను అరెస్ట్ చేసి కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.

## చిన్నతనం నుండే దేశభక్తిని అలవర్చుకోవాలి

- పిఎన్ఆర్ సేవా ట్రస్టు అధినేత పోల్కంపల్లి నరేందర్




కొండపాక, సెప్టెంబర్, 29, మనం న్యూస్ : విద్యార్థులు చిన్నతనం నుండే దేశభక్తిని, క్రమశిక్షణను, నైతిక విలువలను అలవర్చుకోవాలని పిఎన్ఆర్ సేవా ట్రస్టు అధినేత పోల్కొంపల్లి నరేందర్ అన్నారు. మేరి మిటీ మేరా దేశ్ కార్యక్రమంఒ భాగంగా శుక్రవారం కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య ఆధ్వర్యంలో అమృత కలశయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయులంతా మన సహోదరులనే భావనతో ప్రతి ఒక్కరు మెలగాలన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఆ మహానుభావుల ఆశయాలను ఆచరణలో పెడుతూ దేశ సేవకై అంకితం కావాలన్నారు. అనంతరం కుకునూరుపల్లిలో స్వచ్ఛమైన మట్టిని కలశం పాత్రలోకి తీసుకొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో మేరీమిట్టీ మేరా దేశ్ కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందూరి కనకవ్వ అయిలయ్య, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ దేవి భూపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవి ఆరోగ్యానికి అండగా మంత్రి హరీశ్‌రావు

- ఎల్‌ఓసి అందజేత



కొండపాక, సెప్టెంబర్, 29, మనం న్యూస్ : కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన చిలుముల నర్సింలు కూతురు వైష్ణవి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని కొండపాక మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి హరీశ్‌రావు వైద్య ఖర్చుల నిమిత్తం వెంటనే రెండున్నర లక్షల వరకు ఎల్‌ఓసిని వైష్ణవి తండ్రి నర్సింలుకు అందించారు. అడగగానే అండగా నిలిచిన మంత్రి హరీశ్‌రావుకు బిఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్, వైష్ణవి తండ్రి నర్సింలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిజిబి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



బెజ్జంకి, సెప్టెంబర్, 29, మనం న్యూస్ : ప్రజలు బ్యాంక్ లావాదేవీలు, ఇన్సూరెన్స్, పంట రుణాల వంటి బ్యాంకుల ద్వారా అందిచే సేవలపై అవగాహన కలిగి ఉండాలని బ్రాంచ్ మేనేజర్ అనిల్‌కుమార్ అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బెజ్జంకి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బెజ్జంకి మంలల కేంద్రంలో బ్యాంకు ద్వారా ప్రజలకు అందిస్తున్న రుణ సదుపాయాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్ల గురించి ప్రజలకు వివరించారు. బ్యాంకుల ద్వారా అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది రాజు, వినియోగదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## సడక్‌బంద్‌కు పిలుపునిచ్చిన జేఏసి నాయకులు

- పలువురిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించిన పోలీసులు



చేర్యాల, సెప్టెంబర్, 29, మనం న్యూస్ : చేర్యాల రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ శుక్రవారం జేఏసి తలపెట్టిన సడక్‌బంద్‌ను చేర్యాల పోలీసులు ముందస్తు చర్యగా కొంతమంది నాయకులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి చేర్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. దీంతో భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి పాత బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. జేఏసి నాయకులను అరెస్ట్ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు రామగల్ల పరమేశ్వర్, పుర్మ ఆగంరెడ్డి, అందె అశోక్, గద్దల మహేందర్‌లు అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్‌చేశారు.

# పాలకుర్తిలో విస్తృతంగా పర్యటిస్తున్న మంత్రి

- కొడకండ్ల మండలంలో తండా బాట చేపడుతున్న మంత్రి ఎర్రబెల్లి









పాలకుర్తి, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తండా బాటలో భాగంగా రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విస్తతంగా పర్యటిస్తున్నారు. కొడకండ్ల మండలం గిర్ని తండ, మైదం చెరువు తండ, చెరువు ముందు తండ, బొడోని కుంట తండ, రామేశ్వరం, కడగుట్ట తండ, హక్య తండాల్లో వివిధ అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేస్తున్నారు. తండాల్లోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు భారీ ఎత్తున హాజరై తండాలను పంచాయతీలుగా చేసిన సీఎం కెసిఆర్ గారికి రుణపడి ఉంటామని చెబుతూ...మంత్రి ఎర్రబెల్లి కి డప్పు చప్పుల్లు, డీజే సౌండ్, కోలాటాలతో స్వాగతం పలుకుతూ మరోసారి గెలిపిస్తమని హామీ ఇస్తున్నారు.

## తెలంగాణ ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ అజెండా


- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల/నడికూడ, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : తెలంగాణ ప్రజలకు ఎప్పుడూ అండగా నిలిచేది, వారి శ్రేయస్సు కోరేది ఒక్క కేసీఆర్, గులాబీ జెండా మాత్రమేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికుడ మలాలల్లోని వివిధ గ్రామాలకు చెందిన 133 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు గాను రూ.1 కోటి 33 లక్షల 15 వేలకు పైగా విలువచేసే చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, తెలంగాణ ప్రజల సంక్షేమమే కేసీఆర్ అసలు అజెండా అని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ లది ఓట్ల ఆరాటమైతే కేసీఆర్ ది తెలంగాణ ప్రజల బతుకుదెరువు, అభివద్ధి ఆరాటమన్నారు. కాంగ్రెస్ ప్రజలను గోస పెట్టే పార్టీ అయితే, బీజేపీ ప్రజలను మోసం చేసే పార్టీ అని దుయ్యబట్టారు వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని యువతకు సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు చేసిందేమిలేదని అన్నారు. మన రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమచేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ ర్రాష్ట్రంలో లేవని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకం పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ప్రజలకు నేరుగా చేరవేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోర్డులపైనే పేర్లు.. మారింది ఏమిలేదు

- తమ స్వార్థల కోసమే.. నియోజకవర్గ ప్రజలను వాడుకుంటున్నారు
- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు
- స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ సింగపురం ఇందిర






లింగాల ఘనపురం, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : తెలంగాణా ఏర్పాటు తర్వాత గ్రామాలలో ఏలాంటి అభివృద్ధి కాలేదని కేవలం గ్రామ పంచాయతీ కార్యాలయలలో, పాతశాలలో బోర్డులపైనే పేర్లు తప్ప చేసింది ఏమి లేదని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ సింగపురం ఇందిరా అన్నారు. మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ (నర్సిహులు) ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగరపు ఇందిర పాల్గొని మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ప్రస్తుత ఎమ్మెల్సీ స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి కడియం శ్రీహరి ప్రజల సమస్యలు పట్టించుకోలేదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఉదాహరణకు కర్ణాటక రాష్టం అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది అన్నారు. నియోజకవర్గంలోని టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ వాళ్ళను తరిమికొట్టాలి అని అనడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో శ్రీహరికి ఓటు హక్కు, ఇల్లు గాని లేదు 30 ఏళ్ల రాజకీయం ప్రస్థానంలో కేవలం వారి స్వార్థ రాజకీయం, పదవుల కోసమే ఘనపూర్ ప్రజలను బలి పశువులను చేస్తున్నారని అన్నారు. పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వలో మంత్రిగా ఎమ్మెల్సీగా పనిచేసిన మీరు ఘనపూర్ ను ఎందుకు అభివద్ధి చేయలేకపోయారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్ళు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పరకాల ముదిరాజ్ సింహా గర్జన సభను విజయవంతం చేయాలి

- మెపా రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్



నల్లబెల్లి, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : నల్లబెల్లి మండల కేంద్రంలో మెపా రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ సభలో వారు మాట్లాడుతూ అక్టోబర్ 1 ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలో తలపెట్టిన ముదిరాజ్ సింహా గర్జన సభను విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం జనాభా కలిగిన ముదిరాజు యువత రిజర్వేషన్లు లేని మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని, విద్య, ఉద్యోగం, సాధికారత కోసం మెపా ఏర్పాటు చేశామని అనేక సంవత్సరాలుగా ముదిరాజులు అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురువుతున్నారని అన్నారు. ముదిరాజుల చిరకాల వాంఛ అయిన బిసి-డి నుండి బిసి-ఏలోకి మార్చడం,లేక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో పాటు, మీమెంతో. మాకంత అనే నినాదంతో గర్జన సభ జరుగబోతుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి పెండ్యాల కష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అంతా ఏకమై ముదిరాజ్ కులస్థుల హక్కులను సాధించుకోవాలి అన్నారు. వేలాదిగా తరలివచ్చి పరకాల సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముదిరాజుల జాతి కోసం పోరాడుతున్న మేపాకి అండగా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అక్టోబర్1 న జరిగే హలో ముదిరాజ్. చలో పర్కాల కార్యక్రమానికి ముదిరాజులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మేపా అధ్యక్షుడు అబినాష్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, మేపా డివిజన్ అధ్యక్షుడు గోనెల బిక్షిపతి, జిల్లా మేపా అధ్యక్షుడు గోనెల పద్మ నరహరి, జిల్లా కోఆర్డినేటర్ గుండాల విజయ్, మేప నల్లబెల్లి అధ్యక్షుడు రావుల కోటి, నల్లబెల్లి మండల అధ్యక్షుడు పాండవుల రాంబాబు, మేకల మోహన్, నరేష్, మోటం క్రాంతి, పాండవుల మనోజ్, అమరేందర్, రమేష్, పిట్టల ప్రవీణ్, జక్కుల భగత్, దామర మండల అధ్యక్షుడు నరేష్ కొమ్ము, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పాలన

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- రూ. 4 కోట్ల 10 లక్షలతో నూతన బిటి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



నడికూడ, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం నడికుడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ. 4 కోట్ల 10 లక్షలతో వెంకటేశ్వర్లపల్లి నుంచి నార్లాపూర్, వెంకటేశ్వర్లపల్లి నుంచి మర్రిపల్లిగూడెం, వెంకటేశ్వర్లపల్లి నుంచి నర్సింగపురం వరకు నూతన బిటి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబందు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

- ఎమ్మెల్యే పెద్ది
- బిఆర్ఎస్‌లోకి చేరిన నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండా గ్రామానికి చెందిన 10 కాంగ్రెస్ కుటుంబాలు




నర్సంపేట టౌన్, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండా గ్రామానికి చెందిన బానోతు బాలు, చందు, మూడు వినయ్, మంగ్యా, క్రిష్ణ, రవి, లక్ష్మణ్, బిమ్లా, రాములు, నీల లతో పాటు కాంగ్రెస్ పార్టీ నుండి 10 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, గ్రుక్మ్రఖ్ పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## వరంగల్ తూర్పు నియోజకవర్గానికి మంత్రి కేటీఆర్ రాక

- సభ ఏర్పాట్లకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే నన్నపునేని



వరంగల్, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : అక్టోబర్ 6 వ తేదిన ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్న సందర్భంగా అనంతరం నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పురస్కరించుకుని శుక్రవారం ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ స్థలాన్ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఉన్నారు.



## సర్వే పూర్తి చేసి అర్హులైన రైతులకు పట్టాలు అందజేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



రేగొండ, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : పారదర్శకంగా సర్వే పూర్తి చేసి అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేయాలని జయశంకర్ భూపాలపల్లి. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం రేగొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో రేగొండ తహశీల్దార్ కొత్తపల్లి గోరి తహశీల్దార్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## సమరయోధుల ఆశయాలను సాధించాలి

- ప్రిన్సిపాల్ శరత్ కుమార్



నర్మెట్ట, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో పోరాడి అసువులు బాసిన యోధులను స్మరించుకుంటూ వారి ఆశయాలను సాధించాలని దేశ అభివద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శరత్ కుమార్ పిలుపునిచ్చారు. ఆజాది కా అమత్ ఉత్సవ్ ముగింపు మేరీ మట్టి, మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు కార్యక్రమాలు అనంతరం నర్మెట్ట చౌరస్తా కు చేరుకొని పంచప్రాణ ప్రతిజ్ఞ చేసి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక యువత తమ బాధ్యతలను గుర్తించి ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎండి ఖాజా మోహినుద్దీన్, ఎంపిఓ అరవింద్ చౌదరి, హెచ్ఎం శామ్యూల్ ఆనంద్, కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తోడ్పడాలి

- సర్పంచ్ ఆమీడపు కమలాకర్ రెడ్డి, కార్యదర్శి కందకట్ల శ్రీధర్




నర్మెట్ట,సెప్టెంబర్ 29, మనం న్యూస్ : గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ ఆమడపు కమలాకర్ రెడ్డి, కార్య దర్శి కందకట్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి ముగింపు కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెత్తను బహిరంగ ప్రదేశాలలో పడవేయరాదని తడి పొడి చెత్తను చెత్త ట్రాక్టర్ కు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపగోని శ్రీనివాస్, బిల్ కలెక్టర్ చిర్రా వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు అంజయ్య, మహేందర్, బాలకష్ణ, ఉపేంద్ర, అండాలు, కుమార్, లతా, మంజుల, మాధవి, సరోజన, శేఖర్, పవన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా హక్కుల పరిరక్షణకై ఉద్యమిద్దాం : ఇర్రి అహల్య



చిల్పూర్, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : మహిళా హక్కుల పరిరక్షణకై ప్రతి మహిళ ముందడుగు వేసి ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఈర్రి అహల్య పిలుపునిచ్చారు. మహిళా హక్కుల రక్షణకై దేశ రాజధానిలో అక్టోబర్ 5 న నిర్వహించే మహిళా ర్యాలీని జయప్రదం చేయాలని నిర్వహిస్తున్న జీపు జాత శుక్రవారం చిల్పూర్ మండల కేంద్రానికి చేరుకుంది. జీవుజాతకు సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్, మండల కమిటీ సభ్యులు సాధన శ్రీనివాస్, పోలు సంపత్, నాయకులు భీమయ్య, నారబోయిన బిక్షపతి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఇరి అహల్య మాట్లాడుతూ మహిళా హక్కుల రక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం సహకరించకపోగా మహిళల హక్కుల రక్షణ కు భంగం కలిగిస్తున్నాయని ఆమె ఆరోపించారు. అందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించడమే మహిళల ప్రధాన లక్ష్యం అన ఆమె అన్నారు. మహిళల హక్కుల రక్షణ కోసం చేపడుతున్న జీపు జాతని విజయవంతం చేస్తూ అక్టోబర్ 5న ఢిల్లీలో నిర్వహించే ర్యాలీకి మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి షబానా, భక్తుల హైమావతి, జిల్లా కమిటీ సభ్యులు చీర రజిత, మోకు పావని పందిళ్ళ కళ్యాణ, బూడిద అంజమ్మ, శ్రీలత, రాములమ్మ, చిల్పూర్ మండల మహిళలు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

- తీర్మానం కాపీ డిసిఒకు అందజేత



నర్మె, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ కేసి రెడ్డి ఉపేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెడుతూ డిసిఓ శుక్రవారం అందజేసినట్లు డైరెక్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ రైతులకు కావలసిన యూరియా సకాలంలో అందించక పోవడం, వరి ధాన్యం కొనుగోలులో అవకతవకలకు పాల్పడడం, తన సొంత గ్రామంలో రూపాయలు 65 లక్షలతో గోదాం నిర్మాణం చేపట్టడం పలు అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డాడని రైతులకు అందుబాటులో ఉండడం లేదని పేర్కొంటూ డిసిఒకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నక్కల గట్టయ్య, డైరెక్టర్లు ఖాతా పద్మ, గోపగోని శోభారాణి, అర్జున సుధాకర్ రెడ్డి, బానోతు రాములు, కూకట్ల చంద్రమౌళి, గడ్డం పరశురాములు, పాండ్యాల రమేష్ పాల్గొన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత

• సర్పంచ్ హైమావతి




గోనెగండ్ల, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): మండల కేంద్రమైన గోనెగండ్ల లో శుక్రవారంనాడు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని గోనెగండ్ల సర్పంచ్ పూజారి హైమావతి,ఈఓఆర్ డి నాగేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని మెయిన్ స్కూలు నుండి విద్యార్థులతో ర్యాలీగా బయలుదేరి గ్రామంలోని వీధులగుండా వెళ్లి గ్రామాన్ని ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదు, మరుగుదొడ్లు నిర్మించుకోవాలి, బహిరంగ మలవిసర్జన చేయరాదు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అవగాహన కల్పించేలాగా ర్యాలీనిచేసి మానవహారం నిర్వహించారు ఈసందర్భంగా ఈవోఆర్డీ,పూజారి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ స్వచ్ఛహిసేవ కార్యక్రమం సెప్టెంబర్17నుండి అక్టోబర్02 వరకు జరుగుతాయని ఈ కార్యక్రమంలో భాగంగాగత పది రోజుల నుండి గ్రామంలో డ్రైనేజీలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లు తున్నామని అందులో భాగంగానే ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించామని అక్టోబరు 01వ తేదీన గ్రామ ప్రజలతో ర్యాలీ నిర్వహించి శ్రమదానం చేయిస్తామని అక్టోబర్02 వ తేదీన గ్రామ సభను నిర్వహించి కార్యక్రమాన్ని ముగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలకల్ వెంకటేశ్వర్లు,మదీన,ఉరుకుందు పంచాయతీ ఇంచార్జి సతీశ్, మలాంగ్, అనిల్ సచివాలయ సిబ్బంది విరూపాక్షి, రంగస్వామి, షఫీ మరియు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నందికొట్కూరు రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటసుబ్బయ్య



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్) : నందికొట్కూరు రూరల్ ఎస్సైగా వెంకట సుబ్బయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జూపాడు బంగ్లా పోలీస్ స్టేషన్ ఎస్సైగా పనిచేసి బదిలీ పై ఆయన వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రజలంతా సహకరించాలని కోరారు. ప్రజలకు చట్ట వ్య తిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దష్టి సారిస్తామని పేర్కొన్నారు.

## ఎంఎస్ స్వామినాథన్ మరణం చాలా బాధాకరం



పత్తికొండ, సెప్టెంబర్ 29, మనం న్యూస్: భారతదేశానికి ఆకలి తీర్చిన హరిత విప్లవ పి.తామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ మరణం చాలా బాధాకరం అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్య క్షుడు పి.రామచంద్రయ్య అన్నారు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక చదువులు రామయ్య భవన్ నందు స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి,గోధుమ తదితర పంటలపై స్వామినాథన్ జరిపిన విశేష కషితో దేశంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి గణనీ యంగా పెరిగి హరిత విప్లవాన్ని సాధించారు1960నాటి కరువు పరిస్థితులను దేశం ఎదురుకోగలిగింది ఆకలి లేని భారత దేశ మే నాకల అంటూ1988లో ఎంఎస్ స్వామి నాథన్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను కూడా స్థాపించారని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమం రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఎంకారన్న అధ్యక్ష తన జరిగన ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు భీమ్ లింగప్ప, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబిర సూల్, మద్దిలేటి శెట్టి, రైతు సంఘం నియో జకవర్గ కార్యదర్శి పెద్ద ఈరన్న,సిపిఐ టౌన్ పార్టీ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు కౌలు రైతు సంఘం నాయకులు జై కాశీం ప్రజా సంఘాల నాయకులు మాదన్న, నరసింహులు, వెంకటరామిరెడ్డి, లక్ష్మన్న, జగదీష్, తదితరులు పాలొన్నారు.

## జిల్లా స్థాయి త్రోబాల్ జట్టుకు

• ప్యాపిలి కళాశాల విద్యార్థులు ఎంపిక

• ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం



ప్యాపిలి సెప్టెంబర్ 29, మనం న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం నాడు కర్నూల్ అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన త్రోబాల్ అండర్ 17కి జరిగిన క్రీడల్లో ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలకి చెందిన రాకేష్ మరియు నరసింహ ఎంపిక అయినా సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని పేర్కొన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు.

# సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలి

• జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



కర్నూలు, సెప్టెంబర్ 29, మనం న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు వచ్చిన రోగులకు సంతప్తికరంగా వైద్య శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జగనన్న ఆరోగ్య సురక్ష అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగనన్న సురక్ష అమలుపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు..వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్, కర్నూలు మేయర్ బి.వై. రామయ్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, మెడికల్ ఆఫీసర్స్, మునిసిపల్ కమిషనర్ లు, ఐసీడీఎస్ అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం నుండి ప్రారంభించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్యాంపుల్లో రోగులకు అవసరమైన విధంగా నిర్దేశించిన 7 అంశాలకు సంబంధించిన బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, మూత్రం, మలేరియా, డెంగ్యూ, గళ్ళ ఆరోగ్య పరీక్షలను చేయాలన్నారు. మెడికల్ క్యాంపులకు ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉన్నందున గ్రామ సచివాలయాల్లో కాకుండా స్కూల్స్‌లో కానీ, పెద్దగా ఉన్న ఆవరణం ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు.. వాలంటీర్లు,మహిళా పోలీస్, ఆశాలు, పంచాయతీ సెక్రటరీ లను క్యూ నిర్వహణ విధులను నిర్వర్తించాలన్నారు.. షామియానా, మంచినీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు.. క్యాంపుల్లో న్యూట్రిషన్ కియోస్క్‌తో పాటు పిల్లలకు ఎత్తు,బరువు,రక్త హీనత పరీక్షలు పిల్లలతో పాటు మహిళలకు కూడా నిర్వహించాలని, బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి చైతన్యం కలిగించే దిశగా కరపత్రాలను పంపిణీ చేయాలని ఐసీడీఎస్ పీడీ ని ఆదేశించారు.. జనరేట్ చేసిన టోకెన్‌లకు అనుగుణంగా కేస్ షీట్ లు, ఫోల్డర్స్ సిద్ధం చేసుకోవాలన్నారు.. అప్పటికప్పుడు వచ్చే వాళ్ళకు కేస్ షీట్స్ ప్రింట్ చేసేందుకు ప్రింటర్ లు కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కన్సల్టింగ్, పరీక్షల నిర్వహణ కు వీలుగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.. రోగులకు ఇబ్బంది లేకుండా ఎక్కడెక్కడ ఎవరు ఉన్నారు, పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తున్నారు అనే విషయాలు రోగులకు స్పష్టంగా తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.. వెయిటింగ్ రూంలో కూర్చున్న రోగులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే వీడియో లను చూపించాలన్నారు. ఆరోగ్య శ్రీ కింద తదుపరి ట్రీట్మెంట్ కు వెళ్లాల్సి వస్తే వారిని రెఫరల్ %ష్ట్రశీఱుaబశ్రీ% పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..మెడికల్ ఆఫీసర్స్ మందులు, డయాగ్నొస్టిక్ కిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. శనివారం ఉదయం 8.30 కు క్యాంపులు ప్రారంభం కావాలన్నారు. ఎంపీడీవో త హసిల్దార్లు, మెడికల్ ఆఫీసర్లు, మండల్ స్పెషల్ ఆఫీసర్లు సమిష్టి కషితో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను విజయవంతం చేయాలన్నారు. బాధ్యత యుతంగా వ్యవహరించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు కు వచ్చిన రోగులకు సంతప్తికరంగా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏర్పాట్లపై మండల వారీగా తహసిల్దార్ ఎంపీడీవోలను మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్లో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్య, ఐసిడిఎస్ పిడి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ విడత ఆర్థిక సాయంగా రూ.12.47 కోట్లు జమ


• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, సెప్టెంబరు 29, మనం న్యూస్: వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా జిల్లాలోని 12,474 ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్, యండియు డ్రైవర్లకు అండగా ఉండేందుకు గాను రూ.12.47 కోట్లు రూపాయలను నేరుగా వారి ఖాతాలలోకి రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సజన తెలిపారు. విజయవాడ విద్యాధరపురం నుండి వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,75,931 మంది ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్, యండియు డ్రైవర్ల ఖాతాలో ఐదవ విడత ఆర్థిక సహాయంగా రూ.275.93 కోట్ల రూపాయల మొత్తాన్ని బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తిలకించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.సజన గారు, కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ గారు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ గారు, డిప్యూటీ రవాణా కమీషనర్ కె.శ్రీధర్, ఆర్టీఓ ఎస్. రమేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సజన మాట్లాడుతూ ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్, యండియు యజమానులు/డ్రైవర్లు ఎవరి మీద ఆధార పడకుండా సొంతంగా ఆటో కొనుక్కొని తమకు తాము స్వయం ఉపాధిని కల్పించుకుంటూ స్వయం శక్తి మీద ఆధారపడి వారి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. వీరు రోజు లక్షల మందికి ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుస్తున్నారన్నారు. వీరికి ఆసరాగా ప్రభుత్వం వైయస్సార్ వాహన మిత్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.. ఈరోజు వారి ఖాతాల్లోకి జమ చేసే నగదును కూడా కలుపుకుంటే దాదాపుగా ఒక్కొక్క కుటుంబానికి 50 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఆటో, టాక్సీ, మాక్సీ, యండియు డ్రైవర్ల వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని కారణంగా చలాన్లు కట్టే పరిస్థితి రాకూడదనే సదుద్దేశంతో వైయస్సార్ వాహన మిత్ర అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందుకుగాను ఆటో, టాక్సీ, మాక్సీ, యండియు డ్రైవర్లు వారి వాహనాలకు చెందిన ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు

## టిడిపి సానుభూతి పరుల ఓట్లు గల్లంతవుతున్నాయి

• 15 రోజులకోసారి ఓట్లను చెక్ చేసుకోవాలన్న టి.జి



కర్నూలు, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లోని ధర్నా చౌక్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఎలాంటి ప్రూఫ్ లేకుండా అరెస్టు చేసిన కేసు ఇండియాలో ఇదే కావచ్చన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. రాష్ట్రంలో పన్నులు పెరిగాయని, కరెంట్ బిల్లు పెరిగిపోయిందన్నారు. పేదలకు మూడు పూటలా అన్నం పెట్టే



అన్న క్యాంటిన్లు మూతపడ్డాయన్నారు. ఒక పించన్ దారుడు మూడు పూటలా అన్న క్యాంటిన్లలో అన్నం తింటే ఇంకా రూ. 500 కి పైగా మిగిలేదన్నారు. తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లు ఉన్నాయో లేదో ప్రతి 15 రోజులకు ఒకసారి చెక్ చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని, కర్నూల్లో తాను ఎమ్మెల్యే అయితే రాష్ట్రంతో పాటు కర్నూలు అభివృద్ధిలో ముందుకెళుతుందన్నారు. తాను గెలిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ వచ్చిన సమయంలో కర్నూలును ఫార్మాసిటీ చేద్దామని తనతో అన్నారన్నారు. చంద్రబాబు కూడా కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని చెప్పారన్నారు. లాయర్లు ఆలోచించాలని, కర్నూలుకు హైకోర్టు రావడం అంత సులువు కాదన్నారు. ఇది సుప్రీంకోర్టులో తేలాల్సిన అంశమన్నారు. టిడిపి వస్తే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకురావడం తన బాధ్యతన్నారు. అందుకే ప్రజలందరూ ఆలోచించి సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రవణమ్మ, నేతలు నాగరాజుయాదవ్, అబ్బాస్, రాజ్యలక్ష్మి, రాజశేఖర్ యాదవ్, రామాంజనేయులు, చంద్రశేఖర్, వినోద్, బాలు, ఏసు, మహేష్, ప్రభాకర్, సుంకన్న, రాజశేఖర్ రెడ్డి, ప్రసాదరావు, శారదమ్మ, అఖిల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు మరో షాక్

• పార్టీని వీడనున్న మోత్కుపల్లి

• కెసిఆర్‌తో పొసగక కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధం

• కర్నాటక డిప్యూటి సిఎం డికెతో నర్సింహులు చర్చలు



హైదరాబాద్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కెసిఆర్ తీరుతో గత కొంత కాలం గా తీవ్ర అసంతృప్తితో ఉన్న పార్టీ కీలక నేత, మాజీమంత్రి, దళి త నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు పార్టీకి రాజీనామా చే సేత్వరలో కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోం ది. ఈ మేరకు ఆయన కర్నాటక డిప్యూటీ సిఎం డికె శివకుమా ర్‌తో బెంగళూరులో భేటీ అయ్యారని సమాచారం. తన రాజకీ య భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీనే సరైన వేదిక అని మోత్కుపల్లి భావిస్తోన్నట్లు సమాచారం. బెంగుళూరు కేంద్రంగా రాజకీయ మంతనాలు జరుపుతున్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్‌తో మోత్కుపల్లి నర్సింహులు శుక్రవారం భేటీ అయ్యా రు. కాంగ్రెస్ పార్టీలో చేరికపై ప్రాధాన్యం సంతరించుకుంది. అ క్టోబర్ మొదటి వారంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉ న్నాయి. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలనే ఆలోచనలో మోత్కుపల్లి ఉన్నట్లు సమాచారం. ఇటీవల కొంత మంది కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు కూడా తనను పార్టీలోకి ఆహ్వానించినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఆయన త్వర లో కాంగ్రెస్ గూటికి చేరే అవకాశాలు కనిపిస్తోన్నాయి. చంద్ర బాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎన్టీఆర్ ఘాట్‌లో నిరహార దీక్ష కూడా చేశారు. ఆ సందర్భంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవం త్‌రెడ్డి తనకు తమ్ముడు లాంటి వారని చెప్పిన విషయం తెలిసిందే. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు కూడా మోత్కుపల్లి దూరంగా ఉంటు వస్తున్నారు. పలుమార్లు సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ అడిగిన.. ప్రగతి భవన్ నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. పార్టీలో చేరిన సమయంలో సీఎం కేసీఆర్ కీలక పదవీ ఇస్తారని హామీ ఇచ్చినట్లు సమా చారం. పార్టీలో చేరిన కొత్తలో యాదగిరి నర్సన్న ఆలయానికి కేసీఆర్ వచ్చినప్పుడు ఆయన వెంట మోత్కుపల్లి తిరిగారు. ఆ తర్వాత కూడా కొన్ని కార్యక్రమాల్లో సీఎం కేసీఆర్ వెన్నంటి న డిచారు. ఏమయిందో కాని గత కొంతకాలంగా కేసీఆర్ మో త్కుపల్లి నర్సింహులును దూరంగా పెడుతూ వస్తోన్నారు. దీం తో మోత్కుపల్లి బీఆర్ఎస్ అధిష్ఠానం, సీఎం కేసీఆర్‌పై తీవ్ర ఆ గ్రహం వ్యక్తం చేస్తూ వారం రోజుల క్రితం ఘాటైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## 24 గంటల కరెంట్ చూపిస్తే ఎమ్మెల్యేగా పోటీచేయ

• వచ్చే ఎన్నికల్లో 75 నుంచి 85 సీట్లలో గెలుస్తాం

• టికెట్ల అమ్మకంపై హరీష్‌వి దిగజారుడు మాటలు

• కాంగ్రెస్ వచ్చాక సర్వీస్ కమిషన్‌ను పటిష్టం చేస్తాం

• కాంగ్రెస్ పార్టీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (మనం న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇస్తే తాను ఎమ్మెల్యేగా పోటీ చేయబోనని కాంగ్రెస్ పార్టీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారమని, 75 నుంచి 85 సీట్లలో గెలుస్తామని వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. తన నివాసంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తన సవాలుని ఎవరు స్వీకరిస్తారో ముందుకు రావాలన్నారు. బీఆర్ఎస్ అంటే బొందల రాష్ట్ర సమితి అన్నారు. తమ పార్టీ గురించి పక్కన పెట్టి హరీష్ తన పార్టీలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలన్నారు. ఆరు అడుగులు పెరగడం కాదు కొంచెం బుర్ర ఉండాలని హరీష్‌రావుని ఉద్దేశించి అన్నారు. కర్ణాటకలో అమలవుతున్న స్కీమ్‌లను తనతో వస్తే తీసుకెళ్లి చూపిస్తానని కోమటిరెడ్డి తెలిపారు. స్పెషల్ ఫ్లైట్ పెట్టి మంత్రులను కర్ణాటక తీసుకెళ్తానన్నారు. సీఎం కేసీఆర్ వైరల్ ఫీవర్ నుంచి కోలుకోవాలి. తెలంగాణలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉంది. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఉన్నా లేనట్లే. ఆయనకు సబ్జెక్టు లేదు. సీఎం జ్వరంతో ఉంటే కేటీఆర్, హరీష్ ఎందుకు సమీక్ష చేయడం లేదు కాంగ్రెస్ వాళ్లు రూ.10 కోట్లకు టికెట్లను అమ్ముకుంటున్నారంటూ హరీష్ రావు పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారు. టీఎస్‌పీఎస్సీ పూర్తిగా వైఫల్యం చెందింది. పరీక్ష నిర్వహణ చేత కావడం లేదు. కాంగ్రెస్ వచ్చాక పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తాం. కాంగ్రెస్ 6 హామీలు ఇచ్చింది. అవి వంద రోజుల్లో నెరవేరుస్తాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలుఅమలు చేయకపోతే మాలాంటి వాళ్లం ప్రభుత్వంలో నుంచి వెళ్ళిపోతాం అన్నారు. కేసీఆర్ లాగా మేం దుబారా ఖర్చులు చేయం. దళితులకు 10 లక్షలు అన్నారు. అందరికి ఇచ్చే సరికి ఎంత టైం పడుతుంది తెలంగాణలో ఉద్యోగుల జీతాలు 15వ తారీఖు ఇస్తున్నారు. జార్ఖండ్ వంటి రాష్ట్రంలో కూడా 1వ తారీఖున జీతాలు పడతాయి. ధనిక రాష్ట్రం తెలంగాణలో 16 నెలల నుంచి 1వ తారీఖు పడుతలేవు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా దోచుకున్నారు. ఐటీ విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ఉంటే ఇంకా ఎక్కువ కంపెనీలు వచ్చేవి. వీళ్ళ లాలూచి వల్ల కొన్ని వెనక్కి పోతున్నాయి. కాంగ్రెస్ హయాంలో వచ్చిన ఔటర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, సెజ్‌ల వల్లే హైదరాబాద్ అభివృద్ధి జరుగుతోంది. కేసీఆర్ ఇంకా కొత్తగా ఎన్ని స్కీమ్ లు వదిలినా ప్రజలు నమ్మరు. దళితుల భూములు లాక్కున్న ఘనత కేసీఆర్‌దే' అని కోమటిరెడ్డి అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌పై కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. చంద్రబాబు అరెస్ట్‌పై మాట్లాడేందుకు ఆయన పెద్దగా ఎక్కువ ఆసక్తి చూపలేదు. బాబు కేసుల కథనాలు వస్తుంటే టీవీ ఆఫ్ చేస్తున్నానని, ఆయనకు సంబంధించిన వార్తలు న్యూస్ పేపర్లలో చదవడమే మానేశానన్నారు. బాబు అరెస్ట్ గురించి ఇప్పుడు మాట్లాడనని, అయినా ఆంధ్రా గురించి మాకెందుకు అని ప్రశ్నించారు. మా దృష్టి అంతా కేసీఆర్‌ను గద్దె దించడంపైనే ఉందన్నారు. చంద్రబాబు అరెస్ట్ గురించి తాను పట్టించుకోవడం లేదని, మా బాధలు మాకున్నాయని తెలిపారు. కేసీఆర్‌ను ఎలా గద్దెదించాలనే దానిపైనే తాము ప్రయత్నాలు చేస్తున్నామని, ఏపీ రాజకీయాలతో తమకు సంబంధం లేదన్నారు. అక్కడ ఏం జరిగినా మాకు అనవసరమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. తమ దృష్టంతా కేసీఆర్‌ను ఓడించాలనే విషయంపైనే కేంద్రీకృతమై ఉందని చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సర్కార్‌కు కోమటిరెడ్డి ఛాలెంజ్ విసిరారు. రైతులకు 24 గంటలు కరెంట్ ఇస్తే తాను ఎమ్మెల్యే బరిలో ఉండనని, పోటీ నుంచి తప్పుకుంటానంటూ సవాల్ చేశారు. తన సవాల్ స్వీకరించేందుకు బీఆర్ఎస్ నుంచి ఎవరు ముందుగా వచ్చినా సిద్ధమేనని అన్నారు.

దళితబంధు, బీసీ బంధు కోసం మీ పార్టీ నేతలు ఎంత కమీషన్లు తీసుకున్నారనేది ప్రజలందరికీ తెలుసన్నారు. హరీష్ రావు ఆరడుగుల హైట్ ఉంటే సరిపోదని, ముందు మీ పార్టీలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని సూచించారు. హరీష్ రావుకు దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలని, 24 గంటల కరెంట్ రైతుల కు ఇస్తున్నట్లు నిరూపిస్తే ఎంపీ పదవికి కూడా రాజీనామా చేస్తానన్నారు. నిరూపించకపోతే హరీష్ రావు రాజీనామా చేస్తారా అంటూ మండిపడ్డారు. విద్యుత్ శాఖ మంత్రిగా జగదీష్ రెడ్డి ఉన్నా లేనట్లేనని, విద్యుత్ సమస్యలపై మంత్రులు కేటీఆర్, హరీష్ సమీక్ష చేయాలని సూచించారు.

# ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

- జాబితాకు సంబంధించిన రికార్డులను అన్ని పరిశీలించాలి
- సమావేశంలో పరిశీలకురాలు నిర్మల



సూర్యాపేట, సెప్టెంబర్ 29, మనం ప్రతినిధి: జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వాహణకు ఓటర్ జాబిత కీలమ ని ఓటర్ జాబితా పరిశీల కురాలు కె నిర్మల సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విడియో కాన్ఫి రెన్స్‌లో ఈఆర్ఓ, ఎఈ ఆర్ఓలతో సమా వేశం నిర్వహించి మాట్లాడుతూ. జిల్లాలో ఓటర్ నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పుల ధరఖాస్తులపై నాలుగు నియోజకవ ర్గాలలోని మండలాల వారిగా కలెక్టర్ ఎస్ వెంక ట్రావ్‌తో కలిసి పరిశీలించారు. ఓటర్ జాబిత రూపకల్పన ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లు ఉత్పన్నం కాకుండా పకడ్బందీగా రుపోందించాలని తెలిపారు. మృతి చెందిన వారి ధరశాస్తులకు సంబంధించి పిర్యాధులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా పరి శీలించుకోవాలని, అన్ని రికార్డులను జాబితాకు సంబంధించి తప్పక నిర్వహించాలని, అక్టో బర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి ఓటు హక్కును కల్పించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఎస్ వెంక ట్రావ్ మాట్లా డుతూ. ఫామ్ 6, 7, 8 ధరఖాస్తులకు సంబంధించిన మిగిలిఉన్న ధరఖా స్తులను వెంటనే పరిష్కంచనున్నట్లు పేర్కోన్నారు. ఫామ్ 6 ద్వారా 362 47 ధరఖాస్తులు అందాయని, ఇందులో 33882 పరిశీలించామని, మిగిలి న వాటిని పరిశీలించి ఆమోదించనున్నట్లు పేర్కోన్నారు. ఫామ్ 7 ద్వారా 22774 ధరఖాస్తులు అందగా, వీటిలో 13032 ధరఖాస్తులను ఆమోదిం చామని, మిగిలిన వాటిని పరిశీలించనున్నట్లు తెలిపారు. ఫామ్ 8లో 1 5842 మంది ధరఖాస్తు చేసుకోగా, 13698 ధరఖాస్తులను ఆమోధించ డం జరిగిందని వివరించారు. వీరితో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, సిహె చ్ ప్రియాంక, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, ఎమ్మార్ఓ శ్యామ్ సుందర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



### అక్టోబర్ 2 న మంత్రి కేటిఆర్ రాక

అక్టోబర్ 2వ తేదిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి రాష్ట్ర పురపాలక శాక మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పలు ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, ఈ సం్దర్భంగా అన్ని పనులను సిద్ధం చేయాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మురికి నీటి శుద్ధి కేంద్రం, దురాజ్‌పల్లిలోని ఐటి హబ్, వీటితో పాటు పలు అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పట్టణంలో దాదాపు రూ. 517 కోట్లతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటిఆర్ శ్రీకారం చుడతారని, సంబంధిత అధికారులు ప్రారంభోత్సవాలలో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. అలాగే నిరంతరం చేపట్టే పనుల పర్యవేక్షణను చేపట్టాలని, వార్డుల వారిగా శానిటరి సిబ్బంది పారిశుద్ధ పనులను నిరంతరం కొనాసాగించాలని పేర్కోన్నారు.

### మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా బ్రాహ్మణ సదనం ప్రారంభోత్సవం

పట్టణంలోని దురాజ్‌పల్లిలో నిర్మించిన రూ. 2.50 కోట్లతో నిర్మిస్తున్న బ్రాహ్మణసదనం భవనాన్ని రాష్ట్ర దేవాదయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి ఆదివారం అక్టోబర్ 1వ తేదిన ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు.

## కాంగ్రెస్‌కు ప్రజాదరణ చూసి.. బిఆర్ఎస్‌లో గుబులు మొదలైంది

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమణారెడ్డి



తిమ్మాపూర్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తోన్న ఆదరణ చూసి, బిఆర్ఎస్ నేతల్లో గుబులు మొదలైందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి వ్యాఖ్యానించారు. మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి ఎలుకపల్లి సంపత్‌తో కలిసి రమణారెడ్డి మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ సారథ్యంలో మానకొండూరు నియోజకవర్గంలో పల్లె పల్లెకు కవ్వంపల్లి - గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఇటీవల జరిగిన విజయభేరి బహిరంగ సభకు అశేష జనవాహిని తరలివచ్చి విజయవంతం చేయడం, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజల నుంచి సానుకూలత రావడంతో బిఆర్ఎస్ నేతల్లో ఓటమి భయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని హామీలను అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అధికార దుర్వినియోగంతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి పథకాలను అసలైన అర్హులైన పేదలకు ఇవ్వకుండా పార్టీ జెండా పట్టిన వారికి, వారి అనుచరులకు మాత్రమే పథకాలను వర్తింప చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎల్ గౌడ్, జిల్లా కార్యదర్శులు మామిడి అనిల్ కుమార్, సముద్రాల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు బుదారపు శ్రీనివాస్, దావు రాంరెడ్డి, కొత్త రాజిరెడ్డి, వరాల అనిల్, తాలపల్లి రమేష్ లతో పాటు గ్రామా శాఖ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా మోరపల్లి రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా తమ్మనవేణి రాములు, బుర్ర కనకయ్య గౌడ్, మెరుగు మోహన్, పొట్ట శ్రీనివాస్, సయ్యద్ అబ్దుల్ రజాక్, ప్రధాన కార్య దర్శులుగా గొట్టేముక్కుల సంపత్ రెడ్డి, గుంటి శ్రీనివా స్, గడ్డం రమేష్, మామిడి నరేందర్ రెడ్డి, కళ్యాణపు లింగమూర్తి, రోడ్డ సాగర్, జంగా రామకృష్ణారెడ్డి, గూడ కమలాకర్, లింగం కుమార్, ఉప్పులేటి రాజు, కోశాధికారిగా బూత్కూరి రాజు, కార్యదర్శులుగా గోదారి రాజమల్లు, ఎలుక శ్రీధర్, జేజేల సంపత్, పుల్లెల స్వామి, రాయినేని రవి, గొల్లె లక్ష్మణ్, ఎడ్ల ఎల్లారెడ్డి, కొట్టే శ్రీనివాస్ రెడ్డి, బుర్ర వంశీ, పాశం రాజిరెడ్డి, జక్కుల కేశవులు, భుడిగే సంపత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆరేపల్లి రమేష్, అధికార ప్రతినిధిగా తాళ్లపల్లి కిరణ్, ఆల్వాల కుమార్‌లు నియమితులయ్యారు.

## బిజేపి, కాంగ్రెస్ నాయకుల అరెస్టు

తిరుమలగిరి సెప్టెంబర్ 29 మనం న్యూస్: తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగే ఆశీర్వదా సభకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హజరవుతన్న సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కాంగ్రెస్, బాజాపాకు చెందిన నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అధుపులోకి తీసుకున్నవారిలో బాజాపా వార్డు కౌన్సిలర్ చిర్రబోయిన హన్మంతు యాదవ్, హస్తం పార్టీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎంపిటిసి జమ్మిలాల్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు కళల పట్ల అవగాహన ఉండాలి

- చైర్మన్ వి నరేందర్ రెడ్డి




ఎల్బీనగర్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): విద్యార్థులకు కలల పట్ల అవగాహన ఉండాలని, వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారు ఎదుర్కొనేటువంటి ఒత్తిడి నీ అధిగమించవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుర్రం గూడా లోని ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ గ్లామర్ 2023 పేరుతో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వివిధ రంగాలైన కళలు, క్రీడలు లాంటి పోటీలలో పాల్గొనడానికి ఆసక్తితో ఉండాలని, వాటి పట్ల దృష్టి సారించాలని తెలిపారు. సాంప్రదాయాల గురించి తెలుసుకోవాలని, వాటిని అన్ని రకాలుగా అవలంబించి అత్యుత్తమంగా ఉండాలని కోరారు. విద్యతోపాటు విశేషంగా సమాజంపై చక్కటి అవగాహన ఏర్పరుచుకోవాలని సూచించారు. అనంతరం భారతదేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటి ఎన్ఐటి మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటెలిజెన్స్, పోలీస్ వ్యవస్థ నిద్రపోతోందా..?

- ఎంపి నివాసం, కార్యాలయానికే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితేంటి..?
- తక్షణమే ఎంఐఎం గూండాలపై చర్యలు తీసుకోవాల్సిందే
- బిజెపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ప్రవీణ్‌రావు



కరీంనగర్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): ''ప్రజా సమస్యలపై నిరసన తెలపాలనుకునే ప్రతిపక్ష పార్టీలను ఒక రోజు ముందుగానే అదుపులోకి తీసుకుని గృహ నిర్బంధం చేసే పోలీసులు మజ్లిస్ గూండాలు నడిరోడ్లపైకి వచ్చి విచ్చలవిడిగా నినాదాలు చేస్తూ మత కల్లోలాలు సృష్టించే కుట్ర చేస్తుంటే ఏం చేస్తున్నారు..? ''అసలు ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఎటు పోయింది? నిద్రపోతుందా? సాక్షాత్తు పార్లమెంట్ సభ్యుడి నివాసం, ఆఫీస్ వద్ద ఎంఐఎం గూండాలు విచ్చల విడిగా దేశ ద్రోహ నినాదాలు చేస్తే పట్టించుకోరా?'' అని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఇంటెలిజెన్స్, పోలీసు వ్యవస్థ నిద్రాణ వ్యవస్థలో ఉన్న కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. శుక్రవారం సాయంత్రం ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, డాక్టర్ పుల్లల పవన్ కుమార్ తదితరులతో కలిసి ప్రవీణ్‌రావు మాట్లాడుతూ పోలీసుల తీరును తీవ్రంగా తప్పుపట్టారు. సాక్షాత్తు పార్లమెంట్ సభ్యుడి నివాసం, ఆఫీస్ వద్ద ఎంఐఎం గూండాలు విచ్చల విడిగా దేశ ద్రోహ నినాదాలు చేసిన ఎంఐఎం గూండాలపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు.. ఇదేంటని ప్రశ్నించిన బిజెపి కార్యకర్తలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. బాస సత్యనారాయణ మాట్లాడు తూ ''ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌లో కావాలని అలజడి రేపి మత కల్లోలాలు సృష్టించి రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఎంఐఎం గూండాలు బైక్ ర్యాలీలు దేశద్రోహ నినాదాలు చేశారన్నారు. బిజెపిని ప్రజలు ఆదరిస్తున్నారనే భయంతో వణికిపోతున్న అధికార పార్టీ నేతలు మజ్లిస్ గూండాలతో కలిసి ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌ను రావణ కాష్టంలా మార్చేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీ నివాసానికి, కార్యాలయానికే రక్షణ లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి కొనసాగితే హిందూ సమాజాన్ని రక్షించేందుకు ఎంతదాకైనా తెగించి కొట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని, 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## తెలంగాణకు వారెంటీ, గ్యారెంటీ కేసీఆర్

- తుంగతుర్తిలో మూడోసారి గాదరి కిశోర్‌కుమార్ ఎమ్మెల్యే అవుతారు
- కర్ణాకలో కాంగ్రెస్ ఎం చేసిందో ప్రజలకు చెప్పాలి
- దేశంలో అత్యధిక పంట పండించే రాష్ట్రం తెలంగాణ
- తెలంగాణ సాగునీటిరంగ నిపుణులు విద్యాసాగర్‌రావు విగ్రహావిష్కరణ



జాజిరెడ్డిగూడెం, సెపెబర్ 29, (మనం న్యూస్) : తెలంగాణకు వారెంటీ, గ్యారెంటీ కేసీఆర్‌ని రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలో ప్రజా ఆశీర్వాద సభ అంతకు ముందు జాజిరెడ్డిగూడెం గ్రామంలో విద్యాసాగర్‌రావు వారి తల్లిదండ్రులు శ్రీరామ రాజు లక్ష్మీ రాఘవరావు పేర్లతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని తుంగతుర్తి శాసనసభ్యు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌తో కలిసి ప్రారంభించి వ్యవసాయ బస్ మార్కెట్ యార్డ్ ముందు తెలంగాణ సాగు నీటిరంగ నిపుణులు ఆర్. విద్యాసాగర్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. జాజిరెడ్డిగూడెం బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ రామకృష్ణరెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకులు కాసోజు శంకరమ్మ, నంద్యాల దయాకర్‌రెడ్డి, గజ్జ యుగేందర్‌రావు, జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రకుమార్, అదనపు కలెక్టర్ నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యాయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావు సభకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు



తిరుమలగిరి, సెప్టెంబర్ 29, మనం న్యూస్: తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న ఆశీర్వదాసభకు మంత్రి తన్నీరు హరీష్‌రావు హజరవుతున్న సందర్భంగా శుక్రవారం మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా సభకు తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, బిఆర్ఎస్ నాయకులు కొమ్మినేని సతీష్, శ్రీనివాస్, కందుకూరి లక్ష్మయ్య, మల్లేష్, తదితరులు ఉన్నారు.

## ముందస్తు ప్రణాళిక మేరకే విధులు నిర్వహిస్తాం



సూర్యాపేట సెప్టెంబర్ 29, మనం ప్రతినిధి: ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ముందస్తు ప్రణాళిక మేరకే తాము విధులు నిర్వహిస్తామని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం త్వరలో జరుగబోయే ఎన్నికలకు సంబంధించి అన్ని జిల్లాల పోలీసు అధికారులతో డీజీపి అంజనీ కూమార్ విడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రెండు రాష్ట్రాల సరిహద్దులలో పోలీస్ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఎక్సైజ్, జిఎస్‌టి, ఫారెస్టు అధికారుల సమన్వయంతో చెక్ ఫోస్టులను ఏర్పాటు చేస్తామని, గత ఎన్నికల సమయంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పని చేస్తామని, గతంలో నగదు, ఆయుధాలు, బైండోవర్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాలలో తీసుకోవాల్సిన చర్యలను పటిష్టం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, కమ్యూనికేషన్ ఎస్సై రాంబాబు, సిబ్బంది సందీప్, తదితరులు పాల్గోన్నారు.

## గొర్రెల పంపిణీ చేయకపోవడం దుర్మార్గం



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 29, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు రెండోవిడుత గొర్రెల పంపిణి చేయకపోవడం దుర్మార్గమని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం ఆశోక్, ఆసంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన రవిలు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాలోని యాదవ సామాజిక వర్గం ప్రజలు ప్రభుత్వానికి అప్పులు తెచ్చి డిడిలు కట్టి నెలలు గడుస్తున్నాయని, తెచ్చిన అప్పుకు వడ్డీలు పెరుగుతున్నాయని, గొర్రెలు పంపిణి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని దీంతో వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గొర్రెల పంపిణి విషయమై ఎమ్మెల్యేలను, బిఆర్ఎస్ నాయకులను కలిస్తే గులాబి కండువ కప్పుకోవాలని, ఓట్లు సైతం బిఆర్ఎస్‌కే వెయ్యాలని అంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండా గొర్రెలను పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు మట్టిపెల్లి సైదులు, కంచుగొట్ల శ్రీనివాస్, వినయ్ యాదవ్, నాగరాజు, అంజయ్య తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 29, మనం న్యూస్: పడిపంటలు సాగు చేసుకునే రైతులకు నిరంతరాయంగా 24గంటల విద్యుత్ అందించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ డీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డీఈ వెంకట కృష్ణయ్య, ఏడీ సకృనాయక్‌లకు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాగారపు పాండు మాట్లాడుతూ. ప్రభుత్వం 24గంటల విద్యుత్ అందిస్తున్నారని ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదన్నారు. దీనితో పాటు వచ్చే విద్యుత్ లోవల్టేజ్ రావడంతో రైతుల మోటార్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం వరి పంటలు పొట్ట దశకు చేరుకుంటున్నాయని ఈ తరుణంలో సరిపడా నీరు అందకపోతే దిగుబడి పూర్తిగా తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నిరంతరాయంగా నాణ్యమైన 24గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీసభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి బ్రహ్మం, తెలంగాణ జిల్లా కమిటీసభ్యుడు రేపాకుల మురళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషనబోయిన హుస్సేన్; సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, విన్నపరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మకొమ్మ యోన, రేపాకుల వెంకన్న, రేపాకుల వీరస్వామి, పంగ వెంకటి, పంగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత

● బిజెపి, హిందూత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

● ఎంపి కార్యాలయంపై దాడికి యత్నం

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): కరీంనగర్‌లో శుక్రవారం మజ్లిస్ పార్టీ కార్యకర్తలు చేపట్టిన బైక్ ర్యాలీ కలకలం సృష్టించింది. ర్యాలీ సందర్భంగా ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు చేసిన వికృత చేష్టల కారణంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బైక్ ర్యాలీ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కార్యాలయం వద్దకు చేరుకోగానే ఎంఐఎం కార్యకర్తలు చేసిన నినాదాలు వివాదాస్పదంగా మారాయి. బండి అంతు చూస్తామని పేర్కొంటూ, బిజెపికి, హిందూత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకోగానే ఎంఐఎం కార్యకర్తలు అక్కడ నుంచి మాయమై, బండి సంజయ్ ఇంటి సమీపంలోకి వెళ్లి తిరిగి వ్యతిరేక నినాదాలు చేశారు. కొద్ది సేపటి తరువాత మళ్లీ ఎంపి కార్యాలయానికి చేరుకుని, ఆఫీసు ముందు ఉన్న బోర్డును తొలగించే ప్రయత్నం చేశారని స్థానికులు తెలిపారు. బిజెపి నాయకులు ఇచ్చిన సమాచారంతో ఎంపి కార్యాలయం వద్దకు చేరుకున్న పోలీసులు బిజెపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్, కార్పొరేటర్ రాపర్తి ప్రసాద్, ఇతర నాయకుల నుంచి వివరాలు సేకరించారు.





**ఉద్దేశ్యపూర్వకంగానే ఎంఐ ఎం గూండాల దాడి**

**బిజెపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ప్రవీణ్‌రావు**



**సిపికి ఫిర్యాదు**

మజ్లీస్ గూండాలు మత కలహాలు సృష్టించేందుకే ఉద్దేశ్యపూర్వకంగా బండి సంజయ్ నివాసంపై దాడికి యత్నించారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు వ్యాఖ్యానించారు. దేశద్రోహ నినాదాలు చేస్తూ అసభ్య పదజాలంతో దూషిస్తూ రెచ్చగొట్టేందుకు యత్నించారని పేర్కొన్నారు. మజ్లీస్ కార్యకర్తల తీరును నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం సిపి కార్యాలయం ర్యాలీ నిర్వహించి ప్రవీణ్‌రావు, బిజెపి నాయకులతో కలిసి సిపి సుబ్బారాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వకంగా మత కలహాలు సృష్టించే రీతిలో వ్యవహరించిన ఎంఐఎం కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకుంటూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## కెటిఆర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

● ప్రభుత్వ విప్ బాల్క సుమన్



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 29, (మనంన్యూస్): జిల్లాలోని మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు కెటిఆర్ వచ్చే నెల 1వ తేదీన చేయనున్న పర్యటనకు అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ పరిధిలోని హెలిప్యాడ్, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రాంతాలను కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్, డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కెటిఆర్ తొలిసారిగా జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ, సమ్మక్క సారలమ్మ మహిళా భవన్, కె.సి.ఆర్. మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్, బతుకమ్మ మైదానం, అర్బన్ మిషన్ భగీరథ, సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఊరు మందమర్రి ట్యాంక్ బండ్, కెసిఆర్ పార్క్ సందర్శిస్తారని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గాంధారి వనం సందర్శించి ఠాగూర్ మైదానంలో సభకు హాజరవుతున్న నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశికళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేదికను ప్రారంభించిన ఎమ్మెల్యే



మంచిర్యాల, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఎనిమిది లక్షల రూపాయల ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన ఓపెన్ వేదికను శుక్రవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధి కి, సౌకర్యాలు తన నిధులతో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. నూతన ఓపెన్ వేదిక నిర్మాణానికి పూర్వ విద్యార్థుల అసోసియేషన్ నిధులు ఇవ్వడానికి ముందుకు రావడం గొప్ప విషయమని, కానీ ఎమ్మెల్యే నిధులతోనే నిర్మించిన వేదికను ప్రారంభించడం పూర్వ విద్యార్థిగా ఆనందగా ఉందన్నారు. తన సహచర పూర్వ విద్యార్థులు కూడా ఈరోజు కార్యక్రమంలో పాల్గొనడం మరింత ఉత్సాహాన్నిస్తోందన్నారు. అలాగే వేదిక పై కప్పు నిర్మాణం కోసం మరో ఐదు లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. కళాశాల అభివృద్ధికి తన సహకారం ఉంటుందని తెలిపారు. మంచిర్యాల ప్ర భుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కెవి. ప్రతాప్ మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు పూర్వ విద్యార్థుల అందరి తరపున ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా ఉమేన్స్ కాలేజీ విద్యార్థులకు హాస్టల్ మంజూరు చేశారని కానీ ఇంత వరకు ఆ హాస్టల్‌ను ఇవ్వకపోవడం వల్ల మహిళా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను ఎమ్మెల్యే నే పరిష్కరించాలని కోరారు. హాస్టల్ లేక దాదాపు 300 మహిళా విద్యార్థులు కళాశాల చుట్టుపక్కల ఉంటూ అవస్థలుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి జిపివి. శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి, పూర్వ విద్యార్థులు నిరంజన్, గోపి, హరీష్, రాజన్న, మొండయ్య, స్థానిక కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్

● పిల్లలందరూ స్వచ్ఛతలో భాగస్వామ్యం కావాలి

● ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చొప్పదండి, సెప్టెంబర్29,(మనం న్యూస్): స్వచ్ఛతలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మాడల్‌గా నిలిచిందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.గంగాధర వివేకానంద హైస్కూల్ లో ఆగాఖాన్ స్వచ్ఛ్ మిషన్ ట్రస్మా ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్ స్వచ్ఛ్ స్కూల్ కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే మొదటిసారి వివేకానంద హైస్కూల్ నుండి మొదలుపెట్టారు.దీనికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 20అవార్డులలో 19 అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి దక్కడం గర్వ కారణమన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను మన గ్రామాన్ని మన పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. స్వచ్ఛ కార్యక్రమం గురించి ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది విద్యార్థులకు 10వేల స్కూళ్ళలో అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, నియోజకవర్గ అధ్యక్షులు పర్రెం లక్ష్మారెడ్డి, ఆగాఖాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ సెల్వరాజ్,జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ రమేష్, వివేకానంద ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి,సర్పంచ్ల ఫోరం మండలఅధ్యక్షులు మడ్లపెల్లి గంగాధర్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ రావు, సర్పంచ్లు వేముల దామోదర్, వేముల లావణ్య అంజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దోమకొండ మల్లయ్య, నరోత్తం రెడ్డి పానుగంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సేవే వెంకగౌడ్ ట్రస్ట్ అభిమతం

● ట్రస్ట్ చైర్మన్ పోడేటి సతీష్ గౌడ్



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): నిరుపేదలకు సేవ చేయడమే పోడేటి వెంకగౌడ్ ట్రస్ట్ అభిమతమని ఆ ట్రస్ట్ చైర్మన్ పోడేటి సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డ్ లో వివిధ అనారోగ్య సమస్యలతో మరణించిన భానోత్ లింబాజి, చింతకింది రాజవ్వ కుటుంబ సభ్యులకు పోడేటి వెంక గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు తమ ట్రస్ట్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. గత కొన్ని ఏళ్లుగా తమ ట్రస్ట్ ద్వారా పలువురిని ఆదుకున్నట్లు వివరించారు. రక్తదానం, వివిధ ఘటనల్లో మరణించిన వారికి అండగా నిలిచి పలు సేవ కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఏదైనా సహాయం అవసరమైతే తమ ట్రస్ట్‌ను సంప్రదిస్తే పరిశీలించి అర్హులైన వారికి ఆర్థిక, ఇతర సహాయాలు అందిస్తామని తెలిపారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.2000 చొప్పున మొత్తం గా రూ.4000 లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ కట్ల చంద్రయ్య, మాజీ వార్డ్ సభ్యులు ముత్తె తిరుపతి, గరిసె రవీందర్, కుకట్ల తిరుపతి, చిలుముల నర్సయ్య,మేడారం ఆంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికులు బతుకమ్మలతో నిరసన

● సంఘీభావం తెలిపిన అల్లూరి మహేందర్ రెడ్డి.




మెట్ పల్లి, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి పక్కన గత పది రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తుండగా శుక్రవారం యధాతథంగా మధ్యాహ్నం భోజన వంట కార్మికుల నిర్వాదిక సమ్మె ఘనంగా కొన సాగింది. సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసనలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి రెడ్డి ర్యాలీలో పాల్గొని వంట కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం భోజనం వర్కర్లతో చర్చించి పెండింగ్ బిల్లులను, పెంచిన జీతాలు, వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పెరుగుతున్న వస్తువుల ధరలకు అనుకూలంగా కోడిగుడ్లు గ్యాస్ ఇతర నిత్యవసర వస్తువులు, మెను చార్జీలు పెంచి చెల్లించాలన్నారు. వంట కార్మికుల అక్రమ తొలగింపులు నివారించాలన్నారు. లేనియెడల మరింత ఉధృతంగా సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్, కూన సరస్వతి, సులోచన, శారదా, సంగీత, స్వరూప, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన వైద్యులు చిట్నేని రఘు



మెట్ పల్లి, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చిట్నేని రఘు శుక్రవారం ఎంపీ అరవింద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఆయనను బీజేపీ పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా కోరుట్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు దృఢంగా బలపడి పోతుందని నియోజకవర్గ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి బిజెపిలో చేరారు. దాంతో రాజకీయ సమీకరణలు వేడెక్కాయి. ప్రముఖ వైద్యుడు చిట్నేని రఘు చేరికతో బిజెపికి నియోజకవర్గంలో కొత్త ఉత్సాహం వచ్చిందని విశ్లేషకులు అంటున్నారు. ఆయన వెంట కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, మర్రి పోచయ్య, ఆకుల లింగారెడ్డి, నరేందర్ రెడ్డి చింతల శ్రీకర్ గౌడ్, పన్నాల లక్పతి, గుంటుకు రవి, చెట్ల పెల్లి దేవేందర్ గౌడ్, తొంగిటి రమేష్, గడ్డంశివారెడ్డి, పెద్ది గంగారెడ్డి, పెండెం లింబాద్రి, పిన్నంశెట్టి శంకర్, తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ద పెట్టాలి

● ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



మంచిర్యాల, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ద పెట్టాలని, అందరికి ఆరోగ్యం కావాలని, ఆరోగ్యం లేకుంటే ఎన్నో ఇబ్బందులు వస్తాయని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెలి దివాకర్ రావు అన్నారు. స్థానిక టచ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం టూ కే.రన్ ను మంచిర్యాల ఐ.బి.చౌరస్తా నుంచి బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంవరకు నిర్వహించారు. ఆరోగ్యమే మహా భాగ్య మని ఇలాంటి కార్యక్రమం ను ఏర్పాటు చేసిన టచ్ ఆసుపత్రి యాజమాన్యంను అభినందించారు. అనారోగ్యం వస్తే ఎలాఉండాలి, ఎలాంటి మందులు వేసుకోవాలి, ఎలాంటి మంచి ఆహారం తీసుకోవాలనే విషయాలు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. ఆసుపత్రులకు వైద్యం కోసం వచ్చిన వారు పైసలు సరిపోక తన వద్దకు సహాయం కోసం వస్తుంటారని, బాధ కలుగుతుందని, ముఖ్య మంత్రి సహాయనిది కింద అలాంటి పేదలకు తనవంతు సహాయం చేస్తున్నట్లు ఎమ్మెల్యేతెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు మొదలు, మహిళలు, యువకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## ధన్యవాదాలు తెలిపిన హిందూ ఉత్సవ సమితి

మంచిర్యాల, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జనం కార్యక్రమం మంచిర్యాల పట్టణంలో ప్రశాంత జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మంచిర్యాల హిందూ సమితి ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్ హిందూఉత్సవ సమితి తరపున ధన్యవాదములు తెలిపారు. మున్సిపల్, పోలీస్, కరెంట్ డిపార్ట్మెంట్, అధికారులకు, మీడియా, పత్రిక మిత్రులకు, మున్సిపల్ సిబ్బంది కి అందరికి హిందూ బంధువులకు, ప్రతి ఒక్కరికి హిందూఉత్సవ సమితి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సింగరేణిలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్దమే

● రియాజ్ అహమ్మద్ హెచ్.ఎం.ఎస్.అధ్యక్షులు



మంచిర్యాల,సెప్టెంబర్ 29, (మనం న్యూస్): సింగరేణి ఎన్నికల్లో పోటీకి తమ యూనియన్ సిద్ధమేనని ,యాజమాన్యం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా భయ పడేదిలేదని హెచ్ .ఎం.ఎస్. అధ్యక్షుడు రియాజ్ అహమ్మద్ స్పష్టం చేసారు. కొన్ని సంఘాలు యాజమాన్యానికి అమ్ముడు పోయాయని తమ యూనియన్ అలాంటిది కాదని పరోక్షంగా ఏ.ఐ.టి.యు.సి యూనియన్ పై ఆరోపణలు చేసారు. గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో రాజకీయ వాసన ఉండకూడదని ,ఎం.ఎల్.ఏ.లు , జడ్.పి.టి సి.లు, కౌన్సిలర్లు ,కార్పొరేటర్లు ఎవరిని అనుమతించవద్దని యాజమాన్యానికి తెలుపుతున్నామని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని యూనియన్ల ఆఫీస్ బేరర్ల లిస్టు ఉందన్నారు. ఆనువల్ బ్యాలెన్స్ రిటరన్స్ ప్రతి ఏడాది సమర్పిస్తామని ఈ రెండిటి వివరాలు సింగరేణి యాజమాన్యం వద్ద ఉన్నాయని, ఆయా ఏరియాల సంఘాల కమిటి వైస్ ప్రెసిడెంట్, కార్యదర్శి, ఆర్గ నైసింగ్ కార్యదర్శి ,ఇతర బాధ్యుల అందరి పేర్లు ఉన్నాయని ఎన్నికల ప్రచారంలో వీరిని మాత్రమే అనుమతించాలని, రాజకీయనాయకులు రాకుండా చూడాలని అన్నారు. గతంలో ఎన్నికలకు ముందు యాజమాన్యం కార్మికులకు ఛార్జ్ షీట్ ఇవ్వాలన్న, డిస్మిస్ చేయాలన్న భయపడేదని, అప్పటి ప్రభుత్వంతో లాలుచి పడి ఎన్నికలు పెట్టించారని, కార్మికుల హక్కులను కాలరాశారని తీవ్రంగా విమర్శించారు. కోడ్ అఫ్ డిసిప్లన్‌ను తీసుకువచ్చి ఇన్ ఫార్మెర్‌గా పనిచేసిన సంఘం హయాంలోనే కార్మిక హక్కులు పోయాయన్నారు. ప్రస్తుతం గుర్తింపు సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల తర్వాత పెట్టమని కోరుతున్నామని అన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి



కరీంనగర్, సెప్టెంబర్ 29, (మనంన్యూస్): ఈ నెల 30 నుండి అక్టోబర్ 2 వరకు జగిత్యాలలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటిలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి రాచకొండ హవీష్ రాఘవ్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లా చొప్పదండిలో తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ అండర్-14 బాలుర విభాగంలో హవీష్ రాఘవ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వివిధ కేటగిరీలలో రెండు బంగారు పతకాలను సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి తైక్వాండో పోటిలకు ఎంపికైన రాచకొండ హవీష్ రాఘవ్‌ను పాఠశాల చైర్మన్ డా ఈ .ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రాము,రబీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత పి.ఇ.టి.లు గోలి సుధాకర్, సరిగోమ్ముల రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన

నస్పూర్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): విజ్ఞానం కోసం విద్యార్థులు సైన్స్ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా స్థాయి విజ్ఞాన సంచార ప్రయోగశాల నిర్వహకులు సాయికుమార్, సంపత్‌లు తెలిపారు. శుక్రవారం నస్పూర్ మండలంలోని సింగపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ ఆఫీసర్ మధుబాబు పర్యవేక్షణలో విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించారు. మానవ శరీరం, అంతర్గత అవయవాల పనితీరు, ప్రయోగ పరికరాల పని విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మహేశ్వర్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల విషయంలో ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

- జాతీయ రహదారిపై వంటావార్పు

తొర్రూరు సెప్టెంబర్ 29, (మనం న్యూస్): అంగన్వాడీ ఉద్యోగులు 19 రోజులుగా తమ హక్కుల సాధన కోసం నిరసన సమ్మె చేస్తుంటే కేసీఆర్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ఉందని కెసిఆర్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి అంగన్వాడీ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడీల హక్కుల సాధన కోసం 19వ రోజు నిరసన సమ్మెలో వరంగల్ ఖమ్మం ప్రధాన జాతీయ రహదారిపై వంటావార్పు కార్యక్రమం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తొర్రూరు మండల అధ్యక్షురాలు గండి శైలజ ఆధ్వర్యంలో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ వంటావార్పు కార్యక్రమానికి మద్దతు తెలిపిన సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘంజిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య, బహుజన సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం కార్యదర్శి ఈదునూరి ప్రసాద్ లతో కలిసి ఎండీ యాకూబ్ మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఎందరో అమరవీరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ధర్నాలు చేయడానికి



ఆస్కారమే ఉండదని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ మాయమాటలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సమ్మెలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తూ నియంత పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వ తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పడం తథ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్ నియంతృత్వ పోగడ మానుకొని అంగన్వాడీలతో చర్చలు జరిపి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలు నెల వేతనం వర్తింపజేసి.. అంగన్వాడీల డిమాండ్లను సత్వరమే పరిష్కరించలేని ఎడల అన్ని పార్టీలను ఏకం చేసి అన్ని కార్మిక సంఘాల



తో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. రోడ్డుపై వంటావార్పు చేస్తుండగా స్థానిక తొర్రూరు రెండవ ఎస్సై రాంజీ నాయక్ సిబ్బందితో హుటాహుటిన వచ్చి అంగన్వాడీలకు మద్దతు తెలిపిన పార్టీల నాయకులకు అంగన్వాడీ ఉద్యోగులకు నచ్చజెప్పి నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూరు మండల కమిటీ సభ్యుడు మర్క సాంబయ్య, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు గూడెల్లి నారాయణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి సుకన్య, నాయకులు లలిత, పద్మారాణి, అంగన్వాడీ టీచర్లు సిహెచ్ శైలజ, సురేఖ, సాంబలక్ష్మి, లత, ఆయాలు రామతార, సుభద్ర, స్వరూప, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షను రద్దు చేసి మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలి




తొర్రూర్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): టెట్ పరీక్షను మరోసారి నిర్వహిచాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్ పేర్కొన్నారు. తొర్రూర్‌లోని స్థానిక విశ్రాంతి భవన్‌లో టెట్ అభ్యర్థులు ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మారపు పవన్ కుమార్ మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్షలో 4 లక్షల 30 వేల మంది టెట్ పరీక్ష రాస్తే అందులో 3లక్షల మంది టెట్ లో అర్హత సాధించలేక పోయారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం లక్ష మంది మాత్రమే అర్హత సాధించారంటే 84%మంది అభ్యర్థులు అర్హత సాధించలేక పోయారని, దీనికి కారణం ప్రభుత్వం టెట్ అభ్యర్థులకు కేవలం 45 రోజులు మాత్రమే సమయం ఇవ్వడం వలన సమయం సిలబస్ చదవడానికి సమయం సరిపోకపోవడం వలనే టెట్ లో క్వాలిఫై కాలేకపోయారని అన్నారు. దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహిస్తూ మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో గ్రూప్ 1పరీక్ష నిర్వహించి మూడు సార్లు రద్దుచేసి పరీక్ష కి 4నెలలు గడువు పొడిగించారని,గ్రూప్ 2పరీక్ష కి మరో 2నెలలు గడువు పొడిగించారని, ఇవన్ని పరీక్షలకి సరియైన సమయం కేటాయించి టెట్ పరీక్ష కి ఎందుకు సమయం పొడిగించలేదని, ప్రభుత్వం 3 లక్షల మంది టెట్ అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరియైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గారె గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు నెమ్మది వెంకన్న,జిల్లా కోశాధికారి మహంకాళి అశోక్ అంబేద్కర్ యువజన సంఘం తొర్రూర్ మండల అధ్యక్షులు రాయిశెట్టి రాజశేఖర్ మండల ఉపాధ్యక్షులు బండ కిరణ్, టెట్ అభ్యర్థులు గండమళ్ళ భాస్కర్, తండ సురేష్, మంజుల, అమృత,రాణి, చైతన్య, యుగేందర్ రెడ్డి, గూడెల్లి మధు, తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి

మహబూబాబాద్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రెండవ రోజు నిరవధిక సమ్మెను సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి ప్రారంభించి మాట్లాడుతూ సిఐటియు సుదీర్ఘ పోరాటాల ఫలితంగా జీవో ఎంఎస్ నెంబర్ 8 నీ విడుదల చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2022 మార్చ్ 15న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న జీతంపై అదనంగా 2000 రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారాన్నారు. ప్రకటించి 19 నెలలవుతున్న కార్మికులకు పెంచిన జీతం ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. పెండింగ్ బిల్లులు నెలల తరబడి రాకపోవడంతో అప్పులు చేసి వంట చేసిన పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. కొత్త మెనూ ప్రకారం మిక్సడ్ వెజిటేబుల్ కర్రీ వెజిటేబుల్ బిర్యాని వారానికి మూడు కోడిగుడ్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కానీ అదనంగా బడ్జెట్ కే




టాయించకుండా కొత్త మెనూ ప్రకారం పెట్టడం సాధ్యం కాదని అన్నారు. పాత మెను ప్రకారం కొనసాగించాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పెంచిన 2000 రూపాయలు 19 నెలల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనివెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న. తోట శ్రీనివాస్. బూర్గుల లక్ష్మణ్. రుజన్య. పెద్ద సంఖ్యలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు.

# పేద బిడ్డల అభివృద్ధికి కృషి చేయాలి



తొర్రూరు సెప్టెంబర్ 29, (మనం న్యూస్) : పేద బిడ్డల విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గొడిశాల నగేష్ తెలిపారు.ఇటీవల హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందిన ఏ. విజయ్ కుమార్ ( చిట్యాల ఉన్నత పాఠశాల), ఏ. శ్రీనివాస్ రెడ్డి( నిజామాబాద్ జిల్లా గోన్ గొప్పుల యూపీఎస్), వై. నర్సిరెడ్డి ( నిజామాబాద్ జిల్లా చల్లగరిగే హై స్కూల్) లను ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సత్కరించారు.కార్యక్రమ కోఆర్డినేటర్ రాయిపల్లి యాకయ్య పర్యవేక్షణలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నవీన్ మాట్లాడారు. ఉపాధ్యాయులు ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు సహజమేనని, ఏ ప్రాంతంలో పనిచేసినా మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. వేరే జిల్లాలకు పదోన్నతి పై వెళ్లిన అక్కడి పరిస్థితులను ఆకలింపు చేసుకొని విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించాలని కోరారు. విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేయాలని కోరారు. అనంతరం హెచ్‌ఎం విజయ్ కుమార్ కుమారుడు అభిరామ్ ఎంబీబీఎస్ సీటు సాధించగా ఆ విద్యార్థిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి ఫణీంద్ర, సలహాదారులు ఉపేందర్ రెడ్డి, జోగు వెంకన్న, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు గండి సతీష్, చెడుపాక ఐలయ్య అసోసియేషన్ సభ్యులు ఊడుగుల మధుకర్, కొమ్మనబోయిన వెంకన్న, రంజాన్, ఆడెపు రవికుమార్, దర్గా హుస్సేన్, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గొడిశాల రఘు, రాపాక విజయ్, గుర్రం వెంకన్న, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సురేందర్, లింగమూర్తి, వేల్పుల వెంకటయ్య, వెంకటేశ్వర్లు, రవీందర్, లక్ష్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు భద్రాచలం వచ్చే నైతిక హక్కు లేదు

- భద్రాచలం ఎంఎల్‌ఏ పొదేం వీరయ్య

భద్రాచలం, సెప్టెంబర్ 29, ( మనం న్యూస్ ): ఎన్నికల సమీపిస్తున్న వేళ మీరు చేసే శంకుస్థాపనలు మరొకసారి ప్రజలను మోసం చేసేందుకేనా,కేవలం ఎన్నికల సమయంలోనే భద్రాచలం ప్రాంతం పై ప్రేమను నటిస్తూ, భద్రాచల ప్రజల ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నారా అని భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య కేటీఆర్‌ను ప్రశ్నించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఎంఎల్‌ఏ మాట్లాడుతూ భద్రాచలం వస్తున్నటువంటి, తెలంగాణ రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకి, భద్రాచలం అభివృద్ధిపై సీఎం హోదాలో నీ తండ్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన హామీలకు నువ్వే సమాధానం చెప్పాలన్నారు. గత 9 ఎండలో భద్రాచలం అభివృద్ధి బీఆర్ఎస్ నిర్లక్ష్య వైఖరి పట్ల భద్రాచల ప్రజలకు కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. మీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి భద్రాచల ప్రాంత అభివృద్ధికి మీరు వెచ్చించిన నిధుల గురించి కేటీఆర్ శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. వరదలు టైంలో ఇక్కడికి వచ్చిన మీ తండ్రి సీఎం కేసీఆర్ కరకట్ట నిర్మాణానికి ప్రకటించిన 1000కోట్ల సంగతి పై కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. భద్రాచల అభివృద్ధి కోరుతూ ఆంధ్రలో కలిసిన ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని భద్రాచల ప్రజలు, ప్రజా ప్రతినిధి చేస్తున్న పోరాటానికి కేటీఆర్ సమాధానం చెప్పాలి. గోదావరి వరద బాధితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు బాధిత కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఎత్తైన ప్రదేశంలో కట్టిస్తామన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి తలంబ్రాలు ముఖం చాటేస్తూ, రాముని ప్రతిష్టకు భంగం కలిగిస్తున్ననీ తండ్రి సీఎం కేసీఆర్ ప్రవర్తనపై కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం పలుమార్లు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని, దీనిపై సమాధానం చెప్పాలన్నారు. దుమ్ముగూడెం మండలం ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, చర్ల మండలం వద్దిపేట చెక్ డ్యాం, తాలి పేరు ప్రాజెక్ట్ పెండింగ్ పనులు, వెంకటాపురం మండల పాలెం వాగు ప్రాజెక్ట్ లెఫ్ట్ కెనాల్, వాజేడు మండల మోడీకుంట వాగు ప్రాజెక్టు గురించి మాట్లాడాలి. చెత్త వేసుకోవటానికి కూడా స్థలం లేకుండా ఇబ్బంది పడుతున్న భద్రాచల ప్రాంతాన్ని మూడు పంచాయతీలుగా విభజించడం పట్ల సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భద్రాచల ప్రజల ఓట్లు దండుకునేందుకే ఈ శంకుస్థాపనలు ఆర్భాటాలు తప్ప, భద్రాచల ప్రాంతానికి మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఆలోచన లేదని ప్రజలే అంటున్నారని అన్నారు. రేపు రాబోవు ఎన్నికలలో భద్రాచలంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో మాయమాటల కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్ద దించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు,బత్తుల తిరుపతయ్య, బంధం శ్రీనివాస్ గౌడ్, సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాస్, పులిగుండాల సర్పంచ్ సోడే చలపతి, లంక శివ, పూజారి సూరి, మహిళా కాంగ్రెస్ నాయకులు పొందాల సరిత మద్దేటి జయ,ఎస్ కే హసీనా,పుట్ట జానకిరాణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడిగా యుగేందర్



తొర్రూరు, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ) తొర్రూరు మండల అధ్యక్షుడిగా మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన వల్లపు యుగేందర్ యాదవ్ ను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం ఎన్.ఎస్.యు.ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ ను వల్లపు యుగేందర్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వల్లపు యుగేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్,పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు హరగోపాల్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ సారథ్యంలో జనగామ జిల్లా అధ్యక్షుడు అభి గౌడ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో ఎన్.ఎస్.యు.ఐ చాలా బలంగా ఉందని, అలాంటి ఆర్గనైజేషన్లో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో విద్యార్థుల పక్షాన ఉంటూ వారి సమస్యలపై పోరాడతామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ హరిపిరాల గ్రామ అధ్యక్షుడు షేక్ హైమద్ పాషా, వల్లపు ముఖేష్,మణి,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వెళ్లి రా గణపయ్య!!

- ఘనంగా వినాయక నిమజ్జన ఉత్సవం

మరిపెడ సెప్టెంబర్ 29(మనం న్యూస్):నవరాత్రుల పాటు భక్తుల పూజలందుకున్న సిద్ధి వినాయకుడు శుక్రవారం గంగమ్మ చెంతకు చేరాడు. మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్ఎస్ ప్లాజా గణపతి నవరాత్రి ఉత్సవాల ఆర్గనైజర్ రేసు -సునీత సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, కోలాటాలు, నృత్యాలు, పటాకులు కాలుస్తూ, మంగళవాయిద్యాలు, మహిళా కోలాటాల నడుమ, తరలి వెళ్లాడు, యువతీ, యువకులు, ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వెళ్లిరా గణపయ్య అంటూ! గణనాథులను ప్రత్యేక వాహనాల్లో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి మండలంలోని పురుషతమయ్య గూడెం ఆ కేరు వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, విష్ణువర్ధన్, డి. వెంకన్న, కరుణాకర్, వి. శ్రీనివాస్, సురేష్, యాదగిరి, పి రాంబాబు, సత్యనారాయణ, రవికుమార్, ఎన్ కృష్ణమూర్తి, నిరంజన్ రెడ్డి, సల్మాన్, యాదయ్య,భద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొమ్మినేని సతీష్ ఎన్నిక

- జిల్లాసంయుక్త కార్యదర్శిగా సాదు లింగారెడ్డి
- కార్యదర్శిగా ముద్దుల రామిరెడ్డి

దంతాలపల్లి, సెప్టెంబర్ 29, (మనం న్యూస్) : మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కొమ్మినేని సతీష్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధానకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డీసీసీ జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి శుక్రవారం నాడు జిల్లా పూర్తిస్థాయి కమిటీని ఎంపిక చేశారు.ఈ జిల్లా కాంగ్రెస్ కమిటీలో మండలం నుండి ముగ్గురికి అవకాశం లభించింది. సంయుక్త కార్యదర్శిగా కాంటెస్ట్ జడ్పీటీసీ సాధు లింగారెడ్డి, కార్యదర్శిగామాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దుల రాంరెడ్డిలు సతీష్ తో పాటుగా ఎన్నికై జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అపాయింట్మెంట్ ఆర్డర్‌ను జిల్లా అధ్యకుడి చేతుల మీదుగా తీసుకున్నారు.ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీలో పదవి అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షుడు భరత్ చందా రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రామచంద్రు నాయక్,మండల అధ్యక్షుడు బట్టునాయక్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, వచ్చే ఎన్నికల్లో బి.ఆర్.యస్ పార్టీ మరియు రెడ్యానాయక్ ఓటమే లక్ష్యంగా పనిచేస్తూ డోర్నకల్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం కోసం పని చేస్తామని అన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి




తొర్రూర్, సెప్టెంబర్ 29, ( మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగాఉన్న పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూపురాని సీతారాం అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఆరో తేదీన అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ పిఆర్సివేసి ఐఆర్ ప్రకటిస్తామని చెప్పి మాట తప్పారని,, ఆరు నెలలు గడిచిన ఇంతవరకు ఏదీ ప్రకటించలేదు అన్నారు. మూడు డ్యూయల్ పెండింగ్‌లో ఉన్నాయని కొత్త పే స్కేల్‌తో డి ఏ అమలు చేయాలని కోరారు. కార్పొరేట్ హాస్పటల్లో నగదు రహిత వైద్యం, 398 రూపాయల వేతనంతో అపాయింట్మెంట్ అయిన స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్లు పెన్షన్ బెనిఫిట్స్ అనుమతించాలన్నారు, ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకోని కారణంగా వచ్చే నెల 12వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద పెన్షనర్ల సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పెన్షన్లకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో తొర్రూర్ అధ్యక్షుడు రాజయ్య ప్రధాన కార్యదర్శి కే వెంకటాచారి ఆర్థిక కార్యదర్శి నాగేశ్వర్ ఉపాధ్యక్షులు బికోజి. రాములు సోమయ్య నిర్మల వెంకటరెడ్డి సాయి మల్లు యాదవరెడ్డి

## అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో బిక్షాటన



మహబూబాబాద్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత 19 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని సమ్మె నిర్వహించడం జరుగుతున్నది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మర కుంట్ల నాగన్న ఏఐటీయూసీ జిల్లా నాయకులు నర్రా శ్రావణ్‌లు ఈ సమ్మెకు మద్దతు తెలుపుతూ సమ్మెలో భాగంగా శుక్రవారం షాప్‌షాప్ దగ్గరికి వెళ్లి బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు ఆయాలు కోరే కోరికలు కొంతెమ్మ కొరికెలు కాదని కనీస వేత నం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగ గుర్తించాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని రిటర్మెంట్ అయినా టీచర్ కి 10 లక్షలు ఇవ్వాలని ఆయాకు 5 లక్షలు ఇవ్వాలని పని భారం తగ్గించాలని పలు డిమాండ్లతోటి సమ్మెలో జరుపుతున్నామన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వీరిని పిలిచి చర్చించి వారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల రేపు రాబోయే కాలంలోపల పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి ఆందోళన పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

## గౌడ సంఘం అధ్యక్షులుగా తోడేటి శ్రీనివాస్ గౌడ్ సమ్మయ్య గౌడ్




గార్ల , సెప్టెంబర్ 29, (మనం న్యూస్): గార్ల గౌడ సంఘం అధ్యక్షులుగా తోడేటి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి సమ్మయ్య గౌడ్ లను శుక్రవారం నాడు సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తమ వంతు కేషి చేస్తామని తమ ఎన్నికకు సహాకరించిన సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు బిసి బంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లలతోపాటు ద్విచక్ర వాహనాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తోడేటి విజయరాముడు, మండ రవి, తాళ్ళపల్లి కృష్ణ, మండ నాగేశ్వరరావు, బూర్న రాము, గనెబోయిన రాజు, తోడేటి సత్యం, బూర్న మహేష్, సతీష్,వెంకటేశ్వర్లు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



మహబూబాబాద్, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): పౌష్టికాహారంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పోషణ మహోత్సవాల సందర్భంగా మెప్మా, ఆర్పి లకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ హాజరై మాట్లాడుతూ. పోషణ్ అభియాన్ పోషణ మాస కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు ఎస్ హెచ్ జి సంఘ సభ్యులకు పోషక ఆహారం పై అవగాహన కల్పించాలని మెప్మా ఆర్పీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, డి ఈ ఉపేందర్ , మెప్మా డిఎంసి విజయ, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, సీఎల్ ఆర్పీలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- వైరా ఎమ్మెల్యే రాములు నాయక్
- జోనల్ స్థాయి క్రీడల పోటీలు ప్రారంభం
- కబడ్డీ ఆడిన ఎమ్మెల్యే



ఏన్కూరు, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 67వ జోనల్‌స్థాయి క్రీడల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగావిద్యార్థులుమార్చ్ ఫాస్ట్‌తో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. జడ్పి టిసి బాదావత్ బుజ్జితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేశారు. బాలికాలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, దిశ జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మేడ ధర్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, గార్లఒడ్డు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూక్య చందులాల్ నాయక్, సొసైటీ డైరెక్టర్ వర్థబోయిన శ్రీను, ఉప సర్పంచులు గుడ్ల వెంకటేశ్వరరావు, పఠాన్ మజీద్ ఖాన్, నాయకులు చంద మామ నరసింహారావు, వీరన్న, బాజీ, ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, పీఈటీలు చిన్నబాబు, శోభన్, రమేష్, ఏన్కూరు, త ల్లాడ, వైరా మండ లాల పీఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి డివిజన్‌లో నాణ్యమైన రోడ్లు

- నగరాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాం
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం సెప్టెంబర్ 29, (మనం న్యూస్): నగరంలో ప్రతి డివిజన్లో నాణ్యమైన రోడ్లు నిర్మించి నగరాన్ని మోడల్ నగరంగా అభివృద్ధిపర్చడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం 13 వ డివిజన్లో రూ.50 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మునుపెన్నడు లేని విధంగా నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డిఇ. ధరణి కుమార్, జిల్లా ఖీఅ సభ్యులు వల్లభనేని రామారావు, పగడాల నాగరాజు స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ నాయకులు



భద్రాచలం, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): భద్రాచలం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి వర్యులు కేటీఆర్ సమక్షంలో పలువురు జడ్పీటీసీలు ఎంపిపిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. చేరిన వారిలో జడ్పీటీసీ పుష్పాలత, ఎంపీపీ శ్యామల, ఎంపీపీ కోదండరామయ్యా నాయకులు రమేష్ గౌడ్, బొలిశెట్టి రంగారావు, తాండ్ర నర్సింహారావు, రేపాకపూర్ణచంద్రరావు, హనుమంతరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు వేణు, రమేష్, నరేష్, వెంకటరమణ, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత ,ఎమ్మెల్సీ తాత మధుసూదన్, భద్రాచల నియోజకవర్గ బి.ఆర్ఎస్ అభ్యర్థి డా: తెల్లం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భద్రాద్రికి కేటీఆర్ రాక



భద్రాచలం, సెప్టెంబర్ 29, (మనం న్యూస్): మంత్రి కేటీర్ శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా స్థానిక టోబాకో బోర్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిఫాడ్‌కు చేరుకుంటారు. అనంతరం12.40 నిముషాలకు కూనవరం రోడ్ సిఆర్‌పిఎఫ్ క్యాంపు సమీపంలో వరద నివారణకోసం రు. 39 కోట్లతో నిర్మించనున్న కరకట్ట పొడుగు పెంచే పనులను ప్రారంభిస్తారు. ఒంటిగంటకు భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఆయా మండలాలలో ఎస్ డి ఎఫ్ నిధులు రు.15 కోట్ల పనులకు సంబంధించి స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ఫౌండేషన్ స్టోన్ ప్రారంభిస్తారు. 1.15 గంటలకు స్థానిక కే కే ఫంక్షన్ హాల్ నందు విలేకరుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం భద్రాచలం నుండి సత్తుపల్లి బయలుదేరి వెళ్తారు.

# పేదల ఆధీనంలో స్థలాలపై వారికే హక్కులు

- జిఓ 58 కింద పట్టాల పంపిణీ
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, సెప్టెంబర్ 29, (మనం బ్యూరో): ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు వారి ఆధీనంలో ఉన్న ఇంటి స్థలాన్ని వారికే పూర్తి హక్కులు కల్పించి నిశ్చింతగా జీవించేందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కె.చంద్రశేఖర్రావు ఆలోచన చేసి ప్రభుత్వ ఉత్వర్వునెం. 58 పథకం క్రింద పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఇంటి స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించేందుకు గృహలక్ష్మి పథకానికి రూపకల్పన చేసినటుల తెలిపారు. ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలోని జీవో నెం.58, 59 పట్టాలు, నగరంలోని 4, 5, 6, 7, 8, 9, 10, 14, 16, 22, 26, 31, 32, 36, 37, 39, 40, 41, 50, 58వ డివిజన్ లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం కింద మంజూరు పత్రాలను మంత్రి పువ్వాడ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్గా నిలిచిందన్నారు. ఎన్నో ఏండ్ల నాటి పేదల కలలను జీవో 58, 59ల ద్వారా సీఎం కేసీఆర్ సాకారం చేశారని, పేదలకు స్థలాలు క్రమబద్ధీకరణ చేయడం గొప్ప విషయమని చెప్పారు. పేదలకు పట్టాలు ఇవ్వడంతో వారిలో ధైర్యం పెరిగిందన్నారు. దీంతో పాటు సొంత జాగా ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకంతో పేద, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ చేసుకుని ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఆ స్థలం వారికే చెందే విధంగా ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. జివో నెం.58 ద్వారా ప్రజల నుండి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు అందజేశామని, జీవో.నెం.59 లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్ణయించిన నామ మాత్రపు ఫీజును తీసుకుని వారికి పట్టాలు అందిస్తున్నామన్నారు. పేదల కోసం ఇలాంటి మహత్తర కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వం కు మీరంతా రుణపడి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ను కాపాడుకుని అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ పేద ప్రజలు స్వంత నివాసం ఏర్పాటు చేసుకోవాలని ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ఏదో ఒక నివాసం ఏర్పాటు చేసుకొని ఉన్న వారు వేల సంఖ్యలో భయం భయంగా జీవించే వారని, అట్టి వారి స్థితిగతులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి హక్కు కల్పించాలనే సంకల్పంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రభుత్వ ఉత్వర్వు నెం.58 క్రింద రెగ్యులరైజ్ చేయలని ఆదేశించడం జరిగిందని, కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో మయర్ పునుకొల్లు నీరజ, డెప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, డెప్యూటీ మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, అర్‌డిఓ గణేశ్, తహసిల్దార్ స్వామి, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, పగడాల నాగరాజు, కమర్థపు మురళి, వలరాజు, అధికారులు ఉన్నారు.

# నేడు కెటిఆర్ పర్యటన



- 4 నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు
- గుబ్బగుర్తిలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- ఖమ్మంలో రూ.1350 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- మున్నేరు ఆర్‌సిసి వాల్, తీగల వంతెనకు నిర్మాణానికి శంకుస్థాపన
- మీడియా సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, సెప్టెంబర్ 29, (మనం న్యూస్) : ఉమ్మడి ఖమ్మంలోని ఖమ్మం, వైరా, సత్తుపల్లి, భద్రాచలం నియోజకవర్గాల్లో రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి కేటీఆర్, ఆర్అండ్‌బి శాఖా మంత్రి ప్రశాంత్ రెడ్డి పర్యటన ఉందని, దీనిని విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మంలోని వీడియోస్‌కాలనీలోఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్‌లో నేరుగా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి కి చేరుకుంటారని, అక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఖమ్మంలో 1350 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు. లకారంలో ఎన్ టిఆర్ పార్క్‌కు, అమృత్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రెయినేజీకి శంకుస్థాపన చేస్తారని, త్రీ టౌన్ పరిధిలోని గోళ్లపాడు ఛానల్ మీద ఏర్పాటు చేసిన పది పార్క్‌లను ప్రారంభిస్తారని తెలిపారు. లకారం చెరువు వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. మున్నేరుకిరువైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణానికి, తీగల బ్రిడ్జికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. విడిఓస్ కాలనీ లో వెజ్ అండ్ నాన్ వేజ్ మార్కెట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద జరుగనున్న ఖమ్మం ప్రగతి నివేదిన సభలో కేటీఆర్ ప్రసంగిస్తారని తెలిపారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చేసిన పట్టణ ప్రగతి డాక్యుమెంటరీ ప్రదర్శన ఉంటుందన్నారు. అనంతరం ఖమ్మం నుండి భద్రాచలం వెళ్తారని తెలిపారు. భద్రాచలంలో గోదావరి కరకట్టకు రూ.38 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అంబేద్కర్ సెంటర్‌లో సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం అక్కడి నుండి సత్తుపల్లికి వెళ్తారని తెలిపారు. అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. ప్రతి సంవత్సరం కేటిఆర్ వస్తున్నారని, వందల కోట్లు నిధులు ఇస్తున్నారని తెలిపారు. గతంలో అభివృద్ధి సాధ్యమైందా.! ఆలోచన చేయాలన్నారు. అసెంబ్లీ వేదికగా ఖమ్మం అభివృద్ధి ని అభినందించారని తెలిపారు. ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు వచ్చి అభివృద్ధి ని చూసి వెళ్లారు, కేసీఆర్, కేటీఆర్ ఖమ్మం అభివృద్ధిపై చాలా ప్రకటనలు చేశారని పేర్కొన్నారు. కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, పాలెపు విజయ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ హామీలపై కేటీఆర్ సమాధానం చెప్పాలి

- బారెడు హామీలు ఇచ్చి చిటికెడు నిధులు
- సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన



భద్రాచలం, సెప్టెంబర్ 29, (మనం న్యూస్ ): భద్రాచలం పట్టణ ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన హామీలుపై కేటీఆర్ సమాధానం చెప్పాలని, వాగ్దానాలు నెరవేర్చని కేటీఆర్ కు భద్రాచలం వచ్చే అర్హత లేదని, భద్రాచలం అభివృద్ధి పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్లకార్డులు చేతబూని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డిలు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి భద్రాచలం అభివృద్ధి పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని విమర్శించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన సీతారాముల కళ్యాణం శ్రీరామనవమికి తలంబ్రాలు తేకుండా ముఖం చాటేస్తూ కేసీఆర్ రాముని పట్ల కూడా తీవ్ర వివక్షత చూపారని అన్నారు. ముఖ్య మంత్రి మొదటిసారి భద్రాచలం వచ్చినప్పుడు ప్రకటించిన 100 కోట్ల సంగతేంటి? గత సంవత్సరం వరదల సమయంలో భద్రాచలం వచ్చి ప్ర కటించిన 1000 కోట్లు సంగతేంటి? గోదావరి వరద బాధితులకు ఇస్తామని చెప్పినడబల్‌బెడ్ రూమ్ ఇండ్లు సంగతేంటి? ఒక్క అంగుళం భూమి కూడా వదిలేది లేదని పోలవరం పేరుతో ఎనిమిది మండలాలు ఆంధ్రాలో కలిపిన నోరు మెదపని కేసీఆర్ భద్రాచలంలో కలపాలని ప్రజలు అడుగుతున్న ఐదు పంచాయితీల సంగతేంటి?. పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలంకు పొంచి ఉన్న ప్రమాదంపై టీఆర్ఎస్ వైఖరి ఏంటి? భద్రా చలం పట్టణానికి రక్షణ కవచంగా ఉన్న కరకట్ట నిర్మాణాన్ని పటిష్టపరిచేందుకు గోదావరికి ఇరువైపులా పొడిగించేందుకు నిధులు కేటాయింపు సంగతేంటి? గత తొమ్మిదిన్నర ఏళ్లలో భద్రాచలం అభివృద్ధి పట్ల టిఆర్ ఎస్ నిర్లక్ష్య వైఖరి సంగతేంటి? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యాదాద్రి లా భద్రాద్రి అభివృద్ధి జరుగుతుంది అని ప్రకటించిన నీ హామీ సంగ తేంటి? జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి స్తామని ఇచ్చిన హామీ సంగతేంటి? ఈ అంశాలపై భద్రాచలం ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలపై కేటీఆర్ సమాధానం చెప్పాలని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు అరకొర నిధులు మంజూరు చేసి ప్రారంభోత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఇది చిత్తశుద్ధి లేని ఎలక్షన్ డ్రామా అని విమర్శించారు. మీ పిట్టల దొర మాటలు, మీ మాయలు నమ్మడానికి మరోసారి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నా రు. చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు నిధులు మంజూరు చేసి భద్రాచలం రావాలని హితవు పలికారు. లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి. వెంకటరెడ్డి పట్టణ కమిటీ స భ్యులు ఎన్ నాగరాజు, యు జ్యోతి, కుంజా శ్రీనివాస్ సంద్ర భూపేంద్ర కొరాడ శ్రీనివాస్, డి. రామకృష్ణ కాపుల దుర్గారావు, లక్ష్మి, మురళీకృష్ణ, పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటనను భద్రాద్రి ప్రజలు వ్యతిరేకించాలి

- సిపిఐ పట్టణ కార్యదర్శి సునీల్ కుమార్



భద్రాచలం, సెప్టెంబర్ 29, ( మనం న్యూస్): నేడు శనివారం భద్రాచలం పర్యటనకు వస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను ప్రజల పక్షాన సిపిఐ వ్యతిరేకిస్తుందని సిపిఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కాలంలో భద్రాచలం అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం,ఎన్నికల్లో ఓట్లు సీట్లు కోసమే హడావుడిగా శంకుస్థాపనలు ఆర్భాటాలు చేస్తున్నారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రామాలయం అభివృద్ధికి వంద కోట్లు భద్రాచలం గోదావరి వరదల సందర్భంగా కరకట్టల నిర్మాణానికి 1000 కోట్ల రూపాయలు ప్రకటించిన నిధులు తీసుకొని రావాలని అన్నారు. భద్రాచలం ప్రాంతాన్ని గోదావరి వరదల నుంచి రక్షించాలి అంటే పోలవరం బ్యాక్ వాటర్ ప్రమాదం ఉన్నందున గోదావరి ఇరువైపులా కరకట్టల నిర్మాణం చేసి ప్రస్తుతం ఉన్న కరకట్టను ఎత్తు పొడుగు పెంచాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తుంటే, కేవలం ఎన్నికల వ్యూహాల్లో భాగంగా 400 మీటర్ల కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన హడావిడిగా చేయటం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. భద్రాచలం పట్టణం ఇప్పటికే రాష్ట్ర విభజన నేపథ్యంలో పూర్తిగా నష్టపోయి ఉంటే, ఈ ప్రాంత ప్రజల మనోభావాలు గుర్తించకుండా కేవలం అధికార బలంతో భద్రాద్రి 3 గ్రామ పంచాయతీలుగా ముక్కలు చేసినందుకు కేటీఆర్ పర్యటన స్వాగతించాలా అన్నారు. ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని భద్రాద్రి ఒకటే గ్రామ పంచాయతీగా కొనసాగించాలని అన్నారు. భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణకు కావాలని, ఈ ప్రాంత ప్రజల కోరుతుంటే తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంట్లో ఎందుకు తెరాస ఎంపీలు ప్రశ్నించలేదని ఇవన్నీ భద్రాచలం ప్రజలకు గుర్తు ఉన్నాయని అన్నారు. కేవలం ఎన్నికల్లో ఓట్లు సీట్ల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి భద్రాచలం వస్తున్న కేటీఆర్ కు బిఆర్ఎస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలు మరొకసారి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న వలస ఆదివాసులఓట్లు కావాలి కానీ వలస ఆదివాసులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ. బత్తుల నరసింహులు. ఎస్‌విఎస్ నాయుడు. గుంజ ఏడుకొండలు. గుంజ బాబు. చాడా శోభన్ బాబు. నాని పల్లి శ్రీను .మురాల డానియల్ ప్రదీప్. మారెడ్డి గణేష్. తదితరులు ఉన్నారు.

## మంత్రుల పర్యటన నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు

- పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్



ఖమ్మం, సెప్టెంబర్ 29, (మనం బ్యూరో): మంత్రుల పర్యటన నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్ననేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు, వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, పబ్లిక్ పార్కింగ్, తదితర అంశాలపై పోలీసు అధి కారులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వీఐపిల భద్రత అనేది చాలా ముఖ్యమని, పర్యటనలో భూమి పూజ, సభ వేదిక ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ పకడ్బందీగా బందోబస్తు విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవా లని పోలీసు అధికారులను ఆదేశించారు. సభావేదిక వద్ద అవసరమైన సిబ్బంది నియమించాలన్నారు. రూట్ బందోబస్తు, పార్కింగ్, సభా వేదిక బందోబస్తును సెక్టార్ల వారీగా ఆదనపు డీసీపీలు, ఏసీపీ స్థాయి ఇన్చార్జి అధికారులు ఆధ్వర్యంలో సిబ్బందిని కేటాయించి, ప్రతి పాయింట్ వద్ద సిబ్బందికి అప్పగించిన విధులు సక్రమంగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక పోలీసు బలగాలతో రోడ్డు క్లీరెన్స్ పార్టీలు,రోడ్డు ఓపెనింగ్ పార్టీలు, మొబైల్ వాహ నాలు, రూఫ్ టాప్ పోలీసు ఫోర్స్‌తో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సీపీ ఆదేశించారు. సభ వేదికకు హాజరుకానున్నా సామాన్య ప్రజానీకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా వారి వాహనాలు పార్కింగ్ స్థలాల్లో పెట్టుకొని సభా వేదికకు చేరు కోనే విధంగా బందోబస్తు నియమించాలని పేర్కొన్నారు. ట్రా ఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీఐపీ కాన్వాయ్ వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా సిబ్బంది నియ మించి కాన్వాయికు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడా లని తెలిపారు. కేటాయించిన విధులు సక్రమంగా బాధ్యతగా నిర్వర్తించి వీఐపిల పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై దిశ నిర్దేశించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్ , అడిషనల్ డీసీపీ లాఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు హరికృష్ణ, గణేష్,ప్రసన్న కుమార్, భస్వారెడ్డి, సారంగపాణి, రహెమాన్, రవి, శివరామయ్య, నర్సయ్య సిఐలు చిట్టిబాబు, శ్రీధర్, సతీష్, సాగర్, అర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

## ప్రతి మహిళకు బతుకమ్మ చీర అందేలా చర్యలు

- కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి,సెప్టెంబర్ 29, (మనం న్యూస్): బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరలను జిల్లాలోని అర్హత గల ప్రతి మహిళకు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు రాములు, సురేష్‌తో కలిసి తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరలను జిల్లాలోని ప్రతి మహిళకు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీ వరకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, చీరలు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న తరువాత చౌకధరల దుకాణాలకు పంపించడం జరుగుతుందని, మహిళలకు చీరలు పంపిణీ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని, ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంల వరకు పంపిణీ వివరాల నివేదిక అందించాలని తెలిపారు. జిల్లాలోని 16 మండలాలు, 7 మున్సిపాలిటీలలో 2 లక్షల 84 వేల 940 మంది మహిళలు ఉండగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీకి చర్యలు చేపట్టాలని, ఇప్పటి వరకు 2 3 లక్షల 14 వేల చీరలు వచ్చాయని, మిగతావి 3 రోజులలో అందించడం జరుగుతుందని, చీరల నిల్వ, పంపిణీ వివరాలలో ఎలాంటి విబేదాలు లేకుండా ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ క్రమంలో చౌకధరల దుకాణాల డీలర్లకు తగు సూచనలు చేయాలని, తప్పనిసరిగా రిజిస్టర్ నిర్వహించాలని, ప్రతి రోజు నివేదిక అందించేలా ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు.

# ప్రతి ఓటరు తప్పక ఓటింగ్‌లో పాల్గొనాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్, సెప్టెంబర్ 29. (మనం న్యూస్): ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఓటరు తప్పక ఓటింగ్‌లో పాల్గొనాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గేయాన్ని రూపొందించారు. జిల్లా సాంస్కృతిక సమన్వయకర్త అష్ట గంగాధర్ స్వరపరిచిన ఈ గేయాన్ని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రేంజ్ ఐజి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరి భాగస్వాములు కావాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక గేయం ప్రదర్శనతో పాటు వివిధ కార్యక్రమాల ద్వారా పోలింగ్ పై ప్రజలను చైతన్యపరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి సింహాచలం,




అదనపు డీసీపీ లు జయరాం, గిరిరాజ్, ఏసీపీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



ఆర్మూర్, సెప్టెంబర్ 29. (మనం న్యూస్) : తల్వేద, ఉమ్మెడ గ్రామాలకు చెందిన బిజెపి కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



నిజామాబాద్ రూరల్, సెప్టెంబర్ 29. (మనం న్యూస్) : నిజామాబాద్ రూరల్ మండలం సారంగాపూర్ గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం జెడ్పీటీసీ సభ్యులు బాజిరెడ్డి జగన్మోహన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగన్మోహన్ గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సారంగాపూర్ గ్రామ యువకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని, కెసిఆర్ ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వ ప్రగతిశీల ఆలోచనా విధానానికి తామంతా ఆకర్షితులమై బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. బాజిరెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ దార్శనిక పాలనతో ప్రతి పల్లెకూ అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరికలు

- ఎమ్మెల్యే గణేష్ గుప్తా



నిజామాబాద్ అర్బన్, సెప్టెంబర్ 29. (మనం న్యూస్): కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్‌లో భారీ చేరికలు కొనసాగుతున్నాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. నిజామాబాద్ నగరంలోని నాగారానికి చెందిన 200 మంది యువకులు శుక్రవారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గణేష్ గుప్తా మాట్లాడుతూ యువత చేరికలతో బిఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని, ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దండు శేఖర్, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాశ్, ముజాహిద్ ఖాన్, ఖలీమ్, సలీం, దామఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో ఏవర్గం లేదు కేసీఆర్ వర్గమొక్కటే

- ఇంకా ప్రకటన కాలేదు... ప్రకటన కాగానే జనగామ గడ్డపై అడుగుపెడతా
- అదిష్టానం నిర్ణయమే శిరోధార్యం
- కరువు ప్రాంతమైన జనగామకు దేవాదులనుండి నీరు
- జనగామ ప్రాంతానికి నీరందించిన ఘనత ముత్తిరెడ్డికే దక్కుతుంది



జనగామ, సెప్టెంబర్ 29, మనం ప్రతినిధి : బిర్ఎస్ పార్టీ అదినేత కేసీఆర్ నిర్ణయం మేరకే ఎవరైనా పనిచేయాల్సిందేనని జనగామ అసెంబ్లీ నియోజక వర్గ బిఆర్ఎస్ టికెట్ ఇంకా ప్రకటన కాలేదు. ప్రకటన కాగానే జనగామ గడ్డపై అడుపెట్టి ప్రస్తుతం జరగబోయే అసెంబ్లీ ఎన్నకలలో విజయదుందిని మోగిస్తామని అలాగే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం కాయమని, అదిష్టానం నిర్ణయమే శిరోధార్యమని రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మెన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ జిల్ల రఘునాథపల్లి మండలం సమీపంలో వెంకటేశ్వర గార్డెన్లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో పల్లా రాజేశ్వరెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ లు ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు దేశపతి శ్రీనివాస్ 2001 నుండి తెలంగాణ ఉద్యమకారుడిగా పనిచేశారని, ఇది అసలైన సిసలైన సోషల్ మీడియా నాయకుల సమావేశమని అన్నారు. ప్రస్తుతం రాబోయె ఎన్నికల్లో సోషల్ మీడియాలో ఏవిధంగా పాల్గొనాలనేదే ఈ సమావేశమని జనగామ ప్రాంతానికి పేరుండి మాసాయుధ పోరాటంలో ప్రధాన పాత్ర పోషించి ఈ ప్రాంత కష్టనష్టాలు తెలిసిన వాడు కేసీఆర్ అని, జనగామ ప్రాంత నాయకులతో పరిచయమున్న నేత కేసీఆర్ అని కరువు ప్రాంతమున్న జనగామకు దేవాదుల నుండి నీరు అందించిన ఘనత కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందని అన్నారు. కేసీఆర్ దీవెనలతో జనగామ ప్రాంతానికి ముత్తిరెడ్డి నీరందించారని, రైతుబంధు స్కీమ్ ద్వారా అందే డబ్బులు నేరుగా రైతు ఖాతాల్లో జమ అవుతున్నాయని, 24 గంటల కరెంటు ఇచ్చి దేశంలో చరష్మాగల ముఖ్యమంత్రి కేసీఆర్ అని పొగిడారు. రైతు చనిపోతే రైతు భీమా ద్వారా దరఖాస్తు పెట్టుకున్న వారం రోజుల్లో 5 లక్షలు ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని, 45 వేల కోట్లతో త్రాగు నీటికోసం మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడని అన్నారు. 60 సంవత్సరాలుగా ఎన్నో పార్టీలు పనిచేసి తెలంగాణ ప్రాంతానికి ఏ ఒక్క పథకాన్ని ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న రాష్ట్రాలలో రైతుబంధు దైతుభీమా లాంటి పథకాలు ఎందుకు ఇవ్వటం లేదని ఎద్దేవ చేశారు. సోషల్ మీడియాలో పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్న వారిని తీసుకుంటాం అని అన్నారు.



### జనగామ ప్రాంత మట్టిని నుదుట తిలంకం దిద్దుకోవాలి : ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్




జనగామ ప్రాంతము పోరాటయోదులను కన్న నేల రక్తంతో పారిన జనగామ ప్రాంత మట్టిని నుదుట తిలకం దిద్దుకోవాలని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. వాల్మీకి, పోతన నడియాడిన నేల కాబట్టే ఆ ప్రాంతాన్ని కేసీఆర్ అభివద్ధి చేస్తుండని అన్నారు. కవులు కళాకారులు ఉన్న జనగామ ప్రాంతం అతీ గొప్ప ప్రాంతమని అన్నారు. ఒగ్గు కళాకారుడైన సుక్క సత్తయ్య విగ్రహాన్ని చౌరస్తాలో ఏర్పాటు చేస్తామని అన్నారు. కరువు నేలను జల కళగా మార్చిన ఘనత కేసీఆర్కు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంఘాల్లో రచ్చ రేపుతున్న గుర్తింపు సంఘ ఎన్నికలు

- సంఘాల్లో చీలిక.. పోటీకి విముఖత ..?
- న్యాయ పోరాటానికి సై అంటున్న సంఘాలు..!

మంచిర్యాల, సెప్టెంబర్ 29. (మనం న్యూస్): సింగరేణిలో గుర్తింపు సంఘ ఎన్నికల అంశం సింగరేణిలో ఉన్న 14 గుర్తింపు సంఘాల్లో చిచ్చు పెట్టడమే కాకుండా, ఎన్నికలు జరగక మందే చీలిక తెచ్చింది. 2019 అక్టోబర్ తోనే గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసింది. ఎన్నికలను జరుపకుండా నాలుగేళ్లుగా వాయిదావేస్తున్నారని ఎఐటియుసి హైకోర్టులో పోరాటం సాగించింది. చివరకు అక్టోబర్‌లో ఎన్నికలు నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. దాంతో రిటర్నింగ్ ఆఫీసర్, డిప్యూటీ ఆర్ఎల్‌సి డి. శ్రీనివాసులు సింగరేణిలో గుర్తింపు సంఘ ఎన్నికలకు హైదరాబాద్‌లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎన్నికల జరిగే తేదీలతో విడుదల చేసిన షెడ్యూల్ పట్ల ఎఐటియుసి, బిఎంఎస్‌లు మినహా మిగిలిన సంఘాలు విముఖతను చూపుతున్నాయి. మెజారిటీ సంఘాలు సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను అసెంబ్లీ ఎన్నికల వరకు వాయిదా వేయాలని కోరినా ఏకపక్షంగా కేవలం రెండు సంఘాలతోనే ఎలా షెడ్యూల్ ప్రకటిస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, షెడ్యూల్‌పై కోర్టుల ద్వారా న్యాయ పోరాటానికి సై అంటున్నట్లు తెలుస్తోంది. సింగరేణి యాజమాన్యం కూడా సుప్రీమ్ కోర్టు మెట్లు ఎక్కడానికి సిద్ధమవుతూ కారణగా ఆర్ఎల్‌సి మీటింగుకు రెండు సంఘాలే వెళ్లాయని, 12 సంఘాలు ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయని వివరించనున్నట్లు సమాచారం. అంతే కాదు ఇంతకుముందు చెప్పినట్లే అక్టోబర్ నెలలో ఎన్నికలు నిర్వహించలేమని బొగ్గుగనులు ఉన్న ఆరు జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీలు ఇచ్చిన లేఖలను కోర్టు దృష్టికి తేనున్నట్లు సమాచారం. మరి సుప్రీమ్ కోర్ట్ తీర్పు ఎలా వస్తుందో చూడాలి మరి. ఇక పోటీకి విముఖత చూపుతున్న సంఘాలు మొన్నటి వరకు సింగరేణిలో గుర్తింపు సంఘం జరపాలని, అక్టోబర్ నెలలో ఎన్నికలు పెట్టి తేదీలను ఖరారు చేయాలని భీష్మించి, ఇప్పుడు హఠాత్తుగా యూటర్న్ తీసుకోవడం వెనుక మతలబు ఏమిటన్నది కోల్ బెల్ట్‌లో చర్చ మొదలైంది. కార్మిక క్షేత్రంలో ఎక్కడ చూసినా ఎన్నికలపైనే గుసగుసలు. చట్ట ప్రకారం చట్ట పరిధి లోనే రిటర్నింగ్ ఆఫీసర్ డిప్యూటీ ఆర్.ఎల్.సి. డి. శ్రీనివాసులు విచక్షణ అధికారాలు ఉపయోగించి షెడ్యూల్ ప్రకటించి ఉండవచ్చని పరిశీలకుల భావన.



ఇక ఈ ఎన్నికల షె డ్యూల్‌పై పోటీకి ఆసక్తి చూపని మిగతా సంఘాలు న్యాయపరంగా పోరాడాలని డిసైడ్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నిర్ణయం వెనుక అధికార యూనియన్ సహకారంకూడా ఉండవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణ జాప్యం విషయంపై హైకోర్ట్ నిర్ణయం తోనే స్పష్టత వచ్చింది. కానీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాక అడ్డం పడటం ఊహించని ట్విస్ట్. ఒకవేళ ఎన్నికలకు నో అంటున్న సంఘాలు కోర్టుకు వెళితే ఆర్థిక భారమే, ఎవరు భరిస్తారు అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి ఎన్నికలు జరుగుతాయా.. లేదా.. అనే విషయాన్ని పక్కనబెడితే, కార్మిక సంఘాల్లో చీలికలు, అభిప్రాయ బేధాలతో రచ్చ సాగుతోంది.

# అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

- 80 మంది అనాధ పార్థివదేహాలకు అంత్యక్రియలు చేసిన సాయితేజ

నిజామాబాద్, సెప్టెంబర్ 29. (మనం న్యూస్): ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు శుక్రవారం అనాధ వ్యక్తి మృతదేహానికి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. గత వారం రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా, మృతుని ఆచూకీ కోసం స్థానిక వన్ టౌన్ పోలీసులు ప్రయత్నించారు. మృతునికి చెందిన బంధువులు ఎవరూ రాకపోవడంతో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థకు సమాచారం అందించారు. దీనికి స్పందించిన సాయితేజ నగరంలోని దు బ్బ రోడ్డులోని సార్వ జనిక్ స్మశాన వాటికలో శుక్రవారం మృతునికి సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలుని ర్వహించారు. ఆయన ఇప్ప టి వరకు 80 మంది అనాధల మృతదేహాలకు అంత్యక్రియలు జరిపించి ఉదారతను చాటుకోవడం గమ నార్హం. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది అమీద్, ఇం దూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు దారం గంగా .దర్, కార్యవర్గ సభ్యులు కాసుల సాయితేజ, చందా జగన్మోహన్, మద్ది గంగాధర్, కిరణ్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ

- ఆంగ్ల ఉపాధ్యాయుడు సంతోష్ కుమార్
- విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో మెలగాలి: హెచ్ఎం జయ



చెన్నారావుపేట, సెప్టెంబర్ 29, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్‌జిఎఫ్ఐ క్రీడలలో పాల్గొననున్న దష్ట్యా ఆంగ్ల ఉపాధ్యాయుడు కె. సంతోష్ కుమార్ వారి తండ్రి మురళీధర్ రావు స్మారకార్థం 25 టీ షర్టులను పంపిణీ చేసినట్లు హెచ్ఎం టి జయ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడలలో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ఆటతీరును ప్రదర్శించాలని, క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని, గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని హెచ్ఎం జయ కోరారు. గెలుపు ఓటములు సహజమని, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా పాల్గొని శారీరకంగా ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ ఉదయ్ కుమార్, వి మమత, సిహెచ్ మాధవి, కె మాధవి, టి మురళి, ఓ కష్ణ, కె మోహన్ రావు, పిఈటి బి రవీందర్, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



కొండపాక, సెప్టెంబర్, 29, మనం న్యూస్ : కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రవిందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిభిరంలో 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 35 మందిని ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ శిభిరంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## వినాయకుని నిమజ్జనం



జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 29. (మనం న్యూస్): తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రంలో మల్లీశ్వరి థియేటర్ సమీపంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం శుక్రవారం భారీ హంగులతో కోటా, ప్రేక వేషదారణ నృత్యాలతో ప్రదర్శన నిర్వహించి నిమజ్జనంచేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి సోమనర్సయ్య సోదరులు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉపేందర్, రాంబాబు బారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కలకత్తా నిరసన ప్రదర్శనలో సింగరేణి మాజీ ఉద్యోగులు పాల్గొనాలి

మంచిర్యాల, సెప్టెంబర్ 29. (మనం న్యూస్) : కోల్ ఇండియా లిమిటెడ్, సింగరేణి సంస్థలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 30న కోల్ కలకత్తాలో జరిగే నిరసన ప్రదర్శనలో సింగరేణి మాజీ ఉద్యోగులు కూడా పాల్గొనాలని సింగరేణి రి టైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచం దర్ రావు పిలుపునిచ్చారు. అఖిల భారత కోల్ పెన్షన్ అసోసియేషన్ క న్వీనర్ పికె.సింగ్ రాథోర్ ఈ పిలుపును ఇచ్చారన్నారు. కోల్ ఇండియా, సింగరేణి పెన్షనర్లకు కరవు భత్యంతో పెన్షన్ పెంచాలని, సిపిఆర్ ఎంఎస్ కార్డు ద్వారా దేశవ్యాప్తంగా సులభంగా వైద్య సౌకర్యాన్ని కలిపించాలన్న డిమాండ్‌లు ఉన్నాయన్నారు. మన సమస్యలు సిఎంపిఎఫ్ సంస్థకు, బొగ్గు మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం, మన బలాన్ని ప్రదర్శించాలని కోరారు. ఈ నిరసన న్యాయ సమ్మతమైందని, చట్టబద్ధమైన ఆశయంతో కూడుకుందన్నారు. విజయవంతంగా సమస్యలు సాధించడానికి, ఈ నిరసన వేదిక బలాన్నిస్తుందన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగుల డిమాండ్లను బేషరతుగా ఆమోదించి, ఉద్యోగులకు సముచితమైన అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం తగిన పరిష్కారాన్ని రూపొందించాలని ఆయన కోరారు.

# సమ్మతి వయస్సు 18 ఏళ్లే..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 : పోక్సో చట్టం కింద లైంగిక కార్యకలాపాలకు అంగీకారం తెలిపే వయస్సు వివిధ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రానికి లా కమిషన్ కీలక సూచనలు చేసింది. సమ్మతి వయస్సు 18 ఏళ్లేనని, 16కి తగ్గించవద్దని లా కమిషన్ కేంద్రానికి సూచించింది. దాన్ని మార్చడం సరికాదని సూచనలు చేసింది. సమ్మతి వయస్సు తగ్గిస్తే బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణాపై పోరాటంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. పోక్సో చట్టం కింద సమ్మతి వయస్సును 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించడం సరికాదని లా కమిషన్ తన సిఫార్సును న్యాయ మంత్రిత్వ శాఖకు సమర్పించింది. ప్రస్తుతం ఉన్న సమ్మతి వయస్సును తగ్గించవద్దని లా కమిషన్ సిఫార్సు చేసింది. పోక్సో చట్టం ప్రకారం ప్రస్తుతమున్న సమ్మతి వయసును మార్చడం అంత మంచిది కాదని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రానికి తన నివేదిక సమర్పించింది. అలాంటి సమ్మతి ఉన్న సందర్భాల్లో పోక్సో చట్టంలో కొన్ని సవరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని లా కమిషన్ పేర్కొంది. కమిషన్ మార్గదర్శక న్యాయ విచక్షణను సూచిస్తుంది. ఇది 'ఏకాభిప్రాయం' 'మౌఖికంగా అంగీకారం' ఉన్న సందర్భాలను సాధారణంగా పోక్సో కిందకు వచ్చేంత సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. పోక్సో చట్టం ప్రకారం ప్రస్తుతం ఉన్న సమ్మతి వయస్సును మార్చడం సరికాదని కమిషన్ అభిప్రాయపడింది. అయితే, ఈ విషయంలో అన్ని అభిప్రాయాలు, సూచనలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, వాస్తవానికి నిశ్శబ్ద సమ్మతి ఉన్న సందర్భాలలో పరిస్థితిని మెరుగుపరచడానికి పోక్సో చట్టంలో కొన్ని సవరణలు తీసుకురావాలని కమిషన్ భావిస్తోంది. సమ్మతి ఉన్న కేసుల్లో శిక్షలు విధించేటప్పుడు న్యాయస్థానాలు విచక్షణ మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. అంతకుముందు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ కూడా దేశంలో పిల్లలపై పెరుగుతున్న లైంగిక దోపిడీపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దాగి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. పోక్సో చట్టం ప్రకారం సమ్మతి వయస్సుకు సంబంధించి పెరుగుతున్న ఆందోళనను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. మైనర్ల మధ్య సమ్మతి ఉన్నప్పటికీ, 18 ఏళ్లలోపు వ్యక్తుల మధ్య జరిగే అన్ని లైంగిక చర్యలను పోక్సో చట్టం నేరంగా పరిగణిస్తుందని మీకు తెలుసునని ఆయన అన్నారు. పోక్సో 18 ఏళ్లలోపు వ్యక్తుల మధ్య లైంగిక చర్యలను నేరంగా పరిగణిస్తుందన్నారు. 22వ లా కమిషన్ తన నివేదికలో పోక్సో చట్టం ప్రకారం సమ్మతి వయస్సును (పరస్పర సమ్మతితో సెక్స్) 18 నుండి 16కి పెంచరాదని పేర్కొంది. ఇలా చేయడం వల్ల చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం పెరుగుతుంది. ఇందులో, కమిషన్ చట్టం ప్రాథమిక కఠినతను కొనసాగించాలని సూచించింది, అంటే పరస్పర అంగీకారంతో శారీరక సంబంధాలు కలిగి ఉండటానికి కనీస వయస్సు 18 సంవత్సరాలుగా కొనసాగించాలని చెప్పబడింది. అయితే, దాని దుర్వినియోగానికి సంబంధించిన కేసులను దృష్టిలో ఉంచుకుని, కొన్ని రక్షణలు ఉంచబడ్డాయి. ఈ చట్టాన్ని ఉపయోగించడంపై నిర్వహించిన అధ్యయనాలు తమ స్వంత ఇష్టానుసారం వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న అమ్మాయిలకు వ్యతిరేకంగా తల్లిదండ్రులు దీనిని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని వెల్లడైంది. అంగీకార సంబంధాలున్న చాలా మంది యువకులు ఈ చట్టం బారిన పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏకాభిప్రాయంతో శంగారం చేసుకునే వయసును తగ్గించాలని డిమాండ్ చేశారు.మైనర్లు ఏకాభిప్రాయంతో లైంగిక సంబంధాలు కలిగి ఉన్నప్పటికీ, ఇద్దరి మధ్య వయస్సు వ్యత్యాసం ఎక్కువగా ఉండకూడదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని జస్టిస్ రుతురాజ్ అవస్థి నేతత్వంలోని లా కమిషన్ కోరింది. వయసు తేడా మూడేళ్లు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే దానిని నేరంగా పరిగణించాలని నివేదిక పేర్కొంది. వయస్సు నిబంధనను 18 ఏళ్లు మాత్రమే ఉంచాలని సిఫారసు చేస్తూ, కమిషన్ నివేదికలో వివిధ రకాల ఉపశమనం, మినహాయింపులను సూచించింది. సఖ్యతతో సంబంధాలున్న యువతీ యువకుల గతాన్ని పరిశీలించాలని తెలిపింది. ఏకాభిప్రాయ సంబంధాలు కలిగి ఉన్న యువతీ, యువకుల గతాన్ని పరిశీలించి, దాని ఆధారంగా, సమ్మతి స్వచ్ఛందంగా ఉందా లేదా అనేది నిర్ణయించాలని నివేదిక సిఫార్సు చేసింది.కమిషన్ నివేదిక ప్రకారం, చట్టాన్ని సడలించడానికి బదులుగా అనవసరంగా ఉపయోగించకుండా నిరోధించడం ప్రాథమిక లక్ష్యం. ఇందుకోసం ఆయా కేసుల వారీగా తమ ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకునేలా కోర్టుల పరిధిని పెంచాలని



సిఫార్సు చేశారు. యూనిఫాం సివిల్ కోడ్ పై లా కమిషన్ కేంద్రానికి తమ నివేదికను సమర్పించింది. ఇందులో స్వలింగ మినహాయినంచినట్లు తెలుస్తోంది. ఉమ్మడి పౌరస్మృతిలో పురుషుడు, స్త్రీ మధ్య వివాహాలు ఉంటాయని, స్వలింగ వివాహాలు యూసీసీ పరిధిలోకి రావని లా కమిషన్ తమ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కులం, మతం లేదా లైంగిక ధోరణితో సంబంధం లేకుండా ప్రతి భారతీయ పౌరుడికి వివాహం, విడాకులు, వారసత్వం, దత్తతలను నియంత్రించడానికి ఒకే విధమైన పౌర చట్టాలను రూపొందించడానికి మరియు రూపొందించడానికి యూసీసీ ఒక ప్రతిపాదన. ఇది ప్రస్తుతం ఉన్న మత ఆధారిత వ్యక్తిగత చట్టాలను భర్తీ చేస్తుంది. ఉమ్మడి పౌరస్మృతిలో మతంపై ఆధారపడకుండా దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టం వర్తిస్తుంది. వారసత్వం, దత్తత, వారసుల ఎంపిక తదితర అంశాల్లో వివిధ మతాలకు ఉండే 'పర్సనల్ లా'లు అన్ని ఈ చట్టంతో ఒకే ఉమ్మడి స్మృతి కిందకు వస్తాయి. ఇంకా, కమిషన్ నివేదిక వివాహానికి సంబంధించిన మతాల ఆచారాలు, ఆచారాలను నియంత్రించదని, అదే సమయంలో ఏకరీతి చట్టాలు విడాకులు, నిర్వహణ, వారసత్వం మొదలైన చట్టాలపై యూసీసీ దష్టి సారిస్తుందని నివేదిక పేర్కొంది. బహుభార్యత్వం, నిఖా హలాలా, ఏకపక్ష విడాకులు మొదలైన వాటిని వ్యతిరేకించే సూచనలు లాకమిషన్ నివేదికలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు యూసీసీకి సంబంధించిన చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు, యూసీసీ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్న ప్రతిపక్షాలు ఒకే వేదికపైకి వచ్చే అవకాశం లేదా అయితే, ఈ అంశం చట్టం లేదా రాజ్యాంగ స్థాయిలో కొత్త అంశం కాదు. అయినప్పటికీ, నేర విషయాలకు సంబంధించి యూసీసీలోని నిబంధనలపై నిరంతర సమావేశాలు జరుగుతున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు, తర్వాత రాజ్యాంగ సభలో కూడా యూనిఫాం సివిల్ కోడ్ పై చర్చ జరిగింది. స్వాతంత్ర్యానంతరం ఈ విషయంలో రాజ్యాంగ నిర్మాతల కోరికలు నెరవేరలేదని సుప్రీంకోర్టు కూడా చాలాసార్లు చెప్పింది. ఈ విషయంలో ఎంత సమయం పడుతుందని కోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోట ప్రాకారం నుంచి తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 : చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టంగా మారింది. ఇటీవల పార్లమెంట్ లోని ఉభయసభలు మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపాయి. తాజాగా ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో చట్టంగా మారింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ వెలువడింది. ఈ బిల్లు లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం స్థానాలను రిజర్వ్ చేస్తుంది. మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కలిపిస్తుంది. అయితే ఈ బిల్లు 2029 ఎన్నికల్లో అమలులోకి వస్తుందని కేంద్రం చెప్పింది. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై సంతకం చేసి, రాష్ట్రపతి ఆమోదం కోసం సమర్పించారు. రాష్ట్రపతి బిల్లుపై సంతకం చేయడంతో చట్టంగా మారింది. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రవేశపెట్టింది. కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనంలోని సభ మారిన రోజున ఈ బిల్లును తీసుకువచ్చింది. లోక్‌సభలో ఎంఐఎంకు చెందిన ఇద్దరు ఎంపీలు తప్పా లోక్‌సభ, రాజ్యసభ ఏకాభిప్రాయంతో బిల్లుకు మద్దతు తెలిపాయి. మహిళా రిజర్వేషన్ చట్టం జనాభా లెక్కల ప్రకారం లోకసభ, అసెంబ్లీ స్థానాల డీలిమిటేషన్ తర్వాత అమలులోకి వస్తుందని. అంటే 2029 ఎన్నికల్లో మాత్రమే ఈ చట్టం అమలులోకి వస్తుంది. రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించకుండా సమ్మిళిత సమాజం, ప్రజాస్వామ్య సమైక్యత గురించి మాట్లాడలేమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.

## ఇండియాలో ఆఫ్ఘాన్ ఎంబసీ మూసివేత



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 : భారతదేశంలో ఆఫ్ఘానిస్తాన్ తన రాయబార కార్యాలయాన్ని మూసేసింది. గత కొన్ని నెలలుగా భారత్‌లో ఆఫ్ఘాన్ రాయబారి లేరు. ఢిల్లీలోని ఆఫ్ఘాన్ దౌత్యవేత్తలు కూడా యూకే, అమెరికా వెళ్లి ఆశ్రయం పొందుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే భారత్ లో ఆఫ్ఘాన్ రాయబార కార్యాలయం అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ముగ్గురు రాయబార కార్యాలయ అధికారులు శుక్రవారం తెలిపారు.భారతదేశం తాలిబాన్ ప్రభుత్వాన్ని గుర్తించలేదు. 2021లో తాలిబాన్లు ఆఫ్ఘాన్‌లో అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత భారత్, కాబూల్ లోని దౌత్యకార్యాలయాన్ని మూసేసింది. అయితే భారత్ అంతకుముందు ఆఫ్ఘాన్ ప్రెసిడెంట్ గా ఉన్న అష్రఫ్ ఘనీ నియమించిన రాయబారి సిబ్బందికి వీసాలు జారీ చేయడానికి, వ్యాపార వ్యవహారాలు చూసేందుకు అనుమతించింది. ప్రస్తుతం ఐదుగురు ఆఫ్ఘన్ దౌత్యవేత్తలు భారత్ విడిచిపెట్టినట్లు ఎంబసీ అధికారులు తెలిపారు. భారత ప్రభుత్వం ఇప్పుడు కేర్ టేకర్ హోదాలో రాయబార కార్యాలయాన్ని స్వాధీనం చేసుకోనుంది. అయితే ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ పరిశీలిస్తోంది. కాబూల్ లోని తాలిబాన్ అధికారులు కూడా దీనిపై స్పందించలేదు. తాలిబాన్ అధికారం చేపట్టకముందు అప్పటి అష్రఫ్ ఘనీ సర్కార్ ఆఫ్ఘాన్ ఎంబసీ హెడ్ గా అంబాసిడర్ గా ఫరీద్ మమున్‌జేని నియమించింది. 2021 ఆగస్టులో తాలిబాన్లు అధికారం చేపట్టిన తర్వాత ఆయనే రాయబారిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఇతను లండన్ లో ఉన్నారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది ఏప్రిల్- మే నెలల్లో తాలిబాన్లు ఫరీద్ స్థానంలో ఖాదిర్ షాను నియమించింది. అప్పటి నుంచి ఎంబసీలో అధికారం కోసం కమ్ములాట మొదలైంది. ఆఫ్ఘనిస్తాన్ లో మానవతా సాయం, వైద్య సహాయం, వాణిజ్యం సులభతరం చేయడానికి కాబూల్‌లో మిషన్ నడుపుతున్న కొన్ని దేశాల్లో భారత్ ఒకటి. 2019-20లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 1.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తాలిబాన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇది బాగా పడిపోయింది. భారత్ లో విద్యనభ్యసిస్తున్న వందలాది ఆఫ్ఘాన్ విద్యార్థులు వీసా గడువు ముగిసిపోయిన ఇంకా ఇక్కడే ఉన్నారు. వారు తమను భారత్ లోనే ఉండనివ్వాలని కోరుతూ ఈ నెల ప్రారంభంలో న్యూఢిల్లీలో ప్రదర్శన నిర్వహించారు.

## మేనకా గాంధీకి బిగ్ షాక్

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. దీంతో, ఇస్కాన్ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇక, మేనకా గాంధీ వ్యాఖ్యలపై కోల్కతాలోని ఇస్కాన్ ఉపాధ్యక్షుడు రాధారమణ్ దాస్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. మేనకా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ భక్తుల్ని ఆమె వ్యాఖ్యలు బాధించాయన్నారు. ఆమెపై వంద కోట్ల పరువునష్టం కేసు వేసేందుకు న్యాయ ప్రక్రియ చేపట్టామని, ఇవాళ ఆమెకు నోటీసు జారీచేశామని చెప్పుకొచ్చారు. మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ అయిన ఆమె ఎటువంటి ఆధారాలు లేకుండా ఇంత పెద్ద సంస్థపై ఎలా ఆరోపణలు చేశారని ఆయన మండిపడ్డారు. అంతకుముందు కూడా.. మేనకా గాంధీ చేసిన ఆరోపణలను ఇస్కాన్ ఖండించింది. ఆమె ఆరోపణలు నిరాధారమైనవని, తప్పుడువని ఇస్కాన్ పేర్కొన్నది. గోవులు, ఆవుల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ఇస్కాన్ జాతీయ ప్రతినిధి యుదిష్టర్ గోవింద దాస్ తెలిపారు. కేవలం ఇండియాలోనే కాదు, యావత్ ప్రపంచవ్యాప్తంగా తాము గోవుల్ని ఆదరించనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇదిలా ఉండగా.. మేనకా గాంధీ ఇస్కాప సంచలన ఆరోపణలు చేశారు. ఇస్కాన్ వాళ్లు దేశంలోనే దారుణమైన మోసాలకు పాల్పడుతున్నారని.. గోశాలల నిర్వహణ పేరిట ఆవుల్ని కసాయివాళ్లకు అమ్మేసుకుంటున్నారంటూ తీవ్ర ఆరోపణలే చేశారు. ఇస్కాన్.. దేశంలోనే అతిపెద్ద మోసపూరిత సంస్థ. ఇది గోశాలలను నిర్వహణ పేరిట ప్రభుత్వాల నుంచి లబ్ధి పొందుతోంది. ఓ చోట ఉన్న ఇస్కాన్ గోశాలకు వెళ్లినప్పుడు అక్కడ ఒక ఆవు కూడా లేదు. అన్నింటిని కసాయివాళ్లకు అమ్మేశారు. అలాంటి వాళ్లు రోడ్లపైకి చేరి హరేరామ్.. హరేకృష్ణ అంటూ వల్లేస్తుంటారు. పాల మీదే ఆధారపడి బతుకుతున్నాం అని చెప్పుకుంటారు అని ఆరోపించారు.

## కూటమితోనే ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాం. కూటమికి దూరంగా వేరే దారిలో వెళ్లం. డ్రగ్స్ కేసులో నిన్న పంజాబ్ పోలీసులు ఒక నేతను అరెస్టు చేశారని విన్నాను. దానికి సంబంధించిన వివరాలు నా దగ్గర లేవు. దీనిపై మీరు పంజాబ్ పోలీసులతో మాట్లాడుకోండి. భగవంత్ సింగ్ మాన్ ప్రభుత్వం మాత్రం నిబద్ధత కలిగినది. ఆప్ ప్రభుత్వం డ్రగ్స్ సమస్యను ముగించే లక్ష్యంతో ఉంది. ఈ పోరాటంలో ఎవరినీ విడిచిపెట్టదు' అని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసు (2015)లో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్పాల్ సింగ్ ఖైరాను పంజాబ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఫజిల్కాలోని జలాలాబాద్ కోర్టు ఆయనకు రెండు రోజుల పోలీసు కస్టడీ విధించింది. ఈ పరిణామాన్ని రాజకీయ ప్రతీకార చర్యగా ప్రతిపక్ష కాంగ్రెస్ అభివర్ణించింది. ఆ పార్టీ పంజాబ్ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా నేతృత్వంలోని నేతల బృందం గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ను కలిసి తమ ఎమ్మెల్యే అరెస్టుపై ఫిర్యాదు చేసింది. మరోవైపు.. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో ఖైరా హస్తం ఉన్నందునే ఆయన అరెస్టు జరిగిందని అధికార ఆప్ నాయకుడు మాల్వీందర్ సింగ్ కాంగ్ అన్నారు. ప్రతిపక్షాల కూటమి ఏర్పాటు మొదలుపెట్టిన దగ్గర నుంచి ఆప్, కాంగ్రెస్ మధ్య ఉన్న విభేదాలు బయటకు పొక్కుతూనే ఉన్నాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ ఢిల్లీ పరిధిలోని ఏడు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనున్నట్టు ఇదివరకు కాంగ్రెస్ నేత ఒకరు ప్రకటన చేయడంపై అప్పట్లో ఆప్ అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ సీనియర్ నేతల స్పందనతో ఆ వివాదం సద్దుమణిగినప్పటికీ.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీను ఓడించేందుకు రెండు పార్టీలు కలిసి పనిచేస్తాయో..? లేదో..? తెలియాల్సి ఉంది.

## 2024లో జమిలి ఎన్నికలు లేనట్టే..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 : దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశంలో జమిలి ఎన్నికలు ఇప్పట్లో సాధ్యం కాదని లా కమిషన్ తేల్చి చెప్పింది. దీంతో, 2024లో జమిలి ఎన్నికలు ఉండవని తెలుస్తోంది. ప్రతీసారిలాగే ఈసారి కూడా ఎన్నికలు జరుగనున్నాయి. అయితే, వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జమిలి ఎన్నికలపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోన్న విషయం తెలిసిందే. అయితే, 2024లో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని లా కమిషన్ అభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో 2029 నుంచి లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేలా లా కమిషన్ ఓ ఫార్ములా రూపొందిస్తున్నట్లు స్పష్టం చేసింది. వీటిపై అధ్యయనానికి మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ కసరత్తు మొదలుపెట్టిన విషయం తెలిసిందే. అలాగే, జమిలి ఎన్నికలపై లా కమిషన్ నివేదిక 2024 లోక్సభ ఎన్నికలలోగా ప్రచురించే అవకాశం ఉందని లా కమిషన్ చైర్మన్ జస్టిస్ రుతురాజ్ అవస్థి ఇటీవల వెల్లడించారు. ఏకకాల ఎన్నికలపై కసరత్తు ఇంకా జరుగుతున్నందున నివేదిక పనులు ఇంకా కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. దేశంలో జమిలి ఎన్నికలకు అవసరమైన రాజ్యాంగ సవరణలను ఈ నివేదిక ప్రభుత్వానికి సూచిస్తుందని తెలిపారు. ఇక, జమిలి ఎన్నికలపై లోతుగా చర్చించాలని కమిషన్ సూచించింది. గత ఏడాది డిసెంబర్లో 22వ లా కమిషన్ జమిలి ఎన్నికల ప్రతిపాదనపై జాతీయ రాజకీయ పార్టీలు, ఈసీ, అధికారులు, విద్యావేత్తలు, నిపుణుల అభిప్రాయాలు కోరేందుకు ఆరు ప్రశ్నలను రూపొందించింది.

# నిమజ్జనం దాదాపుగా పూర్తి

- భారీగా విగ్రహాల నిమజ్జనాలతో కాస్త ఆలస్యం
- సీపీ సీవీ ఆనంద్ వెల్లడి
- భాగ్యనగరంలో కొనసాగుతున్న గణేశ్ నిమజ్జనం



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (మనం న్యూస్): హైదరాబాద్ నగరంలో నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా జరుగుతుందని సీపీ సీవీ ఆనంద్ అన్నారు. అలాగే గణేశ్ నిమజ్జనాలు ముగింపు దశకు చేరుకున్నాయని తెలిపారు. ఈసారి భారీగా విగ్రహాలు ఏర్పాటు చేయడంతో నిమజ్జనాలు ఆలస్యం అవుతున్నాయని సీపీ పేర్కొన్నారు. నిమజ్జనంలో విధులను నిర్వహించిన పోలీస్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సారి భారీగా విగ్రహాలు ఏర్పాటు చేయడంతో నిమజ్జనాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఎప్పుడు లేని విధంగా ఖైరతాబాద్ గణేశ్ ను ముందుగా నిమజ్జనం చేశామని పేర్కొన్నారు. ఎక్కువ సంఖ్యలో గణేశ్ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చాయని సీపీ ఆనంద్ వెల్లడించారు. నెక్లెస్ రోడ్డు వైపు ఉన్న విగ్రహాలకు నిమజ్జనం జరుగుతున్నాయని తెలిపారు. మరో 450 విగ్రహాలు నిమజ్జనం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. జియో టాకింగ్ లెక్కల ప్రకారం.. భాగ్యనగరంలో 10,020విగ్రహాలు నిమజ్జనం పూర్తి చేశామన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది 10 నుంచి 15% ఎక్కువ విగ్రహాలు ఏర్పాటు చేశారని సీపీ చెప్పారు. మరోవైపు నిమజ్జనంలో 5 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొన్నారు. వారు బషీర్ బాగ్, సంజీవయ్య పార్క్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో మతి చెందారని సీపీ ఆనంద్ వివరించారు. 48 గంటల పాటు ప్రభుత్వ అధికారులు విధుల్లో ఉన్నారని తెలియజేశారు. ఇవాళ హుస్సేన్ సాగర్, ప్రసాద్ ఐమాక్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. పూర్తిగా నిమజ్జనం సాయంత్రం 5 గంటల సమయం పడుతుందని పేర్కొన్నారు. పోలీసు అధికారుల విజ్ఞప్తి చేసినా.. కొంతమంది మండప నిర్వాహకులు కావాలనే అలస్యంగా విగ్రహాలను తీశారని సీపీ ఫైర్ అయ్యారు. దీనిపై స్పష్టంగా మండప నిర్వాహకుల నిర్లక్ష్యం కనిపించిందన్నారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా నిమజ్జన కార్యక్రమంలో 250కి పైగా కేసులు.. పోకిరీలపై షీ టీమ్ బందాలు నమోదు చేశాయని వెల్లడించారు. చాలాచోట్ల న్యూసెన్స్ జరిగిన ప్రజలకు ఇబ్బంది కలగవద్దని.. పోలీసులు సమన్వయంతో విధులను నిర్వహించారన్నారు. మరోవైపు ఎన్టీఆర్ మార్గ్ వద్ద నిమజ్జనంలో జేబు దొంగలు రెచ్చిపోయారు. సుమారు 15 మంది భక్తుల వద్ద పర్సులు, సెల్ ఫోన్ లు చోరీకి గురయ్యాయి. బాధితులు ఎన్టీఆర్ మార్గ్ లో ఉన్న పోలీసు కంట్రోల్ కేంద్రంలో ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన పోలీసులు రెండు బందాలు విడిపోయి తనిఖీలు చేపట్టగా.. ఇద్దరు అనుమానిత మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు చారవాణిలు, ఒక పర్సు స్వాధీనం చేసుకుని విచారిస్తున్నారు. ఓ మహిళ వద్ద సంచిలో నుంచి రెండు తులాల బంగారం గొలుసు, పర్స్, చారవాణిని బ్లేడ్ తో కోసి దుండగులు కొట్టేశారు. హైదరాబాద్‌లో గణేశ్ విగ్రహాల నిమజ్జనోత్సవాలు కొనసాగుతున్నాయి. హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో గురువారం మొదలైన సందడి ఇంకా కొనసాగుతూనే ఉంది. లిబర్టీ కూడలి వద్ద గణేశ్ విగ్రహాల వాహనాలు బారులు తీరాయి. బషీర్‌బాగ్ వైపు నుంచి వచ్చే వాహనాలతో పాటు.. నారాయణగూడ వైపు నుంచి వచ్చే శోభాయాత్రతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. ఫీవర్ ఆస్పత్రి నుంచి లిబర్టీ వరకు వాహనాలతో నిండిపోయాయి. పాతబస్తీ నుంచి వచ్చే శోభాయాత్రను వీలైనంత తొందరగా ముగించాలనే ఉద్దేశంతో పోలీసులు.. నారాయణగూడ వైపు నుంచి వచ్చే వాహనాలు చాలా సేపు నిలిపేశారు. పాతబస్తీ నుంచి వచ్చే వాహనాలు ఎంజే మార్కెట్, ఆబిడ్స్, లిబర్టీ కూడలి మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు కదిలాయి. ఉదయం 9గంటల వరకు బషీర్ బాగ్ వైపు నుంచి వాహనాలు లిబర్టీ మీదుగా ముందుకు వెళ్లాయి. ఈ వాహనాలు వెళ్లిన తర్వాత నారాయణగూడ వైపు నుంచి వచ్చే వాహనాలు వేగంగా ముందుకు వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. చిలకలగూడ, తార్నాక, రామాంతపూర్ నుంచి వచ్చే వాహనాలు నారాయణగూడ, లిబర్టీ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ చేరుకునేలా రూట్ మ్యాప్‌ను ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటల సమయంలో ఆయా ప్రాంతాల నుంచి శోభాయాత్రగా బయల్దేరిన వాహనాలు.. హుస్సేన్‌సాగర్ చేరుకోవడానికి దాదాపు 16గంటల సమయం పట్టింది. నారాయణగూడ నుంచి వచ్చిన శోభాయాత్ర లిబర్టీ వద్ద ముగియడానికి మధ్యాహ్నం 12గంటల సమయంలో లిబర్టీ చౌరస్తా వద్ద వాహనాల రాకపోకలను అనుమతించారు. తెలుగు తల్లి వంతెనపై ఆర్టీసీ బస్సు అదుపు తప్పి... డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. బస్సు లోపల ఉన్న ప్రయాణికులందరు సురక్షితంగా బయటపడ్డారు. హుస్సేన్ సాగర్‌లో



విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యేందుకు మరో ఏడెనిమిది గంటలు సమయం పట్టే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఖైరతాబాద్ ఫ్లైఓవర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి విగ్రహం వైపు నుంచి వాహనాల రాకపోకలను ఇప్పటికి అనుమతించలేదు. విగ్రహాలతో వచ్చిన వాహనాలన్నింటినీ నెక్లెస్ రోడ్డు వైపు మళ్లించిన తర్వాత ఖైరతాబాద్ ఫ్లై ఓవర్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వాహనాలను అనుమతించనున్నారు. కాగా ఆ ప్రాంతాల్లో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు.. వినాయక శోభాయాత్ర, నిమజ్జనంతో నగరంలోని రోడ్లన్నీ చెత్తతో నిండిపోయాయి. ఉదయం నుంచి జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పెద్దఎత్తున రంగంలోకి దిగి.. పారిశుద్ధ్య చర్యల్లో నిమగ్నమయ్యారు. శోభాయాత్ర కొనసాగిన మార్గాల్లో జీహెచ్ఎంసీ కార్మికులు చెత్తను తొలగిస్తున్నారు.

ఆసియా క్రీడలు 2023లో భారత అథ్లెట్ల హవా కొనసాగుతోంది. తాజాగా.. భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ మహిళల 45 నుంచి 50 కేజీల విభాగంలో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి సెమీ ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. దీంతో మరో పతకం ఖాయమైంది. జోర్డాన్ క్రీడాకారిణి హనన్ నాసర్‌తో జరిగిన క్వార్టర్-ఫైనల్ మ్యాచ్‌లో నిఖత్ జరీన్ ఏకపక్షంగా ఆడింది. ఈ విజయంతో నిఖత్.. 2024లో పారిస్‌లో జరిగే ఒలింపిక్ క్రీడల కోటాను దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో నిఖత్ జరీన్ మొదటి నుంచి చాలా దూకుడుగా కనిపించింది. నిఖత్ తొలి రౌండ్‌లో కేవలం 53 సెకన్లలోనే విజయం సాధించింది. జోర్డాన్ ఆటగాడు నిఖత్ ఆట ముందు చేతులెత్తేశాడు. నిఖత్ కేవలం 127 సెకన్లలో మ్యాచ్‌ను ముగించి సెమీ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది. 19వ ఆసియా క్రీడల్లో భారత్ ఇప్పటి వరకు మొత్తం 32 పతకాలు సాధించింది. ఇందులో 8 స్వర్ణాలు, 12 రజతాలు, 12 కాంస్య పతకాలు ఉన్నాయి. షూటింగ్, రోయింగ్ ఈవెంట్లలో ఇండియా ఎక్కువ విజయాలను సాధించింది. అంతేకాకుండా.. ఈసారి గుర్రపు స్వారీలో కూడా దేశానికి పతకం వచ్చింది. సెప్టెంబర్ 29న టెన్నిస్‌లో భారత్‌కు తొలి పతకం రజత పతకం రూపంలో వచ్చింది. భారత పురుషుల డబుల్స్ జోడీ సాకేత్ మైనేని, రామ్‌కుమార్ రామనాథన్ ఫైనల్ మ్యాచ్‌లో ఓడి రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక షూటింగ్‌లో.. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత్ బంగారు, రజత పతకాలను గెలుచుకుంది. ఇందులో ఇషా పాలక్ 242.1 స్కోరుతో స్వర్ణం సాధించగా.. ఇషా సింగ్ 239.7 స్కోరుతో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆసియా క్రీడల్లో భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టు సెమీఫైనల్‌కు చేరుకుని పతకం సాధించింది. నేపాల్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో బ్యాడ్మింటన్ జట్టు ఏకపక్షంగా 3-0తో విజయం సాధించింది. 1986 ఆసియా క్రీడల తర్వాత భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టు ఆసియా క్రీడల్లో పతకం సాధించడం ఇదే తొలిసారి.




## శతక్కొట్టిన మహమ్మద్ రిజ్వాన్..

హైదరాబాద్: వన్డే ప్రపంచకప్ 2023 నేపథ్యంలో న్యూజిలాండ్‌తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న వామప్ మ్యాచ్లో పాకిస్థాన్ బ్యాటర్లు సత్తా చాటారు. మహమ్మద్ రిజ్వాన్(94 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 103) సెంచరీ బాదగా.. బాబర్ ఆజామ్(84 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సతో 80), సౌద్ షకీల్(53 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 75) హాఫ్ సెంచరీలతో రాణించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 345 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ రెండు వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ, జేమ్స్ నీషమ్, లూకీ ఫెర్గూసన్ తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన పాకిస్థాన్కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్(1)ను మ్యాట్ హెన్రీ కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన బాబర్ ఆజామ్.. మరో ఓపెనర్ అబ్దుల్లా షఫీక్(14) సాయంతో ఇన్నింగ్స్ను ముందుకు నడిపించే ప్రయత్నం చేశాడు. దాంతో పాక్ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 33 పరుగులే చేసింది. ఆచితూచి ఆడుతున్న ఈ జోడీని మిచెల్ సాంట్నర్ విడదీసాడు. అబ్దుల్లా షఫీక్ను కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు. దాంతో పాక్ 46 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో బాబర్ ఆజామ్తో కలిసి మహమ్మద్ రిజ్వాన్ ఇన్నింగ్స్ను చక్కదిద్దాడు. తనదైన షాట్లతో చెలరేగిన ఈ జోడీ స్కోర్ బోర్డును పరుగెత్తించింది. ఈ క్రమంలో బాబర్ ఆజామ్ 59 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకోగా.. రిజ్వాన్ 53 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని మిచెల్ సాంట్నర్ విడదీసాడు. శతకానికి చేరువైన బాబర్ ఆజామ్ను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్కు నమోదైన 114 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం క్రీజులోకి వచ్చిన సౌద్ షకీల్ సాయంతో మహమ్మద్ రిజ్వాన్ ఇన్నింగ్స్ను ముందుకు కొనసాగించాడు. తనదైన శైలిలో చెలరేగిన రిజ్వాన్.. 93 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఆ వెంటనే రిటైర్డ్ హర్ట్గా వెనుదిరిగాడు. రిజ్వాన్ క్రీజును వీడినా.. అఘా సల్మాన్, సౌద్ షకీల్ ధాటిగా ఆడారు. 42 బంతుల్లో సౌద్ షకీల్ హాఫ్ సెంచరీ చేసుకోగా.. అతన్ని జేమ్స్ నీషమ్ పెవిలియన్ చేర్చాడు. షాదాబ్ ఖాన్ (16), ఇఫ్తికర్ అహ్మద్(7 నాటౌట్) సాయంతో అఘా సల్మాన్ పాకిస్థాన్‌కు భారీ స్కోర్ అందించాడు.



## కామెంటేటర్ల జాబితాను ప్రకటించిన ఐసీసీ..

దుబాయ్: భారత్ వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్ 2023 కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కామెంటేటర్ల జాబితాను ప్రకటించింది. 31 మంది సభ్యులతో కూడి కామెంటేటర్ల వివరాలను శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ కామెంట్రీ ప్యానెల్లో భారత్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, న్యూజిలాండ్ దేశాలకు చెందిన దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. భారత్ నుంచి ఆరుగురికి మాత్రమే ఈసారి అవకాశం దక్కింది. టీమిండియా దిగ్గజ క్రికెటర్లు రవి శాస్త్రి, సునీల్ గవాస్కర్లతో పాటు దినేశ్ కార్తీక్, సంజయ్ మంజ్రేకర్, అంజుమ్ చోప్రా, హర్షా భోగ్లే వరల్ కప్ వ్యాఖ్యాతల జాబితాలో అవకాశం అందుకున్నారు. టీమిండియా మాజీ ఓపెనర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్కు కామెంట్రీ ప్యానెల్లో అవకాశం దక్కలేదు. ఆసియాకప్ 2023 టోర్నీలో గంభీర్ కామెంటేటర్గా వ్యవహరించాడు. ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన కామెంట్రీ ప్యానెల్లో న్యూజిలాండ్ నుంచి ఇయాన్ స్మిత్, సైమన్ డౌల్, కేటీ మార్టిన్ చోటు దక్కించుకోగా.. ఇంగ్లండ్ నుంచి ఇయాన్ మోర్గాన్, నాసర్ హుస్సేన్, మైఖేల్ ఆథర్టన్, మార్క్ నికోలస్, ఇయాన్ వర్డ్ ఉన్నారు. పాకిస్థాన్ నుంచి రమీజ్ రాజా, వకార్ యూనిస్, అథర్ అలీ ఖాన్, వెస్టిండీస్ నుంచి ఇయాన్ బిషప్, శామ్యూల్ బద్రీ, సౌతాఫ్రికా నుంచి షాన్ పోలాక్, కస్తూరీ నాయుడు, నటాలీ జెర్మనోస్, జింబాబ్వే నుంచి ఎంపులెలో ఎంబాంగ్వా, శ్రీలంక నుంచి రసెల్ ఆర్నాల్ వ్యాఖ్యాతల లిస్ట్లో చోటు దక్కించుకున్నారు. ఈ వ్యాఖ్యతలు వామప్ మ్యాచ్ల నుంచే బాధ్యతలు స్వీకరించనున్నారు. అక్టోబర్ 5 నుంచి మెగా టోర్నీ ప్రారంభం కానుండగా తొలి మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్ తలపడనున్నాయి. అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్తో భారత్ తమ ప్రపంచకప్ క్యాంపైన్ ప్రారంభించనుంది.






హీరోయిన్ పూర్ణ నటిగా ఇండస్ట్రీలో ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.. ఈ భామ తెలుగు తమిళ మరియు మలయాళీ భాష చిత్రాలలో నటించి మెప్పించింది.ఇక ఈ మధ్యకాలంలో ఈ భామ హీరోయిన్‌గా కంటే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్న విషయం మనకు తెలిసిందే. ఇలా ఒకవైపు సినిమాలలో మరొకవైపు బుల్లితెర కార్యక్రమాలలో కూడా పూర్ణ ఎంతో బిజీగా వున్నారు.. ఇలా

## ప్రెగ్నెన్సీ సమయంలో చాలా ఇబ్బంది పడ్డాను..

కెరియర్ పరంగా ఎంతో బిజీగా ఉన్న ఈ భామ. రీసెంట్‌గా పెళ్లి చేసుకొని ఒక కుమారుడికి జన్మనిచ్చి తల్లిగా కూడా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ ఎంతో ఆనందంగా ఉన్నారు.ఇక పూర్ణ గర్భవతిగా ఉన్న సమయంలోనే నాని హీరోగా నటించిన దసరా సినిమాలో నటించారు. ఇక ఈమె ఈ సినిమా విడుదలైన తర్వాత కొడుకుకి జన్మనిచ్చింది.. అయితే గర్భంతోనే పూర్ణ ఈ సినిమా షూటింగ్లో పాల్గొన్నప్పుడు కాస్త ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు అంటూ తాజాగా ఒక ఇంటర్వ్యూ సందర్భంగా ఈమె వెల్లడించారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ దసరా సినిమాలో తన పాత్రకు ఎక్కువగా రాత్రి పూట చిత్రీకరించే సన్నివేశాల్లే ఉన్నాయని ఆమె తెలిపారు. ఇలా రాత్రి సమయంలో చలి ఎక్కువగా ఉండటం వల్ల గర్భవతిగా ఉన్న తనకి ఎన్నో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. అంతేకాకుండా రెండు రోజులపాటు వర్షంలో తడుస్తూ చేయాల్సిన సన్నివేశాలు కూడా ఉండటంతో ఆ చల్లని నీళ్లు నాపై పడటం వల్ల నాకు మరిన్ని సమస్యలను తెచ్చిపెట్టిందని ఆమె తెలిపారు. అయితే నా సమస్యలను గుర్తించినటువంటి మేకర్స్ వేడి నీళ్లు పోస్తూ ఈ సినిమా షూటింగ్ చేశారని ఆమె తెలిపారు. ఇలా ఈ సినిమా షూటింగ్ సమయంలో అంత చలిలో పైగా రాత్రిపూట సినిమా షూట్ చేయడానికి చాలా ఇబ్బంది పడ్డామని అలాగే రోడ్డుపై ఎవరూ లేకుండా ఒంటరిగా కాళ్లకు చెప్పులు కూడా లేకుండా పరిగెత్తే సన్నివేశం కూడా ఉంది ఆ సమయంలో కూడా తాను మరింత ఇబ్బంది పడ్డానని ఆమె తెలిపారు. ఇలా రాత్రి సమయంలో ఎంతో కష్టపడి నటిస్తే కొన్ని సన్నివేశాలను సినిమా నుంచి తొలగించారని పూర్ణ తెలియజేశారు.

మనం సినిమా
manamcinema


## బేబి విజయం.. దర్శకుడికి నిర్మాత బహుమానం



బాక్సాఫీసు వద్ద ఎవరూ ఊహించని విజయాన్ని అందుకుని ఓటీటీలోనూ రికార్డు స్థాయి వ్యూస్ దక్కించుకున్న చిత్రం 'బేబి'. ఈ ఆనందంలో నిర్మాత ఎస్.కె.ఎన్ దర్శకుడు సాయి రాజేశ్‌కు బెంజ్ కారును బహుమతిగా అందించారు. షో రూమ్లో కారు కీని దర్శకుడికి ఇచ్చారు. ఈ ఫొటో నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'మొదటి ప్రేమకి మరణం లేదు. మనసు పొరల్లో శాశ్వతంగా సమాధి చేయబడి ఉంటుంది' అనే కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సినిమా జులై 14న థియేటర్లలో విడుదలైంది. ఓటీటీ 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ ముక్కోణపు ప్రేమకథలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవీ చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రలు పోషించిన సంగతి తెలిసిందే. రూ.10 కోట్ల బడ్జెట్తో రూపొందిన ఈ సినిమా రూ.90 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది.

## వెబ్‌సైట్స్‌లో నా ఫొటోలు చూసి షాకయ్యా

శ్రీదేవి కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నారు జాన్వీకపూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తాను ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల గురించి మాట్లాడారు. టీనేజ్‌లో ఉన్నప్పుడు తన ఫొటోలను మార్ఫింగ్ చేసి వాటిని అశ్లీల తరహా వెబ్‌సైట్స్‌లో ఉంచారని.. ఆ విషయం తెలిసి తాను షాకయ్యానని చెప్పారు. ''కెమెరాలు, ఫొటోగ్రాఫర్స్ చిన్నతనం నుంచి నా జీవితంలో భాగమే. పదేళ్ల వయసు ఉన్నప్పుడు నా ఫొటోలు ఆన్‌లైన్‌లో దర్శనమిచ్చాయి. ఇండస్ట్రీలోకి అడుగుపెట్ట నున్నానంటూ వాటిని ప్రచురించారు. నా స్కూల్లో ఉన్నవాళ్లందరూ వాటిని చూశారు. నన్ను దూరం పెట్టారు. నాపై జోక్స్ వేశారు. ఇండస్ట్రీలో నేను కష్టపడాల్సిన అవసరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. స్కూల్ ఎప్పుడు మానేస్తున్నావు? అని ప్రశ్నించేవారు. వాళ్లు ఎందుకు అలా ప్రవర్తిస్తున్నారో, నన్నెందుకు జడ్జ్ చేస్తున్నారో అర్థమయ్యేది కాదు''. ''టెక్నాలజీ వృద్ధి చెందుతోన్న ఈ రోజుల్లో మార్ఫింగ్, ఫేక్ ఫొటోలు ఎక్కువవుతున్నాయి. మార్ఫింగ్ ఫొటోలు చూసి.. అవి నిజమేనని కొంతమంది అనుకుంటున్నారు. ఆ విషయం నన్నెంతో బాధపెడుతోంది. టీనేజ్‌లో ఉన్నప్పుడు నా ఫొటోలను మార్ఫింగ్ చేసి.. అశ్లీల వెబ్‌సైట్స్‌లో ఉపయోగించారు. విషయం తెలిసి నేను కంగారుపడ్డా'' అని ఆమె చెప్పారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.